జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

రంగారెడ్డి | శనివారం 27 సెప్టెంబర్ 2025 | సంపుటి : 15 | సంచిక : 264 | వెల: రూ.5 | పేజీలు: 08 | RNI NO.APTEL/2010/36516

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పూర్ణిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI | http://www.prajajyothinews.com | Mail: prajajyothidaily@gmail.com

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు 9440231967, 7989694528


# లాజిస్టిక్స్ వ్యయం తగ్గించడమే లక్ష్యం

- వస్తు రవాణా, ప్రయాణికుల రవాణా లాంటి మాధ్యమాలను మరింత అభివృద్ధి చేయాల్సి ఉంది
- పోర్టులు, ఎయిర్ పోర్టులు, రహదారి మార్గాలు, రైల్వే ఇలా వేర్వేరు రంగాలను విస్తృతం చేయాలి
- రవాణా రంగంలో రోడ్ల ద్వారా జరిగే రవాణా 41 శాతం మేర వాటా కలిగి ఉంది
- లాజిస్టిక్స్‌కు అయ్యే వ్యయాన్ని తగ్గించగలిగితే ఉత్పత్తి వ్యయమూ తగ్గుతుంది
- పైప్ లైన్ మార్గం కీలకం



**అమరావతి**

లాజిస్టిక్స్, పరిశ్రమలు, ఉపాధి, ఉద్యోగ అవకాశాల అంశం పై ఆంధ్రప్రదేశ్ శాసనసభలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రసంగించారు. వస్తు రవాణా, ప్రయాణికుల రవాణా లాంటి మాధ్యమాలను మరింత అభివృద్ధి చేయాల్సి ఉందని తెలిపారు. పోర్టులు, ఎయిర్ పోర్టులు, రహదారి మార్గాలు, రైల్వే ఇలా వేర్వేరు రంగాలను విస్తృతం చేయాలని సూచించారు. భారత్‌లో లాజిస్టిక్స్ వ్యయం రూ.24.01 లక్షల కోట్లుగా ఉందని చెప్పుకొచ్చారు. జీడీపీలో లాజిస్టిక్స్ వాటా 7.97 శాతంగా ఉందని వివరించారు. రవాణా రంగంలో రోడ్ల ద్వారా జరిగే రవాణా 41 శాతం మేర వాటా కలిగి ఉందని తెలిపారు. లాజిస్టిక్స్‌కు అయ్యే వ్యయాన్ని తగ్గించగలిగితే ఉత్పత్తి వ్యయమూ తగ్గుతుందని వెల్లడించారు సీఎం చంద్రబాబు. ఇది ఉత్పత్తిదారులు, వినియోగదారులతోపాటు అందరికీ ప్రయోజనం - మిగతా3లో



## మోదీ-పుతిన్ మధ్య అలాంటి సంభాషణేమీ జరగలేదు

- నాటో చీఫ్ వ్యాఖ్యలను ఖండించిన భారత్
- ప్రధాని మోదీ, పుతిన్ మధ్య అలాంటి చర్చలు ఏమీ జరగలేదు
- 'రష్యా నుంచి చమురు కొంటోందన్న కారణంగా భారత్‌పై ట్రంప్ విధించిన అదనపు సుంకాలు రష్యాపై పెద్ద ప్రభావాన్ని చూపుతున్నాయి.




## చాలా దేశాల్లో అవసరమైనంత శ్రామిక శక్తి లేదు

- విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్
- "గ్లోబల్ వర్క్‌ఫోర్స్ ఎక్కడ ఉండాలన్నది రాజకీయంగా చర్చనీయాంశం
- చాలా దేశాల్లో జనాభా పరిస్థితుల కారణంగా డిమాండ్‌ను కూడా పూర్తి చేసుకోలేని పరిస్థితి నెలకొంది
- హెచ్-1బీ వీసాల ఫీజు పెంపు నేపథ్యంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేయడం గమనార్హం.



## తీవ్ర అల్పపీడనం.. భారీ వర్షాలు

అత్యవసర పరిస్థితులను సమర్థవంతంగా ఎదుర్కోవాలి

అధికారులతో సమీక్షించిన హోం మంత్రి అనిత

**అమరావతి**

బంగాళాఖాతంలో ఏర్పడిన తీవ్ర అల్పపీడనం నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అప్రమత్తమైంది. ఈ అల్పపీడనం వచ్చే 24 గంటల్లో వాయుగుండంగా బలపడే అవకాశం ఉన్న నేపథ్యంలో, రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత జిల్లా కలెక్టర్లతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా హోం మంత్రి అనిత మాట్లాడుతూ, ఎటువంటి అత్యవసర పరిస్థితులనైనా సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు క్షేత్రస్థాయిలో అధికారులు పూర్తిగా సిద్ధంగా ఉండాలని ఆదేశించారు. అన్ని జిల్లాల్లో కంట్రోల్ రూములు ఏర్పాటు చేయాలని సూచించారు. అలాగే, ప్రమాదకర ప్రాంతాల్లో హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అల్పపీడనం ప్రభావంతో రాష్ట్రంలో కొన్ని ప్రాంతాల్లో ఇప్పటికే వర్షాలు కురుస్తున్నట్లు ప్రభుత్వం గుర్తించింది. ముఖ్యంగా కోస్తాంధ్ర, కర్నూలు, నంద్యాల జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు పడే అవకాశమున్నట్లు వాతావరణ శాఖ హెచ్చరించింది. సహాయక చర్యల కోసం పోలీస్, ఫైర్ సిబ్బందిని సిద్ధంగా ఉంచాలని హోం మంత్రి ఆదేశించారు. మత్స్యకారులు - మిగతా3లో



## 2417 మంది అమెరికా నుంచి భారత్‌కు

- "భారత ప్రభుత్వం చట్టపరమైన వలస మార్గాలను ప్రోత్సహిస్తుంది
- అక్రమ వలసలను వ్యతిరేకిస్తుంది
- అక్రమ వలసలను ప్రోత్సహించే వ్యక్తులను గుర్తించేందుకు రాష్ట్ర ప్రభుత్వాలతో కలిసి పనిచేస్తున్నాం"
- విదేశాంగ శాఖ ప్రతినిధి రణధీర్ జైశ్వాల్ వెల్లడి

## 5 నుంచి 9 ఏళ్ల వయసున్న పిల్లల్లో ట్రైగ్లిజరైడ్స్ అధికం

- రక్తంలో ట్రైగ్లిజరాయిడ్స్ అధికంగా ఉంటే, భవిష్యత్తులో గుండె సంబంధిత వ్యాధులు వచ్చే అవకాశం
- జమ్మూకశ్మీర్, వెస్ట్ బెంగాల్‌తో పాటు ఈశాన్య రాష్ట్రాల పిల్లల్లో ఇది మరీ ఎక్కువగా ఉన్నట్లు ప్రభుత్వం రిపోర్టు

# డయేరియా వ్యాప్తి నివారణకు చర్యలు



- అందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలి
- కలెక్టర్లను ఆదేశించిన ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్
- ఎక్కడైనా డయేరియా, జిఇ వంటి కేసులు వస్తే వెంటనే ఆప్రాంతాలను పూర్తిగా కంటైన్మెంట్ ఏర్పాటు
- వివిధ ఫుడ్ స్టాల్స్‌ను పూర్తిగా నిలిపివేయడంతో పాటు మంచినీటి పైపు లైన్ల లీకేజీలను పూర్తిగా నియంత్రించాలి

**అమరావతి**

రాష్ట్ర వ్యాప్తంగా జిఇ, డయేరియా వంటి సీజనల్ గా వచ్చే వ్యాధులు వ్యాప్తి కాకుండా జిల్లా కలెక్టర్లు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ ఆదేశించారు. శుక్రవారం రాష్ట్ర సచివాలయం నుండి ఆయన సీజనల్ కండిషన్స్ అంశాలపై జిల్లా కలెక్టర్లతో వీడియో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా సిఎస్ మాట్లాడుతూ ఎక్కడైనా డయేరియా, జిఇ వంటి కేసులు వస్తే వెంటనే - మిగతా3లో



## మీ ఫైటర్‌జెట్స్ వస్తే కూల్చేయడానికి సిద్ధం

- రష్యాను హెచ్చరించిన ఐరోపాదేశాలు
- తమ విమానాలు ఎస్తోనియా గగనతలంలోకి చొరబడలేదు
- నాటో మద్దతు లేకుండా కీవ్ అటువంటి ఆపరేషన్లు చేయలేదు
- నాటో కూటమి పూర్తి శక్తితో స్పందించడానికి సిద్ధంగా ఉన్నట్లు ఐరోపా దేశాలు రష్యాను హెచ్చరించాయి

# ఎస్కేయూ అక్రమాలపై విచారణకు కమిటీ



- విద్యా శాఖ మంత్రి నారా లోకేశ్
- కంప్యూటర్ల కొనుగోలులో దుర్వినియోగం, యూనివర్సిటీ వాహనాలను వ్యక్తిగత అవసరాలకు వినియోగించడం, నిబంధనలకు విరుద్ధంగా పదోన్నతులు, నియామకాలు, రిక్రూట్‌మెంట్‌లో రూల్స్ ఆఫ్ రిజర్వేషన్ పాటించకపోవడంపై కమిటీ
- వంద రోజుల్లో నివేదిక తెప్పించి బాధ్యులపై చర్యలు తీసుకుంటాం
- పారదర్శకంగా విశ్వవిద్యాలయాలు నడిపించాలనే లక్ష్యంతో ప్రజాప్రభుత్వం ఉంది

**అమరావతి**

అనంతపురం శ్రీకృష్ణ దేవరాయ యూనివర్సిటీలో 2019-24 నడుమ జరిగిన అక్రమాలపై విచారణ జరిపి చర్యలు తీసుకుంటామని విద్యా శాఖ మంత్రి నారా లోకేశ్ శాసనసభలో తెలిపారు. కంప్యూటర్ల కొనుగోలులో దుర్వినియోగం, యూనివర్సిటీ వాహనాలను వ్యక్తిగత అవసరాలకు వినియోగించడం, నిబంధనలకు విరుద్ధంగా పదోన్నతులు, నియామకాలు, రిక్రూట్‌మెంట్‌లో రూల్స్ ఆఫ్ రిజర్వేషన్ పాటించకపోవడంపై కమిటీ వేస్తామన్నారు. వంద రోజుల్లో నివేదిక తెప్పించి బాధ్యులపై చర్యలు తీసుకుంటామని ప్రకటించారు. - మిగతా3లో



## వీలైనంత త్వరలోనే అమెరికాతో ఒప్పందం

- కేంద్ర వాణిజ్య శాఖ వెల్లడి
- పరస్పర ప్రయోజనకర వాణిజ్య ఒప్పందం కోసం ఇరు దేశాల చర్చలు సానుకూల దృక్పథంతో కొనసాగుతున్నాయి
- ఈ చర్చలు ఫలప్రదమై త్వరలోనే ఒప్పందం ఖరారవుతుందనే సంకేతాలు
- వాణిజ్య ఒప్పందంలోని వివిధ అంశాలపై భారత ప్రతినిధి బృందం అమెరికా ప్రభుత్వంతో నిర్మాణాత్మక సమావేశాలు నిర్వహించినట్లు వాణిజ్య శాఖ వెల్లడి

# 2417 మంది అమెరికా నుంచి భారత్‌కు

**ఇంటర్నెట్‌డెస్క్:** డొనాల్డ్ ట్రంప్ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి అక్రమ వలసలపై కఠిన చర్యలు తీసుకుంటున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో జనవరి నెల మొదలుకొని ఇప్పటివరకు 2,417 మంది అమెరికా నుంచి భారత్‌కు వచ్చారని శుక్రవారం విదేశాంగ శాఖ ప్రతినిధి రణధీర్ జైశ్వాల్ వెల్లడించారు. వారిలో కొందరు బహిష్కరణకు గురికాగా.. మరికొందరు అక్కడ ఉండలేక తిరిగి వచ్చినవారని చెప్పారు "భారత ప్రభుత్వం చట్టపరమైన వలస మార్గాలను ప్రోత్సహిస్తుంది. అక్రమ వలసలను వ్యతిరేకిస్తుంది. ఏదైనా దేశంలో భారతీయులు ఎవరైనా చట్టపరమైన హోదా లేకుండా ఉంటే.. వారి నేపథ్యాన్ని తనిఖీ చేసి నిర్ధారించుకుంటాం. తర్వాత వారిని తిరిగి తీసుకువస్తాం. అక్రమ వలసలను ప్రోత్సహించే వ్యక్తులను గుర్తించేందుకు రాష్ట్ర ప్రభుత్వాలతో కలిసి పనిచేస్తున్నాం" అని జైశ్వాల్ వెల్లడించారు. అక్రమ వలసదారులపై ట్రంప్ మొదటి నుంచి కఠినంగా ఉంటున్నారు. ఆయన పదవీ బాధ్యతలు చేపట్టడంతో వారి గుర్తింపు, తరలింపు ప్రక్రియను వేగవంతం చేసిన సంగతి తెలిసిందే. చట్టవ్యతిరేకంగా అగ్రరాజ్యంలో అడుగుపెట్టిన వారిని ప్రత్యేక విమానాల్లో వెనక్కి పంపిన సంగతి తెలిసిందే.

అమెరికా విశ్వవిద్యాలయాలకూ హెచ్-1బీ కష్టాలు..!



ఆ వ్యవహారంపై గతంలో భారత ప్రభుత్వం స్పందించిన సంగతి తెలిసిందే. అక్రమ వలసలకు తాము వ్యతిరేకమని, ఈ అంశం అనేక రకాల వ్యవస్థీకృత నేరాలతో ముడిపడి ఉందని పేర్కొంది. వీసా గడువు ముగిసినా లేదా సరైన దస్త్రాలు లేకుండా భారతీయులు అమెరికాతో సహా ఎక్కడ ఉన్నా వారిని తిరిగి తీసుకువచ్చేందుకు వీలు కల్పిస్తామని భారత విదేశాంగశాఖ స్పష్టం చేసింది.

# చాలా దేశాల్లో అవసరమైనంత శ్రామిక శక్తి లేదు

**ఇంటర్నెట్‌డెస్క్:** ప్రపంచ దేశాలకు గ్లోబల్ వర్క్‌ఫోర్స్ అవసరం ఉందని.. దానినుంచి అవి తప్పించుకోలేవని భారత విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్ వ్యాఖ్యానించారు. చాలా దేశాల్లో జనాభా పరిస్థితుల కారణంగా డిమాండ్‌ను కూడా పూర్తి చేసుకోలేని పరిస్థితి నెలకొందన్నారు. హెచ్-1బీ వీసాల ఫీజు పెంపు నేపథ్యంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేయడం గమనార్హం. అబ్జర్వర్ రీసెర్చ్ ఫౌండేషన్ నిర్వహించిన 'ఎట్ ది ఆర్ట్ ఆఫ్ డెవలప్‌మెంట్: ఎయిడ్, ట్రేడ్, అండ్ డెవలప్‌మెంట్' అనే కార్యక్రమంలో పాల్గొన్నారు. "గ్లోబల్ వర్క్‌ఫోర్స్ ఎక్కడ ఉండాలన్నది రాజకీయంగా చర్చనీయాంశం. కానీ, దానికి ప్రత్యామ్నాయం లేదు. ఆయా దేశాల్లో డిమాండ్.. అక్కడి జనాభాను చూడండి. అందుకే చాలాచోట్ల డిమాండ్‌కు తగినంత శ్రామికశక్తి లేదు. ఇది వాస్తవం. దానినుంచి మీరు తప్పించుకోలేరు. అందుకే మనం మరింత సమర్థవంతమైన, సమకాలీన శ్రామిక శక్తిని సృష్టించాలి. అంతర్జాతీయ ఆర్థిక వ్యవస్థ ముందున్న అతిపెద్ద సవాలు ఇది.



**భారత సైన్యానికి మరింత 'తేజస్సు'**

ప్రపంచంలోని దేశాల మధ్య విభిన్నమైన వాణిజ్య ఒప్పందాలను మనం చూడబోతున్నాం. ఇతర పరిస్థితుల్లో తీసుకోలేని నిర్ణయాలను కూడా అమలుచేయడం చూడబోతున్నాం. భౌతిక, డిజిటల్ కారణాలతో నేడు వాణిజ్యం చాలా సులభమైపోయింది. మెరుగైన రోడ్లు, షిప్పింగ్, ఎన్నడూ లేనంత సరళమైన వాణిజ్య విధానాలు ఉన్నాయి" అని పేర్కొన్నారు. ప్రపంచం గత మూడు నాలుగేళ్లుగా పంపిణీ వ్యవస్థలు, ఉత్పత్తి సోర్సుల విషయంలో ఆందోళన చెందుతోందన్నారు.

# ట్రంప్‌తో పాక్ ప్రధాని షరీఫ్ రహస్య భేటీ.. ఏం చర్చించారు?

వాషింగ్టన్: దాయాది దేశం పాకిస్తాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్.. అమెరికా పర్యటనలో ఉన్నారు. తాజాగా అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌తో షెహబాజ్ షరీఫ్ భేటీ అయ్యారు. వైట్‌హౌస్‌లోని ఓవల్ ఆఫీస్‌లో అంతర్గతంగా వీరి సమావేశం జరిగింది. ట్రంప్‌తో పాక్ ప్రధాని రహస్యంగా సమావేశమయ్యారు. మీడియాను అనుమతించలేదు. ఈ భేటీకి పాక్ ఆర్మీ చీఫ్ ఆసిమ్ మునీర్ కూడా హాజరైనట్టు తెలుస్తోంది. ఇరువురు నేతలు ఏ అంశంపై చర్చించుకున్నారనే ఆసక్తి నెలకొంది. ఇక, ట్రంప్‌తో షెహబాజ్ షరీఫ్ భేటీ కావడం ఇదే తొలిసారి. వివరాల ప్రకారం.. ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ సమావేశాల సందర్భంగా పాక్ ప్రధాని షరీఫ్ అమెరికాకు వెళ్లారు. ఈ సందర్భంగా షరీఫ్‌కు ట్రంప్ స్వాగతం పలికారు. అనంతరం.. డొనాల్డ్ ట్రంప్, షహబాజ్ షరీఫ్ మధ్య సమావేశం జరిగిందని తెలుస్తోంది. ఇరువురు నేతలు రహస్యంగా భేటీ అయినట్టు తెలుస్తోంది. ఈ సమావేశంలో భాగంగా ఇరు



దేశాల మధ్య దైపాక్షిక ఒప్పందాలు, ప్రాంతీయ భద్రతపై చర్చించినట్టు వార్తలు వినిపిస్తున్నాయి. ఇక, ఈ సమావేశంలో వారితో పాకిస్తాన్ ఆర్మీ చీఫ్ మునీర్ కూడా ఉన్నారని సమాచారం. అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో కూడా ఈ సమావేశానికి హాజరయ్యారు. అయితే, ప్రపంచ దేశాలపై ట్రంప్ వరుసగా పన్నులు విధిస్తున్న నేపథ్యంలో పాక్ ప్రధాని.. అమెరికా అధ్యక్షుడిని కలవడం గమనార్హం. మరోవైపు ఇప్పటికే పాక్ ఆర్మీ చీఫ్ ఆసిం మునీర్ అమెరికాలో వరుస పర్యటనలు చేసిన సంగతి తెలిసిందే. మునీర్ గతంలో జూన్, ఆగస్టు నెలల్లో అమెరికాలో పర్యటించారు. జూన్ పర్యటనలో మునీర్‌కు ట్రంప్ వైట్ హౌస్‌లో విందు ఇచ్చారు. ఇరు దేశాల మధ్య వాణిజ్యం, ఆర్థిక అభివృద్ధిపై చర్చలు జరిగాయని కొన్ని మీడియా కథనాలు తెలిపాయి. ఆ తరువాత అమెరికా.. పాకిస్తాన్‌లో చమురు నిల్వలను అభివృద్ధి చేయడానికి సహాయం చేస్తామని ప్రకటించింది. అలాగే, పాకిస్తాన్‌కు ఖనిజ రంగంలో 500 మిలియన్ డాలర్ల పెట్టుబడిని కూడా అమెరికా అందించింది.

# మీ ఫైటర్‌జెట్స్ వస్తే కూల్చేయడానికి సిద్ధం

**ఇంటర్నెట్‌డెస్క్:** గగనతల సరిహద్దులను ఉల్లంఘిస్తే నాటో కూటమి పూర్తి శక్తితో స్పందించడానికి సిద్ధంగా ఉన్నట్లు ఐరోపా దేశాలు రష్యాను హెచ్చరించాయి తాజాగా నాటో సరిహద్దుల్లో ఉద్రిక్తతల కారణంగా మాస్కోలో బ్రిటన్, ఫ్రాన్స్, జర్మనీ దేశాల దౌత్యవేత్తలు రష్యా మిగ్-31 ఫైటర్‌జెట్ చొరబాట్లపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సమావేశం పూర్తిగా రహస్యంగా జరిగింది. దీని వివరాలు తెలిసిన ఓ అధికారి బ్లూమ్‌బెర్గ్ పత్రికకు వెల్లడించారు. రష్యా కమాండర్లు ఉద్దేశపూర్వకంగా ఇలాంటి ఎత్తుగడలకు పాల్పడుతున్నారన్న అభిప్రాయానికి వచ్చారు. అయితే దీనిని రష్యా అధికారులు తిరస్కరించారు. తమ విమానాలు ఎస్తోనియా గగనతలంలోకి చొరబడలేదని.. నాటో పరీక్షించే చర్యలు కావని రష్యా అధికారులు వాదించారు. ఇక పోలెండ్ గగనతలంలోకి డ్రోన్లు చొరబడటంపై స్పందిస్తూ.. అది ఓ తప్పు కారణంగా చోటు చేసుకొందని వివరణ ఇచ్చారు. అయితే ఉక్రెయిన్ దాడికి ప్రతికారంగానే క్రిమియాలో తమ చర్యలు ఉన్నాయని వారు



వెల్లడించారు. నాటో మద్దతు లేకుండా కీవ్ అటువంటి ఆపరేషన్లు చేయలేదని పేర్కొన్నారు. ఇక తాము ఐరోపా దేశాలతో పోరాడుతున్నట్లే భావిస్తున్నామన్నారు. ఈ సమావేశం జరిగిందని జర్మనీ అధికారులు ధ్రువీకరించారు. ఇక ఇటీవల క్రెమ్లిన్ ప్రతినిధి దిమిత్రి పెస్కోవ్ స్పందిస్తూ.. తమ యుద్ధవిమానాలు అంతర్జాతీయ నిబంధనలు పాటిస్తున్నాయని చెప్పారు. నాటో లోని తూర్పు ప్రాంత దేశాలు ఈ నెలలో పలుమార్లు రష్యా విమానాలు, డ్రోన్లు తమ గగనతలంలోకి వచ్చినట్లు వెల్లడించాయి. అవసరమైతే నాటో రష్యా విమానాలను కూల్చేయాలని ట్రంప్ కూడా ఇటీవల అభిప్రాయపడిన విషయం తెలిసిందే.

# అసెంబ్లీ ఎన్నికల తర్వాత జేడీయూకు భవిష్యత్తే లేదు


బీహార్ అసెంబ్లీ ఎన్నికల తర్వాత ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ నేతృత్వంలోని జేడీయూ పార్టీకి భవిష్యత్తే లేదని ఆర్జేడీ అగ్రనేత తేజస్వి యాదవ్ అన్నారు. ఆ పార్టీలో బీజేపీ ఐడియాలజీతో ఉన్నవాళ్లు బీజేపీలోకి వెళ్తారని, సామాజిక న్యాయం, లౌకికవాదాన్ని విశ్వసించేవారు ఆర్జేడీలోకి వస్తారని వ్యాఖ్యానించారు. 'బీహార్ అసెంబ్లీ ఎన్నికల తర్వాత రాష్ట్రంలో జేడీయూ పార్టీ ఉండదు. ఎందుకంటే ఆ పార్టీలో బీజేపీ ఐడియాలజీతో ఉన్నవాళ్లు బీజేపీలోకి వెళ్తారు. ఇక సామాజిక న్యాయం, లౌకికవాదాన్ని విశ్వసించే వారు మా పార్టీలోకి వస్తారు' అని వ్యాఖ్యానించారు. జేడీయూ మాజీ ఎమ్మెల్యే రేణూదేవి కుశ్వాహ ఇవాళ ఆ పార్టీకి రాజీనామా చేసి, ఆర్జేడీలో చేరారు. ఆర్జేడీ కార్యనిర్వాహక అధ్యక్షుడైన తేజస్వి యాదవ్ ఆమెకు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా తేజస్వియాదవ్ మాట్లాడుతూ.. జేడీయూపై, నితీశ్ కుమార్‌పై రాష్ట్ర ప్రజలకు నమ్మకం పోయిందని అన్నారు. పార్టీ క్యాడర్ కూడా నితీశ్ విధానాలతో అసంతృప్తిగా ఉందని తెలిపారు. అందుకే ఆ పార్టీ నుంచి నేతలు ఒక్కొక్కరుగా బయటికి వస్తున్నారని చెప్పారు.




## వీలైనంత త్వరలోనే అమెరికాతో ఒప్పందం

భారత్, అమెరికాలకు మేలు చేసేలా, సాధ్యమైనంత త్వరగా ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందం కుదర్చుకునేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు కేంద్ర వాణిజ్య శాఖ వెల్లడించింది. వాణిజ్య సమస్యలపై చర్చల కోసం అమెరికాకు వెళ్లిన కేంద్ర వాణిజ్య, పరిశ్రమల మంత్రి పీయూశ్ గోయల్ నేతృత్వంలోని భారత ప్రతినిధి బృందం ఈ మేరకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపింది. పరస్పర ప్రయోజనకర వాణిజ్య ఒప్పందం కోసం ఇరు దేశాల చర్చలు సానుకూల దృక్పథంతో కొనసాగుతున్నాయని.. ఈ చర్చలు ఫలప్రదమై త్వరలోనే ఒప్పందం ఖరారవుతుందనే సంకేతాలు కనిపిస్తున్నట్లు పేర్కొంది. వాణిజ్య ఒప్పందంలోని వివిధ అంశాలపై భారత ప్రతినిధి బృందం అమెరికా ప్రభుత్వంతో నిర్మాణాత్మక సమావేశాలు నిర్వహించినట్లు వాణిజ్య శాఖ వెల్లడించింది. అగ్రరాజ్యం సైతం భారత్‌లో తమ వ్యాపార కార్యకలాపాలను మరింత పెంచుకోవాలనే ఆలోచనను వ్యక్తం చేసినట్లు తెలిపింది. భారత్‌తో టారిఫ్ చర్చలు గొప్పగా జరుగుతున్నాయని అమెరికా వాణిజ్య కార్యదర్శి హొవార్డ్ లుట్నిక్ తెలిపారు. ఇరుదేశాలు సమష్టిగా ప్రయోజనాలను గుర్తించాయన్నారు. మరోవైపు అక్టోబరులో మలేసియా వేదికగా జరగనున్న ఆసియాన్ శిఖరాగ్ర సమావేశానికి కి ప్రధాని మోదీ, ట్రంప్ హాజరవ్వనున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఈ సదస్సుకు అనుబంధంగా జరగనున్న మోదీ-ట్రంప్ మధ్య ద్వైపాక్షిక భేటీలో వాణిజ్య ఒప్పందానికి సంబంధించిన విషయాలపై చర్చించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే రష్యా చమురు కొనుగోలు చేస్తుందన్న కారణంతో భారత్‌పై ట్రంప్ 50శాతం సుంకాలు విధించిన సంగతి తెలిసిందే. దానిపై ఇరుదేశాల మధ్య వాణిజ్య చర్చలు కొనసాగుతున్నాయి. ఈ పరిణామాల వేళ ట్రంప్ తాజాగా ఫార్మా ఉత్పత్తులపై టారిఫ్‌లు విధించారు. దీంతో పరిస్థితులు మరింత గందరగోళంగా మారాయి. అమెరికాలో ఉపయోగించే జనరిక్ ఔషధాల్లో 45శాతం, బయోసిమిలర్ ఔషధాల్లో 15శాతం భారత్ సరఫరా చేసినవే. డాక్టర్ రెడ్డీస్, అరబిందో ఫార్మా, జైడస్, సన్‌ఫార్మా, గ్లాండ్ ఫార్మా వంటి సంస్థల మొత్తం ఆదాయంలో 30-50శాతం అమెరికా మార్కెట్ నుంచే లభిస్తున్నట్లు గణాంకాలు చెబుతున్నాయి. ఇప్పుడు ట్రంప్ విధించిన టారిఫ్‌లతో అమెరికా మార్కెట్‌లో ఈ ఔషధాల ధరలు రెట్టింపు కానున్నాయి.

## మోదీ-పుతిన్ మధ్య అలాంటి సంభాషణేమీ జరగలేదు




న్యూ ఢిల్లీపై ట్రంప్ విధించిన టారిఫ్‌లు రష్యాపై తీవ్ర ప్రభావాన్ని చూపుతున్నాయని నాటో సెక్రటరీ జనరల్ మార్క్ రుటె పేర్కొన్న విషయం తెలిసిందే. ట్రంప్ విధించిన టారిఫ్‌లతో ఇబ్బంది పడుతున్న న్యూఢిల్లీ.. రష్యా అధినేతతో ప్రధాని మోదీ మాట్లాడినట్లు తెలిపారు. ఉక్రెయిన్ విషయంలో రష్యా వ్యూహంపై మోదీ ఆరా తీసినట్లు చెప్పుకొచ్చారు. అయితే, ఆయన వ్యాఖ్యలపై భారత్ తాజాగా స్పందించింది. నాటో చీఫ్ వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించింది. ప్రధాని మోదీ, పుతిన్ మధ్య అలాంటి చర్చలు ఏమీ జరగలేదని స్పష్టం చేసింది. ఈ మేరకు కేంద్ర విదేశాంగ మంత్రిత్వ శాఖ ఓ ప్రకటన విడుదల చేసింది. 'ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ మధ్య ఫోన్ సంభాషణకు సంబంధించి నాటో చీఫ్ మార్క్ రుటె చేసిన వ్యాఖ్యలు మా దృష్టికి వచ్చాయి. ఆయన చెప్పినట్టుగా మోదీ-పుతిన్ మధ్య అలాంటి చర్చలు ఏవీ జరగలేదు. ఆయన చేసిన ప్రకటన తప్పు. పూర్తిగా నిరాధారమైనవి' అని విదేశాంగ మంత్రిత్వ శాఖ తన అధికారిక ప్రకటనలో వెల్లడించింది. న్యూయార్క్‌లో నాటో సెక్రటరీ జనరల్ మార్క్ రుటె మాట్లాడుతూ.. 'రష్యా నుంచి చమురు కొంటోందన్న కారణంగా భారత్‌పై ట్రంప్ విధించిన అదనపు సుంకాలు రష్యాపై పెద్ద ప్రభావాన్ని చూపుతున్నాయి. ఈ సుంకాలతో భారత్ కూడా తీవ్ర ఇబ్బంది పడుతోంది. దీంతో రష్యా అధినేతకు ఢిల్లీ నుంచి ఫోన్ వెళ్తోంది. పుతిన్‌తో ప్రధాని మోదీ ఫోన్‌లో మాట్లాడుతున్నారు. ఉక్రెయిన్ విషయంలో రష్యా వ్యూహంపై మోదీ ఆరా తీస్తున్నారు. భవిష్యత్ వ్యూహాల గురించి అడిగి తెలుసుకుంటున్నారు' అని మార్క్ రుటె వ్యాఖ్యానించారు. ఆయన వ్యాఖ్యలు ప్రస్తుతం ఆసక్తికరంగా మారాయి.

## 5 నుంచి 9 ఏళ్ల వయసున్న పిల్లల్లో ట్రైగ్లిజరైడ్స్ అధికం




**న్యూఢిల్లీ:** దేశంలో 5 నుంచి 9 ఏళ్ల మధ్య వయసున్న మూడోవంతు పిల్లల్లో ట్రైగ్లిజరైడ్స్ అధికంగా ఉన్నట్లు గుర్తించారు. జమ్మూకశ్మీర్, వెస్ట్ బెంగాల్‌తో పాటు ఈశాన్య రాష్ట్రాల పిల్లల్లో ఇది మరీ ఎక్కువగా ఉన్నట్లు ప్రభుత్వం రిపోర్టులో వెల్లడైంది. బెంగాల్‌లోని 67 శాతం, సిక్కింలోని 64 శాతం, నాగాలాండ్‌లోని 55 శాతం, అస్సాంలోని 57 శాతం, జమ్మూకశ్మీర్‌లోని 50 శాతం పిల్లల్లో అత్యధిక స్థాయిలో ట్రైగ్లిజరాయిడ్స్ ఉన్నట్లు ప్రభుత్వం గుర్తించింది. రక్తంలో ట్రైగ్లిజరాయిడ్స్ అధికంగా ఉంటే, భవిష్యత్తులో గుండె సంబంధిత వ్యాధులు వచ్చే అవకాశం ఉంటుంది. కేరళ, మహారాష్ట్ర పిల్లల్లో మాత్రం అత్యల్పంగా ట్రైగ్లిజరైడ్స్ ఉన్నట్లు తేల్చారు. కేరళలో 16.6 శాతం, మహారాష్ట్రలో 19.1 శాతంగా ఉంది. స్టాటిస్‌టిక్స్ అండ్ ప్రోగ్రామ్ ఇంప్లిమెంటేషన్ మంత్రిత్వశాఖ రిలీజ్ చేసిన చిల్డ్రన్ ఇన్ ఇండియా 2025 బుక్‌లో ఈ రిపోర్టు ఇచ్చారు. చండీఘడ్‌లో జరిగిన సీఎంసీఎస్ఎస్‌ఓ కార్యక్రమంలో ఈ రిపోర్టును రిలీజ్ చేశారు. ప్రభుత్వ మంత్రిత్వ కార్యాలయాలు, శాఖలు సేకరించిన డేటా ద్వారా అంచనా వేశారు. నేషనల్ ఫ్యామిలీ హెల్త్ సర్వే 2019-21, నేషనల్ న్యూట్రిషన్ సర్వే 2016-18 రిపోర్టులను ప్రచురించిన తరహాలో డేటాను సేకరించారు. ప్రి మాచ్యూరిటీ, తక్కువ బరువు ఉన్న పిల్లల్లో ఎక్కువగా మరణాలు సంభవిస్తున్నట్లు తెలిపారు. అఫిక్సియా(ఆక్సిజన్ అందకపోవడం), గాయాలు, న్యూమోనియా వల్ల కూడా శిశువుల్లో మరణాలు చోటుచేసుకుంటున్నాయి. దేశంలో ఉన్న టీనేజర్లలో అయిదు శాతం మంది హైపర్‌టెన్సివ్‌గా ఉన్నట్లు గుర్తించారు. ఢిల్లీలో అత్యధికంగా హైపర్ పిల్లల సంఖ్య 10 శాతంగా ఉంది. ఆ తర్వాత యూపీ(8.6), మణిపూర్(8.3), చత్తీస్‌ఘడ్(7 శాతం) రాష్ట్రాలు ఉన్నాయి. భారత్‌లో ఉన్న 16 శాతం మంది టీనేజీ యువతలో ట్రైగ్లిజరైడ్స్ అధికంగా ఉన్నట్లు గుర్తించారు.

# ‘విశ్వాసం లేని వ్యక్తి బాలకృష్ణ.. ఆయనే పెద్ద సైకో’

**తాడేపల్లి:** అసెంబ్లీలో టీడీపీ ఎమ్మెల్యే, నటుడు నందమూరి బాలకృష్ణ వ్యాఖ్యలపై ఇటు వైఎస్సార్‌సీపీ నేతలు, కార్యకర్తలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు.. మెగా అభిమానులు కూడా బాలయ్యను టార్గెట్ చేసి బహిరంగంగా క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేస్తున్నారు. విశాఖలో మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ మాట్లాడుతూ..‘సంస్కారం లేని వ్యక్తి బాలకృష్ణ. మందు తాగి అసెంబ్లీ వేదికగా మాట్లాడారు. చిరంజీవి తనతో సమానమని బాలకృష్ణ అనుకుంటారు. చిరంజీవి కాలిగోటికి బాలకృష్ణ పనికిరారు. స్వశక్తితో చిరంజీవి హీరోగా ఇండస్ట్రీలో స్థానం సంపాదించుకున్నారు. ఎన్టీఆర్ మీద చంద్రబాబు చెప్పులు వేయించిన రోజే బాలకృష్ణ చచ్చిపోయారు. బాలకృష్ణను కాల్పుల ఘటనలో కాపాడింది వైఎస్సార్. బాలకృష్ణ సినిమాలకు రేట్లు పెంచమని ఆదేశాలు ఇచ్చింది వైఎస్ జగన్. విశ్వాసం లేని వ్యక్తి బాలకృష్ణ. మెంటల్ సర్టిఫికెట్ ఉన్న వాళ్లకి ఎన్నికల్లో పోటీ చేసే అవకాశం ఇవ్వకూడదు. చిరంజీవి ప్రకటన ద్వారా బాలకృష్ణ చెప్పిందంతా అబద్ధమని తేలిపోయింది. చిరంజీవి దంపతులను వైఎస్ జగన్ దంపతులు ఎంతో గౌరవించారు. చిరంజీవిపై బాలకృష్ణ చేసిన వ్యాఖ్యలపై జనసేన ఎలా స్పందిస్తుందో చూడాలి అని కామెంట్స్ చేశారు.

**చిరంజీవి కాలి గోటికి సరిపోవు బాలకృష్ణపై గుడివాడ ఫైర్**

వైఎస్సార్ జిల్లా...

మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ..‘అసెంబ్లీలో బాలకృష్ణ జులాయిగా వ్యవహరించాడు. బాలకృష్ణ ఇంట్లో గన్ ఫైర్ ఘటనలో నిన్ను కాపాడింది వైఎస్సార్ మరిచిపోయావా?. వైఎస్ జగన్ సినీ



పరిశ్రమ పట్ల స్పందించిన తీరును స్వయాన చిరంజీవి లేఖ రూపంలో తెలిపారు. నాడు వైఎస్ జగన్ చిరంజీవిని ఎంత ఆప్యాయంగా వ్యవహరించారో అందరికీ తెలుసు. సినీ ఇండస్ట్రీని ఇంటికి పిలిచి వైఎస్ జగన్ సమస్యలను పరిష్కరించారు. అసెంబ్లీ సాక్షిగా వైఎస్ జగన్‌ని అప్రతిష్ట పాలు చేసేలా కూటమి నాయకులు విమర్శించే పనిగా పెట్టుకున్నారు. బసవతారక క్యాన్సర్ ఆసుపత్రికి కోట్ల రూపాయలు సీఎం సహాయ నిధికి డబ్బులు మంజూరు చేసింది జగన్ అని తెలిపారు.

**కాకినాడ..**

వైఎస్సార్‌సీపీ నాయకురాలు వంగా గీతా మాట్లాడుతూ.. వైఎస్ జగన్‌పై బాలకృష్ణ, కామినేని చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నాను. మాజీ సీఎం పట్ల అసెంబ్లీలో బాధ్యతారాహిత్యంగా మాట్లాడటం సభను అగౌరపరచడమే. అసెంబ్లీ అనేది ఎంతో పవిత్రమైన స్థలం. కేవలం 175 మందికి మాత్రమే ఆ పవిత్రమైన స్థలంలోకి వెళ్ళే అవకాశం వస్తుంది. చంద్రబాబు హయంలో టీడీపీ అధికారంలోకి వచ్చాకా.. ఎన్టీఆర్ పేరును ఒక జిల్లాకైనా పెట్టారా?. వైఎస్ జగన్ మాత్రమే ఎన్టీఆర్ పేరును ఒక జిల్లాకు పెట్టారు. వైఎస్ జగన్‌కు ప్రజలంటే అభిమానం. చిరంజీవి చాలా సౌమ్యమైన వ్యక్తి. ఎప్పుడు ఒక్క అడుగు తగ్గే ఉంటారు. వైఎస్ జగన్, చిరంజీవి ఎదుట వారిని గౌరవించే వ్యక్తులు. ఎవర్ని తక్కువ చేయాలనుకునే వ్యక్తులు కాదు. అలాంటి ఆ ఇద్దరు వ్యక్తులను చాలా తేలికగా మాట్లాడుతున్నారు. ఇది చాలా తప్పు. ఇక ముందు వైఎస్ జగన్, చిరంజీవిని తక్కువగా చేసి మాట్లాడవద్దు అని హితవు పలికారు.

**విశాఖ..**

మాజీ ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ మాట్లాడుతూ..‘బాలకృష్ణ పెద్ద సైకో. బాలకృష్ణను మించిన సైకో మరొకరు లేరు. వైఎస్ జగన్‌కు బాలకృష్ణ క్షమాపణ చెప్పాలి. అసెంబ్లీలో బాలకృష్ణ తాగి మాట్లాడారు. చిరంజీవిని చూసి బాలకృష్ణ ఓర్వలేకపోతున్నారు. చిరంజీవి ఆధ్వర్యంలో సినీ బృందాన్ని వైఎస్ జగన్ ఎంతో ఆప్యాయంగా గౌరవించారు. తాగుబోతు బాలయ్యకు నోరే సరిగా తిరగదు. బాలకృష్ణ నటనకు ఏనాడు అవార్డుల రాలేదు. రికమండేషన్లతో అవార్డులు సాధించిన వ్యక్తి బాలకృష్ణ అని చెప్పారు.

**వైఎస్సార్ జిల్లా..**

నందమూరి బాలకృష్ణపై మాజీ డిప్యూటీ సీఎం అంజాద్ బాషా ఆగ్రహం వ్యక్తం చేశారు. అంజాద్ బాషా మాట్లాడుతూ.. ‘అసెంబ్లీని బాలకృష్ణ అపహాస్యం చేశారు. మందు తాగి వచ్చిన వ్యక్తిలా నందమూరి బాలకృష్ణ ప్రవర్తించాడు. ఆయన వ్యాఖ్యలను వైఎస్సార్ పార్టీ పూర్తి ఖండిస్తుంది. బాలకృష్ణ వ్యాఖ్యలను చిరంజీవి సైతం ఖండించారు. బాలకృష్ణ వ్యాఖ్యలను డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణంరాజు కనీసం ఖండించలేదు’ అని ఘాటు విమర్శలు చేశారు.

# కొత్తగా కారవాన్ పార్క్

**విశాఖపట్టణం :** రాష్ట్రంలో పర్యాటక రంగం అభివృద్ధి కోసం ప్రభుత్వం చర్యలు చేపడుతోంది. అందులో భాగంగా ఏజెన్సీ ప్రాంతాలలో కారవాన్ పార్కుల ఏర్పాటుకు ఆలోచనలు చేస్తోంది. ఈ క్రమంలోనే అల్లూరి జిల్లా లంబసింగి వద్ద కారవాన్ పార్క్ ఏర్పాటు కోసం ప్రయత్నాలు మొదలయ్యాయి. ఇప్పటికే తాజంగి సమీపంలో భూమిని గుర్తించగా.. పర్యాటక శాఖ సీనియర్ అధికారులు ఇటీవల ఈ ప్రాంతంలో పర్యటించి కారవాన్ పార్కు ఏర్పాటు సాధ్యాసాధ్యాలను పరిశీలించారు. కారవాన్ పార్కుల ద్వారా పర్యాటకులను ఆకర్షించడమే కాకుండా స్థానికంగా ఉపాధి అవకాశాలు పెంచాలనేది ప్రభుత్వం ఉద్దేశం.ఏపీలో పర్యాటక రంగం అభివృద్ధి కోసం ప్రభుత్వం కొత్త ఆలోచనలు చేస్తోంది. అందులో భాగంగా కారవాన్ పార్కుల ఏర్పాటు తెరపైకి వచ్చింది. ముఖ్యంగా ఏజెన్సీ ప్రాంతాలలో కారవాన్ పార్కుల ఏర్పాటుకు ప్రభుత్వం చర్యలు చేపడుతోంది. ఇక ఆంధ్రా కశ్మీర్‌గా పేరొందిన లంబసింగి కి పెద్ద సంఖ్యలో పర్యాటకులు వస్తుంటారు. ముఖ్యంగా ఈ వానకాలంలో లంబసింగి అందాలు కొత్త రూపు సంతరించుకుంది. ఈ అందాలను చూడటానికి, ఆస్వాదించడానికి ప్రకృతి ప్రేమికులు ఎక్కడెక్కడి నుంచో వస్తుంటారు. ఈ నేపథ్యంలో లంబసింగిని మరింత అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం చర్యలు ప్రారంభించింది. అందులో భాగంగా లంబసింగిలో పర్యాటకులను ఆకర్షించేందుకు కారవాన్ పార్కు ఏర్పాటు చేయాలని ప్రణాళికలు రచించింది.


ఈ నేపథ్యంలో కలెక్టర్ దినేష్ కుమార్ ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు. లంబసింగిలో కారవాన్ పార్క్ ఏర్పాటు కోసం తాజంగి సమీపంలోని ఒక ఎకరా ప్రభుత్వ భూమిని అధికారులు కేటాయించారు. ఈ నేపథ్యంలో ప్రతిపాదిత స్థలాన్ని ఏపీ పర్యాటక శాఖ సీనియర్ ప్రాజెక్టు అధికారులు ఇటీవల పరిశీలించారు. కారవాన్ పార్కు ఏర్పాటుకు ఉన్న



సాధ్యాసాధ్యాలను పరిశీలించారు. అల్లూరి సీతారామరాజు జిల్లాలో ఎంపిక చేసిన ప్రాంతాల్లో కారవాన్ పార్కులు ఏర్పాటు చేయాలనే ఆలోచనలో ఉన్నారు. ఏజెన్సీలో కారవాన్ పార్కుల ఏర్పాటు కోసం మొత్తం ఐదు ప్రాంతాలను గుర్తించినట్లు కలెక్టర్ వెల్లడించారు. పాడేరు డివిజన్‌లో మూడు చోట్ల, రంపచోడవరంలో రెండుచోట్ల కారవాన్ పార్కుల ఏర్పాటు కోసం స్థలాలు గుర్తించామని తెలిపారు. అలాగే అల్లూరి జిల్లాలో మొత్తం 147 హోంస్టేలు ఏర్పాటు చేయనున్నట్లు కలెక్టర్ వివరించారు.మరోవైపు వివిధ రాష్ట్రాలలో అమలవుతున్న కారవాన్ టూరిజం పాలసీలను అధ్యయనం చేసిన తర్వాత ఏపీ ప్రభుత్వం కారవాన్ టూరిజం పాలసీ తేసుంది. కారవాన్ టూరిజం పాలసీలో భాగంగా కారవాన్ పార్కులు ఏర్పాటు చేయనున్నారు. అరకు , భీమిలి వంటి ఏజెన్సీ ప్రాంతాల్లో వీటిని ఏర్పాటు చేస్తారు. గతంలో ఎన్నడూ చూడని ప్రాంతాలకు కూడా సందర్శకులను తీసుకువెళ్లేలా ఈ కారవాన్ పార్కులు ఉపయోగపడతాయని అధికారులు చెప్తున్నారు. కావాలనుకున్నప్పుడు విశ్రాంతి తీసుకునేలా ఈ వాహనాలు ఏర్పాటు చేస్తారు. ఇందులో వసతి సౌకర్యాలు, పార్కింగ్ స్థలం ఏర్పాటు చేయనున్నారు. వాకింగ్ ట్రాక్‌లు, సిట్-అవుట్, బ్యాడ్మింటన్ కోర్టులు వంటి ప్రదేశాలు, తాగునీరు, విద్యుత్ వంటి ప్రాథమిక సౌకర్యాలు అందుబాటులో ఉంచుతారు. అడవులలోని సుందరమైన ప్రదేశాలు, ప్రాంతాలకు సమీపంలో ఈ కారవాన్ పార్కులను అభివృద్ధి చేస్తారు.

# ఏపీకి క్యూ కడుతున్న ఐటీ సంస్థలు

**విశాఖపట్టణం :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి మరో అంతర్జాతీయ సంస్థ రానుందా అంటే అవుననే సమాధానాలు వస్తున్నాయి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ఇప్పటికే పలు ఐటీ సంస్థలు ముందుకు వచ్చిన సంగతి తెలిసిందే. విశాఖ వేదికగా గూగుల్ డేటా సెంటర్, టీసీఎస్ క్యాంపస్, కాగ్నిజెంట్ వంటి సంస్థలు పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చాయి. తాజాగా మరో అంతర్జాతీయ ఐటీ సంస్థ ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తి చూపిస్తున్నట్లు తెలిసింది. యాక్సెంచర్ సంస్థ ఏపీలో కొత్త క్యాంపస్ ఏర్పాటు చేయడానికి ఆసక్తి చూపుతున్నట్లు ప్రముఖ వార్తా సంస్థ రాయిటర్స్ వెల్లడించింది. ఈ క్యాంపస్ ఏర్పాటు ద్వారా 12 వేల మందికి ఉద్యోగ అవకాశాలు దక్కుతాయని వెల్లడించింది. విశాఖపట్నం వేదికగా యాక్సెంచర్ కొత్త క్యాంపస్ ఏర్పాటు చేయాలనే ఆలోచనలో ఉన్నట్లు రాయిటర్స్ సంస్థ పేర్కొంది. ఈ ప్రతిపాదనలు ప్రస్తుతం చర్చల దశలోనే ఉన్నాయని.. అనుమతులు లభించడానికి మరికొంత సమయం పడుతుందని తెలిపింది.మరోవైపు టీసీఎస్, కాగ్నిజెంట్ వంటి సంస్థలు కూడా విశాఖలో పెట్టుబడులు పెడుతున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే ఏపీ ప్రభుత్వం వాటికి 99 పైసలకే ఎకరం చొప్పున భూములు కేటాయించింది. ఈ నేపథ్యంలోనే యాక్సెంచర్ సంస్థ కూడా విశాఖలో కొత్త క్యాంపస్ ఏర్పాటుకు ప్రతిపాదనలు చేసినట్లు సమాచారం. క్యాంపస్ ఏర్పాటు కోసం విశాఖలో పది ఎకరాలు భూమి కావాలని ప్రభుత్వాన్ని కోరినట్లు తెలిసింది. యాక్సెంచర్ ప్రతిపాదనలను ప్రభుత్వం పరిశీలిస్తున్నట్లు సమాచారం. అయితే దీనిపై యాక్సెంచర్ సంస్థ నుంచి ఇంకా ఎలాంటి అధికారిక ప్రకటన రాలేదు.మరోవైపు విశాఖకు




టీసీఎస్, కాగ్నిజెంట్ సంస్థల రాకతో 20 వేల ఉద్యోగాలు లభిస్తాయని అధికారులు చెప్తున్నారు. కాగ్నిజెంట్ 183 మిలియన్ డాలర్లు, టీసీఎస్ 154 మిలియన్ డాలర్లు పెట్టుబడులు పెడుతున్నాయి. అటు తర్లువాడలో గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటు చేయనున్న సంగతి తెలిసిందే. ఆసియాలోనే అతిపెద్ద డేటా సెంటర్‌ను గూగుల్ తర్లువాడలో ఏర్పాటు చేయనుంది. ఆ రకంగా విశాఖపట్నానికి ఐటీ సంస్థలు తరలి వస్తున్నాయని అధికారులు చెప్తున్నారు. ఇక గూగుల్ డేటా సెంటర్ కోసం సింగపూర్ నుంచి సముద్రంలో కేబుల్స్ తీసుకురావాలనే ఆలోచనలో అధికారులు ఉన్నారు. మొత్తానికి ఏపీ ఆర్థిక రాజధానిగా విశాఖను తీర్చదిద్దాలనే ప్రభుత్వ లక్ష్యం దిశగా అడుగులు పడుతున్నాయి.

## లాజిస్టిక్స్ వ్యయం తగ్గించడమే లక్ష్యం

-మొదటిపేజీ తరువాయి

చేకూరుస్తుందని పేర్కొన్నారు. లాజిస్టిక్స్ మేనేజ్‌మెంట్ ఎకో సిస్టమ్ లో రైలు, రోడ్డు, జల రవాణాతోపాటు పైప్‌లైన్ మార్గం కూడా కీలకంగా మారిందని చెప్పుకొచ్చారు. పైప్‌లైన్ ద్వారా గ్యాస్, నీరు, స్లర్రీ లాంటివి రవాణా చేసేందుకు ఆస్కారం ఉందని వెల్లడించారు. మల్టీమోడల్ ట్రాన్స్‌పోర్టు సిస్టమ్ ద్వారా హైయ్యర్ కార్గో రవాణా చేస్తే వ్యయం తక్కువ అవుతుందని వివరించారు. ఏపీకి ప్రస్తుతం డ్రై పోర్టుల ప్రాజెక్టులు పెద్దఎత్తున వస్తున్నాయని పేర్కొన్నారు. లాజిస్టిక్స్ ఎకో సిస్టమ్ లో మౌలిక సదుపాయాలే ముఖ్యమైన పాత్ర పోషిస్తాయని ఉద్ఘాటించారు. దీని కోసం ఓ బ్లూ ప్రింట్ తయారు చేసి వ్యయం తగ్గించటమే లక్ష్యంగా పనిచేస్తామని చంద్రబాబు స్పష్టం చేశారు.

**ఆ జిల్లాల్లో బ్లాక్ సాయిల్..**

‘భారతదేశ లాజిస్టిక్స్ కాస్ట్ రూ.24 లక్షల కోట్లు. పాత్ హెూల్స్ ఫ్రీ రోడ్లు చేయడానికి అన్ని ప్రయత్నాలు చేశాం. ఇంకా చాలా చేయాల్సి ఉంది. డబ్బులు ఎంతైనా ఫర్వాలేదు.. అయితే పాత్ హెూల్ ఉంటే వదిలిపెట్టనని మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డిని ఆదేశించాను. తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల్లో బ్లాక్ సాయిల్ అవ్వడంతో వెంటనే రోడ్లు దెబ్బతింటున్నాయి. రాయలసీమలో ఆ ఇబ్బంది ఉండదు. మొదట్లో గుంతల మూలంగా కోల్‌కత్తా నుంచి చెన్నైకి వెళ్లాలంటే నాలుగైదు రోజులు పట్టేది. అప్పటి ప్రధానమంత్రి అటల్ బిహారీ వాజ్‌పాయితో మాట్లాడి స్వర్ణ చతుర్భుజికి శ్రీకారం చుట్టాం. రోడ్లు నాగరికతకు చిహ్నం. 4,739 కిలోమీటర్లు జాతీయ రహదారులు ఏపీలో ఉన్నాయి. వెయ్యి స్కేర్ కిలోమీటర్లకు 53 కిలోమీటర్ల మేర జాతీయ రహదారులు ఉన్నాయి. ఇప్పుడున్నవి కాకుండా రెండు లైన్లు, నాలుగు రైల్వే లైన్లు చేస్తామని కేంద్ర ప్రభుత్వం చెప్పింది. అలాగే హైస్పీడ్ రైల్వే కారిడార్‌కూ కేంద్రం అంగీకరించింది’ అని సీఎం చంద్రబాబు గుర్తుచేశారు.

**విశాఖలో రైల్వే జోన్ ఏర్పాటు..**

‘హైదరాబాద్- బెంగళూరు కారిడార్, హైదరాబాద్- చెన్నై కారిడార్ నాలుగు లైన్ల రైల్వే లైన్లు రాబోతున్నాయి. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే విశాఖపట్నంలో రైల్వేజోన్‌ను ఏర్పాటు చేశాం. ఆంధ్రప్రదేశ్ నుంచి హైస్పీడ్ రైళ్లు కూడా వెళ్లనున్నాయి. 1053 కిలోమీటర్ల సముద్రతీర ప్రాంతం ఏపీకి ఉంది. గుజరాత్ తర్వాత 320 మిలియన్ టన్నుల కెపాసిటీతో మనం హ్యాండిల్ చేయొచ్చు. అయితే 12 మిలియన్ టన్నులను మాత్రమే.. ఇప్పుడు హ్యాండిల్ చేయగలిగే రెండో స్థానంలో ఏపీ ఉంది. రామాయపట్నం ఏప్రిల్ 26వ తేదీకి, మచిలీపట్నం డిసెంబర్ 26వ తేదీకి పూర్తిచేయాలని టార్గెట్‌గా పెట్టుకున్నాం. ఫిషింగ్ హార్బర్‌లు అన్ని పూర్తయితే మత్స్యకారులకు ఉపాధి లభిస్తోంది. అమరావతి నుంచి కృష్ణా నదిలో ఇన్ ల్యాండ్ వాటర్ వేస్ కనెక్ట్ చేశాం. ఏపీలో ఆరు ఎయిర్‌పోర్టుల ఆపరేషన్ జరుగుతున్నాయి.. ఇంకొక్కటి విశాఖపట్నం ఎయిర్ పోర్టు నడుస్తోంది. విశాఖపట్నంలో రానున్న ఆగస్టు కల్లా మరో ఎయిర్ పోర్టు ఆపరేషన్‌కు వస్తుంది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ప్యాసింజర్ ట్రాఫిక్ పెరిగింది’ అని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

## డయేరియా వ్యాప్తి నివారణకు చర్యలు

-మొదటిపేజీ తరువాయి

ఆప్రాంతాలను పూర్తిగా కంటైన్మెంట్ చేసి వివిధ ఫుడ్ స్టాల్స్ ను పూర్తిగా నిలిపివేయడంతో పాటు మంచినీటి పైపు లైన్ల లీకేజీలను పూర్తిగా నియంత్రాంచాలని చెప్పారు. ఇటీవల విజయవాడ, గుంటూరు నగరాల్లో డయేరియా వ్యాప్తి చెంది స్థానికులు ఇబ్బందులు ఎదుర్కొన్నారని అలాంటి సమయాల్లో అధికార యంత్రాంగం తక్షణం స్పందించి వైద్య శిబిరాలను ఏర్పాటు చేయడంతోపాటు ఫుడ్ స్టాల్స్ ను పూర్తిగా మూసివేయించా లని ఆదేశించారు.మంచినీటి పైపులైన్లు లీకేజీలు లేకుండా ఎప్పటి కప్పుడు తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.అదే విధంగా అన్ని చేతి పంపులను,బోర్ వెల్స్ ను ఎప్పటికప్పుడు తనిఖీ చేయడంతో పాటు నీటి నాణ్యత పరీక్షలు కూడా చేయించాలని చెప్పారు. ఏగ్రామం లేదా వార్డులో ఎక్కడైనా డయేరియా లేదా జిఇ కేసులు వస్తే వెంటనే తక్షణ చర్యలు తీసుకుని ఆయా ప్రాంతాలను పూర్తిగా కంటైన్మెంట్ చేసి తదుపరి చర్యలు తీసుకోవాలని సిఎస్ విజయానంద్ కలక్టర్లకు స్పష్టం చేశారు. డ్రైన్ల వెంబడి ఉండే మంచినీటి పైపులైన్లు లీకేజీలు లేకుండా నిరంతరం పర్యవేక్షణ చేయాలని సిఎస్ విజయా నంద్ అధికారులను ఆదేశించారు. ఈవిషయంలో మున్సిపల్, పంచాయితీ రాజ్ శాఖల అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.ఎక్కడైనా అధికారుల పర్యవేక్షణ లోపం లేదా నిర్లక్ష్యం కారణంగా డయేరియా లేదా జిఇ కేసులు ప్రబలితే ఎంతమాత్రం సహించేదని ప్రభుత్వం సీరియస్ గా తీసుకుని బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని సిఎస్ విజయానంద్ స్పష్టం చేశారు. గోదావరి,కృష్ణా నదులకు వరద ప్రవాహం పెరుగుతున్నందున ఆయా నదుల పరివాహక ప్రాంతాల జిల్లా కలక్టర్లు పూర్తి అప్రమత్తంగా ఉండి ఎప్పటి కప్పుడు ప్రజలను అప్రమత్తం చేయాలని సిఎస్ విజయా నంద్ ఆదేశించారు. రానున్న మూడు రోజులు వర్షాలు, భారీ వర్షాలు పడే అవకాశాలు ఉన్నందున తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కలక్టర్లను ఆదేశించారు. అంతకు ముందు రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ ఎండి, ఆర్టీజిఎస్ సిఇఓ, ఐఅండ్పిఆర్ డైరెక్టర్ ప్రఖర్ జైన్ వివిధ నదుల్లో ప్రస్తుతం వరదనీటి ప్రవాహం, వివిధ రిజర్వాయర్లతో నీటి ప్రవాహం,రానున్న రెండు మూడు రోజులకు సంబంధించిన వాతావరణ ముందస్తు సమాచారం తదితర వివరాలను సిఎస్ కు వివరించారు.

## ఎస్కేయూ అక్రమాలపై విచారణకు కమిటీ

-మొదటిపేజీ తరువాయి



ప్రశ్నోత్తరాల సమయంలో శాసనసభ్యులు ఎంఎస్ రాజు, పల్లె సింధూర రెడ్డి అడిగిన ప్రశ్నకు మంత్రి లోకేశ్ సమాధానమిస్తూ... పారదర్శకంగా విశ్వవిద్యాలయాలు నడిపించాలనే లక్ష్యంతో ప్రజాప్రభుత్వం ఉందని తెలిపారు. గురువారం ఆంధ్రా యూనివర్సిటీలో ఒక విద్యార్థి ఫిట్స్‌తో చనిపోయారని.. దీనిపై కొన్ని విద్యార్థి సంఘాలు ఆందోళన చేయడం సరికాదన్నారు. ప్రభుత్వపరంగా ఎలాంటి తప్పు లేకపోయినా రాజకీయాలు చేయడం సరికాదని చెప్పారు. రాజకీయాలకు అతీతంగా పారదర్శకంగా యూనివర్సిటీ వీసీలను నియమిస్తున్నట్లు తెలిపారు. ఆంధ్రా యూనివర్సిటీని టాప్ -100 వర్సిటీల్లో ఒకటిగా తీర్చిదిద్దే బాధ్యతను ముఖ్యమంత్రి తనకు అప్పగించారని పేర్కొన్నారు. కొంతమంది వారి స్వార్థం కోసం కావాలని విశ్వవిద్యాలయాల్లో గొడవలు సృష్టించడం బాధాకరమన్నారు.

**పాలిటెక్నిక్ కళాశాలలకు నూతన భవనాల నిర్మాణానికి చర్యలు**

రాష్ట్రంలో భవనాలు లేని పాలిటెక్నిక్ కళాశాలలకు నూతన భవనాల నిర్మాణానికి చర్యలు తీసుకున్నట్లు మంత్రి నారా లోకేశ్ శాసనసభలో తెలిపారు. కూటమి ప్రభుత్వం వచ్చాక రెండు కళాశాలల భవన నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయని చెప్పారు. చోడవరం, పొన్నూరు, బేతంచర్ల, మైదుకూరు, గుంతకల్లు కాలేజీలకు భూములు కేటాయించామని.. మచిలీపట్నం, కేఆర్ పురం, అనపర్తిలో త్వరలో కేటాయిస్తామని వివరించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, ఎంపీ లాడ్స్, సీఎస్ఆర్ నిధులను అనుసంధానించి సొంత భవనాల నిర్మాణం పూర్తి చేస్తామని తెలిపారు. పాలిటెక్నిక్‌లలో అడ్మిషన్లు 70శాతంగా ఉన్నాయన్నారు. కన్వెన్షనల్ కోర్సులకు ఎవరూ రావడం లేదని.. వాటిని రీడిజైన్ చేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.

## తీవ్ర అల్పపీడనం.. భారీ వర్షాలు

-మొదటిపేజీ తరువాయి

సముద్రంలో వేటకు వెళ్లకుండా ఉండాలని స్పష్టం చేశారు. వర్షాకాలంలో ప్రజలు జాగ్రత్తగా ఉండాలని, పొంగిపొర్లే కాలువలు, రహదారులు దాటే ప్రయత్నాలు చేయరాదని, ఈదురుగాలులు వీచే సమయంలో చెట్లు, లేదా శిథిల భవనాల వద్ద నిలబడరాదని హెచ్చరించారు. ప్రజలు ప్రభుత్వ సూచనలు పాటించి, అత్యవసర పరిస్థితుల్లో స్థానిక అధికారులను లేదా కంట్రోల్ రూమ్‌ను సంప్రదించాలని అన్నారు.

# తంబళ్లపల్లి నియోజకవర్గం సమగ్ర అభివృద్ధికి అన్ని శాఖల అధికారులు మరియు సిబ్బంది నిబద్ధతతో పనిచేయాలి






జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్

**తంబళ్లపల్లి, సెప్టెంబర్ 26 ప్రజా జ్యోతి జిల్లా రిపోర్టర్ రాణా ప్రతాప్** తంబళ్లపల్లి నియోజకవర్గం సమగ్ర అభివృద్ధికి అన్ని శాఖల అధికారులు మరియు సిబ్బంది నిబద్ధతతో పని చేయాలని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ ఆదేశించారు.శుక్రవారం సాయంత్రం మండల అభివృద్ధి అధికారి కార్యాలయంలోని మీటింగ్ హాల్లో తంబళ్లపల్లి అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించిన ఎమ్మార్వోలు ఎంపీడీవోలు వివిధ శాఖల మండల స్థాయి సిబ్బంది తదితరులతో రెవెన్యూ, వ్యవసాయం ఉద్యానవనం, గ్రామీణ నీటి సరఫరా, రోడ్లు భవనాలు, విద్య శాఖ, ఐసిడిఎస్, వైద్య ఆరోగ్యశాఖ,విద్యుత్ శాఖ తదితర అంశాలపై జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ తంబళ్లపల్లి నియోజకవర్గ స్థాయి సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు.సమావేశాన్ని ప్రారంభించిన మదనపల్లి సబ్ కలెక్టర్ చల్లా కళ్యాణి మరియు నియోజకవర్గ ప్రత్యేక అధికారి అమర్నాథ్ రెడ్డి తంబళ్లపల్లి నియోజకవర్గానికి సంబంధించిన వివిధ అంశాలను జిల్లా కలెక్టర్ కు వివరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని నియోజకవర్గాల, మండల స్థాయిలో తాగునీరు, సాగునీరు, ఎరువులు, ఆరోగ్య సంబంధిత సమస్యలు తదితర అంశాలపై అధికారులు చురుకైన సమన్వయంతో పనిచేయాలని తెలిపారు.ప్రతి శనివారం సాయంత్రం లోపు అధికారులు తమ తమ నియోజకవర్గ స్థాయి సమస్యలపై వివరమైన నోట్స్ సిద్ధం చేసి, నియోజకవర్గ స్పెషల్ ఆఫీసర్లకు పంపడం తప్పనిసరిగా మీ పనులలో భాగం చేసుకోవాలని తెలిపారు. ఈ నోట్స్ లో షార్ట్ టర్మ్ టాస్క్,మీడియం టర్మ్ టాస్క్, లాంగ్ టర్మ్ టాస్క్ లను స్పష్టంగా విభజించి నివేదికలను ఇవ్వాలని తెలిపారు. సమస్యలు ఉత్పన్నమైన తరువాత స్పందించడం కాకుండా, ముందస్తు ప్రణాళికలతో సమస్యలు రాకముందే పరిష్కరించే దిశగా అధికారులు ప్రొయాక్టివ్ గా వ్యవహరించాలని ఆదేశించారు. అదేవిధంగా రాబోయే రబీ సీజన్‌కు అవసరమైన ఎరువులు, విత్తనాల ప్రణాళికలు ముందుగానే సిద్ధం చేయాలని, తద్వారా రైతులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని అధికారులకు ఆదేశించారు .నియోజకవర్గ స్థాయిలో అధికారులు సమన్వయం తో పనులు చేయాలని తెలిపారు.జిల్లాలో తాగునీటి సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అన్ని మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు, గ్రామ పంచాయతీ కార్యదర్శులు, గ్రామీణ నీటి సరఫరా శాఖ అధికారులను ఆదేశించారు.ప్రతి పంచాయతీ కార్యదర్శి, ఎంపీడీవోలు తరచుగా తాగునీటి వనరుల తనిఖీ చేయాలి. ఎస్ఓపి ప్రకారం క్లోరినేషన్, శుభ్రపరిచే చర్యలు తప్పనిసరిగా చేయాలి. ప్రతి సారి ఫోటోలు, టైమ్ స్టాంప్‌తో రికార్డులు ఉండాలని ఆదేశించారు.పైప్‌లైన్ ఎక్కడా డ్రైనేజీ లైన్‌తో కలిసిపోకూడదని, అలాంటి చోటు ఎక్కడైనా కనిపిస్తే వాటిని వెంటనే మరమ్మత్తులు చేసిన తర్వాత తాగునీటిని అందించాలని, అలాంటి పరిస్థితి ఏర్పడినప్పుడు ప్రజలకు ట్యాంకులు ద్వారా అందించాలని ఎక్కడ నీటి కొరత లేకుండా చూడాలని,ట్యాంకుల శుభ్రపరిచే పనులు రెగ్యులర్‌గా చేయాలి.పైప్‌లైన్‌లు ఎక్కడా డ్రైనేజీ పక్కన లేకుండా తాగునీరు కలుషితం కాకుండా క్లోరినేషన్ సక్రమంగా జరుగుతోంది అని నిర్ధారించు కోవాలని, త్రాగునీటి పరీక్షలు తరచుగా నిర్వహించే విధంగా చూడాలని అధికారులకు సూచించారు. ఈ విషయంలో ఎలాంటి అలసత్వం ప్రదర్శించిన సంబంధిత మున్సిపల్ కమిషనర్, ఎంపీడీవో గ్రామీణ నీటి సరఫరా శాఖ అధికారులు పంచాయతీ కార్యదర్శి లు బాధ్యత వహించాలన్నారు. ట్రాన్స్ఫార్మర్లు డ్రైనేజీ పక్కన కానీ, సాగునీరు త్రాగునీరు ప్రవహించే చోట కానీ, చిన్నపిల్లలకు ప్రజలకు అందుబాటులో ఉండి వాటి వల్ల ప్రమాదం ఏర్పడే అవకాశాలను ముందుగానే ఏపీ ఎస్పీడీసీఎల్ అధికారులు గుర్తించి వాటిని ఎత్తును పెంచే విధంగా కానీ, కంచ నిర్మాణం చేసే విధంగా చూడాలని ప్రజలకు ఎలాంటి ప్రమాదం జరగకుండా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు .గ్రామీణ నీటి సరఫరాపై సమీక్షిస్తూ ప్రస్తుతం చేపడుతున్న వాటర్ గ్రిడ్ ప్రాజెక్టుపై వివిధ వివరాలు అడిగి తెలుసుకున్నారు. విద్యుత్ శాఖపై సమీక్షిస్తూ ప్రధానమంత్రి కుసుం మరియు ప్రధానమంత్రి సూర్య ఘర్ పథకాలపై వివిధ అంశాలను అడిగి తెలుసుకున్నారు. చెత్త సేకరణ పై దృష్టి సారించాలని ఐ వి ఆర్ ఎస్ కాల్స్ నందు పురోగతి సాధించాలని మండలాల ఎంపీడీవోలను ఆదేశించారు.ఈ సమావేశంలో మదనపల్లి సబ్ కలెక్టర్ చల్లా కళ్యాణి, తంబళ్లపల్లి నియోజకవర్గం మండలాల ఎమ్మార్వోలు, ఎంపీడీవోలు, బి కొత్తకోట మున్సిపల్ కమిషనర్, మండల ప్రత్యేక అధికారులు, మండల అధికారులు వివిధ శాఖల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# నెగ్గిన రేవంత్ పంతం.. నవీన్ జూబ్లీహిల్స్ టికెట్!




**హైదరాబాద్ :** జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ అనారోగ్యంతో కన్నుమూయడంతో.. ఆ నియోజకవర్గంలో ఉపఎన్నిక అనివార్యమైంది. స్థానిక ఎన్నికల కంటే ముందే అక్కడే ఉప ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వం భావిస్తోంది. అందువల్లే వేగంగా అడుగులు వేస్తోంది. జూబ్లీహిల్స్ లో భారత రాష్ట్ర సమితి తరఫునుంచి మాగంటి గోపీనాథ్ భార్య మాగంటి సునీత పోటీలో ఉన్నారు. సహజంగా ఇక్కడ పోటీ కాంగ్రెస్, గులాబీ పార్టీ మధ్య ఉందని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. దానికి తగ్గట్టుగానే అక్కడ ఈ రెండు పార్టీల అభ్యర్థులే జోరు చూపిస్తున్నారు.గులాబీ పార్టీ అభ్యర్థి ఖరారు కాగా.. కాంగ్రెస్ పార్టీ నుంచి ఎవరు అనే ఉత్కంఠ ఇప్పటివరకు కొనసాగింది. అయితే ఈ నియోజకవర్గం నుంచి పోటీ చేయాలని అనేకమంది ఆశావహులు రంగంలో ఉన్నారు. క్రికెటర్ అజారుద్దీన్, ఇంకా కొంతమంది తమ తమ ప్రయత్నాలు చేశారు. అదే అజరుద్దీన్ ను తెలివిగా ముఖ్యమంత్రి తప్పించారు. ఆయనకు ఎమ్మెల్సీ పదవి ఇచ్చి పోటీ నుంచి లేకుండా చేశారు. ఇక మిగతా వారిపై కూడా అదే స్థాయిలో రేవంత్ తన స్టైల్ రాజకీయం ప్రదర్శించారు. దీంతో రేవంత్ కు తిరుగులేకుండా పోయిందిప్రస్తుతం అందుతున్న సమాచారం ప్రకారం జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ తరఫునుంచి నవీన్ యాదవ్ కు టికెట్ లభించినట్టు తెలుస్తోంది. అధికారికంగా మరికొద్ది క్షణాల్లోనే ప్రకటిస్తారని సమాచారం. నవీన్ యాదవ్ గతంలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఇదే నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ తరపున పోటీ చేశారు. స్థానికంగా ఈయనకు మంచి పేరు ఉంది. పైగా విద్యాధికుడు. రేవంత్ రెడ్డికి అత్యంత సన్నిహితుడు కావడం.. కలిసి వస్తాయని తెలుస్తోంది. దీనికి తోడు కవిత కూడా తన తరపున అభ్యర్థిని పోటీలో ఉంచుతారని ప్రచారం జరుగుతోంది. ఏది ఏమైనప్పటికీ జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ పరిపాలనకు రెఫరెండం అని గులాబీ పార్టీ నాయకులు అంటున్నారు. మరోవైపు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత కంటోన్మెంట్ నియోజకవర్గానికి ఎన్నిక జరిగింది. ఆ ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించింది. ఇక పార్లమెంట్ ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ పార్టీ మెజారిటీ స్థానాలను సాధించడం విశేషం.

# ఈడీ చేతికి సృష్టి కేసు

**హైదరాబాద్ :** ఆ మధ్య తెలంగాణలో అక్రమ సరోగసి.. చిన్నపిల్లల అమ్మకం.. చిన్నారుల అక్రమ రవాణా వంటి అభియోగాలతో.. హైదరాబాద్ కేంద్రంగా కార్యకలాపాలు సాగించే సృష్టి ఫెర్టిలిటీ సెంటర్ వార్తల్లో నిలిచిన విషయం తెలిసిందే. ఈ టెస్ట్ ట్యూబ్ బేబీ సెంటర్ కు సంబంధించి ఇప్పుడు మరొక విషయం వెలుగులోకి వచ్చింది. అది కాస్త ఏకంగా కేంద్ర దర్యాప్తు సంస్థ అధికారులకే దిమ్మతిరిగేలా చేస్తోంది.అక్రమ సరోగసి, చిన్నపిల్లల అక్రమ రవాణా, చిన్నారుల అమ్మకం వంటి అభియోగాలతో సృష్టి టెస్ట్ ట్యూబ్ సెంటర్ పై రకరకాల కేసులు నమోదైన విషయం తెలిసిందే. అయితే ఈ వ్యవహారంలోకి కేంద్ర దర్యాప్తు సంస్థ ఎన్ ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్ రంగంలోకి దిగింది. దర్యాప్తు బదులు పెట్టింది పోలీసులు నమోదు చేసిన ఎఫ్ఐఆర్ ఆధారంగా కీలక విషయాలను బయటపెట్టింది.. సరోగసీ పేరుతో పిల్లల ట్రాఫికింగ్‌కు పాల్పడిన సృష్టి ఫెర్టిలిటీ సెంటర్ అక్రమాల వ్యవహారంలోకి ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) రంగప్రవేశం చేసింది. సృష్టి ఫెర్టిలిటీ సెంటర్ మోసాలు వెలుగులోకి వచ్చిన తర్వాత.. నమోదైన ఎఫ్ఐఆర్‌ల ఆధారంగా ఈడీ అధికారులు కూడా ఈసీఐఆర్‌ను నమోదుచేశారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లోని తొమ్మిది చోట్ల ఈడీ అధికారులు గురువారం సోదాలు చేపట్టారు. మనీలాండరింగ్ కోణంలో చేపట్టిన ఈ సోదాలు తెలంగాణలోని హైదరాబాద్, ఏపీలోని విజయవాడ, విశాఖపట్టణంలో గల తొమ్మిది సృష్టి ఫెర్టిలిటీ సెంటర్లు, పలువురు వైద్యుల ఇండ్లలో కొనసాగాయి.సంతానం లేని దంపతుల నుంచి సరోగసీ పేరుతో డాక్టర్ నమ్రత భారీగా నగదు వసూలుచేసినట్టు సిట్ విచారణలో వెల్లడైంది. అబార్షన్ కోసం దవాఖానకు వచ్చే గర్భిణీలకు నగదు ఆశ చూపి ప్రసవం తర్వాత వారి పిల్లలను డాక్టర్ నమ్రత కొనుగోలు చేసేవారని విచారణలో తేలింది. అనంతరం సరోగసీ ద్వారా పుట్టిన బిడ్డగా పిల్లలు లేని దంపతులను నమ్మించి పెద్ద ఎత్తున నగదు వసూలు చేశారని తేల్చారు. నాలుగేండ్లలో దాదాపు రూ.500 కోట్ల వరకు లావాదేవీలు జరిపినట్టు సిట్ అధికారులు గతంలోనే గుర్తించారు. సికింద్రాబాద్‌తోపాటు విశాఖపట్టణంలో ఫెర్టిలిటీ సెంటర్ల ద్వారా ఈ దందా కొనసాగించారనే ఆరోపణపై విచారణ చేస్తున్నారు. సరోగసి పేరుమీద పిల్లల అక్రమ రవాణా.. మనీ లాండరింగ్ కు పాల్పడినట్టు కేంద్ర దర్యాప్తు సంస్థ గుర్తించింది. గడిచిన నాలుగు సంవత్సరాల కాలంలో వేగంగా 500 కోట్ల లావాదేవీలను ఈ సంస్థ జరిపినట్టు గుర్తించింది.

## మేర సుబ్బరాయుడు మృతదేహాన్ని సందర్శించిన సింగల్ విండో ప్రెసిడెంట్ గాలివీటి సురేంద్రా రెడ్డి గారు



**రామాపురం, సెప్టెంబర్ 26 ప్రజా జ్యోతి** రామాపురం మండలం సింగల్ విండో ప్రెసిడెంట్ గాలివీటి సురేంద్రా రెడ్డి గారు మరియు నాగిరెడ్డి దేవదర్శన్ రెడ్డి యూనిట్ ఇంచార్జ్ నెరుసుపల్లి సహదేవరెడ్డి గారు శుక్రవారం రామాపురం మండలం, చిట్లూరు గ్రామంలో చెనిక్కాయ వాండ్లపల్లి గత కొద్ది నెలలుగా అనారోగ్యంతో మృతి చెందారు మృతదేహాన్ని సందర్శించి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులను ఓదార్చారు.

## బస్సులు, ఆటోలలో ప్రయాణికుల మధ్య చోరీలపై అన్నవరం పోలీస్ అవగాహన కార్యక్రమం




**అన్నవరం సెప్టెంబర్ 26 ప్రజా జ్యోతి రిపోర్టర్ బి ఎస్ వి ప్రసాద్** కాకినాడ జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్ ఐపీఎస్ ఆదేశాల మేరకు, పెద్దాపురం సబ్ డివిజనల్ పోలీస్ ఆఫీసర్ డి. శ్రీహరి రాజు నేతృత్వంలో ప్రత్తిపాడు సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీ బి. సూర్యప్పారావు మరియు అన్నవరం ఎస్సై జి. శ్రీహరి బాబు బస్సులు, ఆటోలు వంటి ప్రజాసంబంధ మార్గాల్లో ప్రయాణించే సమయంలో జరిగే చోరీల గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. క్రమంలో, సాధారణ ప్రయాణికులుగా మెల్లగా మారి విలువైన వస్తువులు దొంగిలించుకునే నేరస్తుల ఫోటోలతో ఫ్లెక్సీలు ఏర్పాటు చేసి, ఆ వ్యక్తులను గుర్తించడానికి మరియు ఇలాంటివి జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని వివరించారు. ప్రజలకు, పై ఫోటోల్లో చూపబడిన వ్యక్తులు అనుమానాస్పదంగా ఉంటే లేదా దొంగతనంలో పాల్గొంటున్నట్లు కనిపిస్తే, వెంటనే డయల్ 112 లేదా అన్నవరం పోలీస్ స్టేషన్ కు సమాచారం ఇవ్వాలని సూచించారు.

## స్థానిక ఎన్నికలు సమర్థవంతంగా నిర్వహించాలి జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

**కరీంనగర్ :** ప్రిసైడింగ్ అధికారులు అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులకు శిక్షణనిబంధనలు పాటిస్తూ స్థానిక సంస్థల ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించాలని కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో స్థానిక సంస్థల ఎన్నికల ప్రిసైడింగ్ అధికారులు, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ శిక్షణ కు హాజరైన కలెక్టర్ మాట్లాడుతూ. ఎన్నికల నిర్వహణ ప్రక్రియలో ప్రిసైడింగ్ అధికారులు, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారుల పాత్ర కీలకమన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు వచ్చినా సిద్ధంగా ఉండాలని అన్నారు. అన్ని అంశాలపై అవగాహన పెంచుకొని అధికారులు, సిబ్బంది సమన్వయంతో ముందుకు సాగాలని సూచించారు. ఎన్నికల నిర్వహణలో ఏవైనా అనుమానాలు, ఇబ్బందులు ఉంటే ఉన్నత అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఓటర్లకు ఇబ్బంది రాకుండాపోలింగ్ కేంద్రాల వద్ద సరిపడా స్ట్రాంగ్ రూములు, బ్యాలెట్ బాక్సులు, తాగునీరు, మరుగుదొడ్లు, వీల్ చైర్లు తదితర సౌకర్యాలతో పాటు ఎన్నికల నిర్వహణకు అవసరమైన సామగ్రి ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఎన్నికల వేళ పొరపాట్లకు తావివ్వకుండా ప్రతిక్షణం అప్రమత్తంగా ఉంటూ పారదర్శకంగా వ్యవహరించాలని పేర్కొన్నారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే మాట్లాడుతూ. హ్యాండ్ బుక్ లో ఉన్న నిబంధనలు తప్పనిసరిగా పాటించాలన్నారు. సందేహాలు నివృత్తి చేసుకొని ఎన్నికల ప్రక్రియ సజావుగా సాగేలా కృషి చేయాలన్నారు. చెక్ లిస్ట్ తయారు చేసుకుని నిబద్ధతతో పనిచేయాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో జడ్పీ డిప్యూటీ సీఈవో, మాస్టర్ ట్రైనర్లు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పలు శుభకార్యాలకు హాజరైన ఎమ్మెల్యే

**వనపర్తి :** వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి గురువారం పలు శుభకార్యాలకు హాజరయ్యారు.ఐదు మంది యువకులు కలిసి వనపర్తి పట్టణంలోని టీచర్స్ కాలనీ మెయిన్ రోడ్డు పై ఏర్పాటు చేసుకున్న స్కూటీల విక్రయ షోరూంను ఎమ్మెల్యే ప్రారంభించారు.ఉన్నత చదువులు చదివి ప్రభుత్వ ఉద్యోగాల కోసం ప్రయత్నం చేస్తూనే ఇలాంటి స్వయం ఉపాధి అవకాశాలను అందుపుచ్చుకున్న యువకులను ఎమ్మెల్యే అభినందించారు. సమిష్టిగా ఏర్పాటు చేసుకున్న ఈ షోరూం వలన ఈ యువకుల భవిష్యత్తు బాగుంటుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు.అనంతరం పట్టణంలోని ఓ: గార్డెన్ లో పెద్దమందడి మండలానికి చెందిన మహమ్మద్ అలీ కుమారుడి వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.అనంతరం చిట్యాలలో గల ఓ ఫంక్షన్ హాల్లో నిర్వహించిన రేవల్లి మండల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పర్వతాలు మనమడి డోలారోహణ కార్యక్రమాన్ని హాజరైన ఎమ్మెల్యే చిన్నారిని మౌనిక, అనూప్ కుమార్ లను ఆశీర్వదించారు.కార్యక్రమంలో వనపర్తి వ్యవసాయ మార్కెట్ యార్డ్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రామగుండం కమిషనరేట్‌లో ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు.

**మహిళా చైతన్యానికి, ఆత్మగౌరవానికి చాకలి ఐలమ్మ ఒక ప్రతీక :**

**పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా**

**గోదావరిఖని:** తెలంగాణ వీర వనిత తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు రామగుండం పోలీస్ కమిషనరేట్ కార్యాలయములో ఈరోజు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భముగా రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా అధికారులు, సిబ్బంది పోలీస్ కమిషనరేట్ కార్యాలయం భవనం వద్ద ఏర్పాటు చేసిన చిత్రపటాలకు పూలమాలలు వేసి, నివాళులు అర్పించారు. ఈసందర్భంగా సీపీ మాట్లాడుతూ....పెత్తందార్ల దురాగతాలను, ఆనాటి నిరంకుశ రజాకార్లకు, దేశ్ ముఖ్ లకు వ్యతిరేఖంగా మొక్కవోని ధైర్యంతో ఐలమ్మ ఎదిరించిన తీరు అందరికీ ఆదర్శమని ఐలమ్మ పోరాటాలను కొనియాడారు. ఆమె చేసిన పోరాట ఉద్యమమే తెలంగాణ సాయుధ పోరాటానికి స్ఫూర్తి అని అన్నారు. మహిళా చైతన్యానికి, ఆత్మగౌరవానికి ప్రతిక అని మహిళలందరూ ఆమెను ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో అడిషనల్ డీసీపీ అడ్మిన్ శ్రీనివాస్, ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాస్ , ఏ ఓ శ్రీనివాస్, ఇన్స్పెక్టర్ లు భీమేష్, ఆర్ఐ లు దామోదర్, శ్రీనివాస్, వామన మూర్తి, సీపీఓ సిబ్బంది, వివిధ వింగ్స్ సిబ్బంది, ఏఆర్ సిబ్బంది పాల్గొన్నారు.

# రాయచోటి ఎన్.జి.ఓ కాలనీలో వైభవంగా మహాలక్ష్మి అమ్మవారి దసరా ఉత్సవాలు





**రాయచోటి సెప్టెంబర్ 26 (ప్రజా జ్యోతి జిల్లా రిపోర్టర్ రాణా ప్రతాప్)** రాయచోటి పట్టణంలోని ఎన్.జి.ఓ కాలనీలో వెలసిన మహాలక్ష్మి అమ్మవారి దేవాలయంలో ప్రతీ ఏటా దసరా పర్వదినాల్లో ఉత్సవాలు ఘనంగా నిర్వహించే సాంప్రదాయం కొనసాగుతోంది. ఆ ఆధ్యాత్మిక పరంపరలో భాగంగా ఈ సంవత్సరం కూడా దసరా ఉత్సవాలను ఆలయ పెద్దలు, భక్తజనులు, స్థానికులు ఎంతో ఉత్సాహం, భక్తిశ్రద్ధలతో జరుపుతున్నట్టు దేవాలయ పెద్దలు జయ చంద్రారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఈరోజు అమ్మవారిని అన్నపూర్ణ అమ్మవారి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చే విధంగా అందంగా అలంకరించారు. ఉదయం గంటలకొద్దీ ఆలయంలో వేదమంత్రాల నడుమ అభిషేకం, అర్చన, ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. ఈ పూజా కార్యక్రమాలకు ఉభయదారులుగా మాదిరెడ్డి సుధాకర్ రెడ్డి, ధర్మపత్ని శ్రీకళ దంపతులు పాల్గొని భక్తిశ్రద్ధలతో అమ్మవారిని సేవించారు.సాయంత్రం అమ్మవారి పల్లకి ఊరేగింపును దీపాలంకరణల మధ్య నిర్వహించారు. ఊరేగింపులో భక్తులు బజనలు చేస్తూ, అమ్మ వారి స్మరణతో పాల్గొని భక్తి ప్రపత్తిని చాటారు. ప్రతి రోజు సాయంత్రం భజన కార్యక్రమాలు కొనసాగుతున్నాయని నిర్వాహకులు తెలిపారు.దసరా పర్వదినాల్లో అమ్మవారిని భక్తులు వివిధ అలంకారాల్లో దర్శించుకోగలరని, ఆలయ ప్రాంగణంలో ప్రతి రోజు విశేష పూజలు నిర్వహించబడతాయని, ఈ ఆధ్యాత్మిక వేడుకల్లో భక్తులందరూ పాల్గొని అమ్మవారి దివ్య ఆశీర్వాదాలు పొందాలని నిర్వాహకులు కోరారు.దసరా సందర్భంగా అమ్మవారి దర్శనం పొందిన భక్తుల జీవితాల్లో సుఖసంపదలు, ఐశ్వర్యం, ఆరోగ్యం కలుగుతాయని విశ్వాసం. ఈ కారణంగానే దసరా రోజుల్లో భక్తులు ఎన్.జి.ఓ కాలనీ మహాలక్ష్మి అమ్మవారి ఆలయానికి విశేషంగా తరలివస్తున్నారు.

# అడవి బిడ్డలకి అన్నీ కష్టాలే





**కుక్కునూరు,ప్రజా జ్యోతి, సెప్టెంబర్ 26 :**దశాబ్ద కాలంగా చీకట్లో మగ్గుతున్న వలస గిరిజన బిడ్డలు.మా బ్రతుకుల్లో వెలుగులు నింపండి అంటూ వేడుకుంటున్నారు వలస గిరిజనులు.అడవి బిడ్డలను అన్నీ విధాలుగా ఆదుకుంటామని అభివృద్ధి పథంలోకి తీసుకువస్తామని చెప్పిన ప్రజా ప్రతినిధులు ఓట్ల సమయంలో ప్రతీసారి చెప్పే ఊక పదాల మాటలు నీట మూటలయ్యాయని,అనాదిగా ఆడవినే నమ్ముకొని జీవిస్తున్న అడవి బిడ్డలకు అడుగడుగునా కష్టాలే ఎదురువతున్నాయని వారి మాటల్లోనే తెలుస్తుంది. కుక్కునూరు మండలంలోని పెదరావిగూడెం పంచాయతీలో నివసిస్తున్న బండారిగూడెం,చీపురుగూడెం, గిరిజన గ్రామాల్లో గిరిజనులు నివసిస్తున్నారు.గిరిజనులను అన్ని విధాలా ఆదుకునేందుకు ఐటీడీఏ ను ఏర్పాటు చేసినా ప్రభుత్వ అధికారుల నిర్లక్ష్యమో పాలకుల అలసత్వమో కానీ మా బ్రతుకులు మాత్రం బాగుపడడంలేదని బాధను వ్యక్తం చేస్తున్నారు.పేరుకే అడవి బిడ్డలు ఏ విధమైన అభివృద్ధికి తోడ్పాటు లేని అధికార యంత్రాంగం.దశాబ్ద కాలంగా విద్యుత్ లేక చీకట్లోనే బ్రతుకు బండి లాగిస్తున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చీకటి పడితే పాములకు అడవి,విష జీవులతో జీవిత చెలగాటం తప్పడంలేదని అంటున్నారు.చినుకు పడితే కాళ్లు కదలని దారిలో,చీకటి పడితే ఎటూ వెళ్లలేని పరిస్థితి ఉందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఇకనైనా ప్రభుత్వం స్పందించి తగిన సౌకర్యాలు కల్పించాలని గిరిజనులు కోరుతున్నారు.

## భగత్ సింగ్ క్రికెట్ టోర్నమెంట్ జయప్రదం చేయండి



**బద్వేల్ సెప్టెంబర్ 26 (ప్రజా జ్యోతి న్యూస్)** స్వతంత్ర్య సమరయోధులు షాహిద్ భగత్ సింగ్ 119వ జయంతిని పురస్కరించుకొని డివైఎఫ్ఐ బద్వేల్ పట్టణ కమిటీ అధ్వర్యంలో బద్వేలులో ఈనెల 29 నుండి పట్టణ స్థాయి క్రికెట్ టోర్నమెంట్ జరుగుతున్నదని యువత పాల్గొని జయప్రదం చేయాలని డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ముడియం.చిన్ని తెలిపారు.శు క్రవారం నాడు బద్వేలులో యూటీఎఫ్ జిల్లా అధ్యకులు విజయ్ కుమార్ గారు ముఖ్య అతిథిగా హాజరై క్రికెట్ టోర్నమెంట్ కు సంబంధించిన కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా యూటీఎఫ్ జిల్లా అధ్యకులు విజయ్ కుమార్ మాట్లాడుతూ క్రికెట్ టోర్నమెంట్ ను యువత సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. క్రీడలు మానసిక ఉల్లాసానికి,క్రీడా స్ఫూర్తిని పెంచుకోవడానికి ఎంతగానో దోహదపడుతాయన్నారు. స్నేహపూర్వక మంచివాతావరణంలో టోర్నమెంటు జయప్రదం కావాలని డివైఎఫ్ఐ నాయకత్వానికి ఆయనశుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ముడియం చిన్ని మాట్లాడుతూ.....స్వాతంత్ర పోరాట అమరుల స్ఫూర్తితో క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం జరుగుతుందన్నారు. పోరాటాలే కాదని క్రీడా స్ఫూర్తిని పెంపొందించడానికి డివైఎఫ్ఐ క్రీడలు నిర్వహిస్తుందని అన్నారు. టోర్నమెంటు ఈనెల 29 నుండి బద్వేలు బిజీవేముల వీరారెడ్డి కాలేజీ గ్రౌండ్ లో ప్రారంభం అవుతుందని అన్నారు. ఈనెల 28 వరకు ఎంట్రీ ఫీజు 1000 రూపాయలు చెల్లించి టీం పేర్లు నమోదు చేసుకోవాలని గెలిచిన టీం కు మొదటి బహుమతి 15,116 అని రన్నరప్ కు 10,116 అన్నారు. సంప్రదించాల్సిన నెంబర్లు..9059414222, 7799506227, 8247236311, 9908931986, 7396810684, ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ బద్వేల్ పట్టణ అధ్యక్ష కార్యదర్శులు ఎస్కే మస్తాన్ షరీఫ్, ఎస్ కే ఆదిల్, అధ్యక్షులు ముడమాల ఓబుల్ రెడ్డి మహిళా కో కన్వీనర్ ఎస్ కే ఫాతిమా, పట్టణ నాయకులు యువరాజ్, ఎస్.కె ఖలీల్, నరసింహ, సునీల్, సుబ్రహ్మణ్యం, చరణ్ తదితరులు పాల్గొన్నారు.

## సిపిఎం రాజకీయ శిక్షణ తరగతులను జయప్రదం చేయండి




**బద్వేల్ సెప్టెంబర్ 26 (ప్రజా జ్యోతి న్యూస్)** సిపిఎం బద్వేల్ ప్రాంతీయ రాజకీయ శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జి.శివకుమార్ బద్వేల్ టౌన్ కార్యదర్శి శ్రీనివాసులు పార్టీ సభ్యులకు పిలుపునిచ్చారు. శుక్రవారం నాడు బద్వేల్ టౌన్ సుందరయ్య భవన్ నందు ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ బద్వేల్ నియోజక వర్గం అభివృద్ధికి ఆమడ దూరంలో ఉందని పాలకుల నిర్లక్ష్యం కారణంగ సమస్యలు అలాగే ఉన్నాయని వారు తెలిపారు, సిపియం గ ఇళ్ల స్థలాలు వ్యవసాయ భూములు, ఇంటి పట్టాలు, ఎన్ఓసి సర్టిఫికెట్లు, మున్సిపాలిటీ అభివృద్ధి,,నియోజకవర్గ అభివృద్ధి,బ్రహ్మ సాగర్ పిల్ల కాలువలు, త్రాగునీరు,డ్రైనేజి,పేదల కాలనీలో మౌలిక సదుపాయాలు ప్రజల సమస్యల మీద నిరంతరం పోరాటాలు నిర్వహిస్తున్నామని రాబోవు రోజుల్లో ఈ పోరాటాలను మరింత విస్తృతం చేయడానికి పార్టీ కార్యకర్తలను సైదాంతి కంగ సన్నద్ధం చేయడం కోసమే శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నామని వారు తెలిపారు, రెండు రోజులపాటు జరిగే ఈ క్లాసులకు సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ప్రభాకర్ రెడ్డి వి, వెంకటేశ్వర్లు రాష్ట్ర కమిటీ సభ్యులు,దడాల సుబ్బారావు జిల్లా కార్యదర్శి జి.చంద్రశేఖర్ హాజరుకానున్నారని ఈ రెండు రోజుల క్లాసులకు పార్టీ సభ్యులందరూ హాజరై బద్వేల్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భవనం నందు రాజకీయశిక్షణా తరగతులను జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు, ఈ సమావేశంలో సిపిఎం పట్టణ కమిటీ సభ్యులు సుబ్బరాయుడు పార్టీ సభ్యులు వెంకటేశ్వర్లు,రామయ్య పాల్గొన్నారు.

## గణపతి ఉత్సవాలలో భాగంగా నంగినేడి వారి వీధిలో భారీ అన్న సమరాధన



**పోలవరం ప్రజా జ్యోతి న్యూస్ సెప్టెంబర్ 26** పోలవరం మండలం నంగినెడి వారి వీధిలో గణపతి ఉత్సవాలలో భాగంగా శుక్రవారం అన్నసమారాధన ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జనసేన పోలవరం మండలం గణపతి ఆలయ కమిటీ పాల్గొని భక్తులకు అన్నప్రసాదం పంపిణీ చేశారు. గ్రామస్తులతో పాటు, పరిసర గ్రామాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.తొలుత స్వామివాకి నైవేద్యం సమర్పించి అన్నసమారాధన నిర్వహించారు.గణపతి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా సుమారు మూడు వేల మందికి భక్తులు పాల్గొని అన్నప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు, అలాగే గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## అంకేం ఇందిరా ప్రియదర్శినికి సత్కారం



**జి.కొండూరు:(సెప్టెంబర్ 26,ప్రజా జ్యోతి రిపోర్టర్ బి.నాగేశ్వరరావు):**ఎన్టీఆర్ జిల్లా మైలవరం నియోజవర్గం జి. కొండూరు గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు మైలవరం నియోజకవర్గ రైతు ప్రధాన కార్యదర్శి అంకేం సురేష్,సతీమణి ఇరిగేషన్ డెవెలప్మెంటల్ కార్పొరేషన్ డైరెక్టర్ గా అంకేం ఇందిరా ప్రియదర్శిని బాధ్యతలు స్వీకరించిన తరుణంలో.....శుక్రవారం జి.కొండూరు గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు బాధినేని సీతారామరాజు,పటాపంచుల నరసింహారావు,కందుల విశ్వకుమార్, పటాపంచుల లక్ష్మీనారాయణ, పజ్జూరు బుల్లి,కలిసి శాలువాతో సత్కరించి, అభినందించారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

## ఒక్కటిగా కదిలితేనే గంజాయి రహిత బాపట్ల సాధ్యం




**బాపట్ల సెప్టెంబర్ 26 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)**బాపట్ల జిల్లాను గంజాయి రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు అధికారులు సమన్వయంతో పని చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి. వినోద్ కుమార్ తెలిపారు. శుక్రవారం కలెక్టరేట్‌లో జరిగిన మాదకద్రవ్య నివారణ జిల్లా స్థాయి కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు.పాఠశాలలు, కళాశాలలో డ్రగ్స్ వద్దు బ్రో,అనే నినాదంతో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, సమస్యాత్మక ప్రదేశాలను గుర్తించి వాటిని తొలగించాలని చెప్పారు. రిహాబిటేషన్ సెంటర్ ఏర్పాటు దిశగా ప్రతిపాదన పంపాలని సూచించారు, అన్ని శాఖలు పోలీస్ శాఖతో సమన్వయం కలిగి పని చేయాలని తెలియజేశారు.డీఎస్పీ రామాంజనేయులు మాట్లాడుతూ, గంజాయి రవాణా, విక్రయాలపై 2022 నుంచి ఇప్పటివరకు 73 కేసులు నమోదు చేశామని తెలిపారు. ఒడిశా, అల్లూరి సీతారామరాజు జిల్లాల నుండి బాపట్లకు గంజాయి వస్తోందని, స్టువర్ట్‌పురం, చీరాల ప్రాంతాల్లో విక్రయాలు జరుగుతున్నాయని చెప్పారు. జిల్లాలో 14 యాంటీ గంజాయి టీంలు ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు.ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ విజయమ్మ, రవాణా శాఖ అధికారి పరంధామరెడ్డి, ఎక్సైజ్ అధికారి వెంకటేశ్వరరావు, బీసీ సంక్షేమ అధికారి రాజ్ దేబోరా, రెవెన్యూ విభాగ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మిగనూరు నుంచి పెద్ద సంఖ్యలో డీఎస్సీకి ఎంపికయ్యారు:

మంత్రి నారా లోకేష్



**ఎమ్మిగనూరు ప్రజా జ్యోతి న్యూస్ (సెప్టెంబర్ 26):** ఎమ్మిగనూరు నియోజకవర్గం నుంచి పెద్దసంఖ్యలో అభ్యర్థులు డీఎస్సీకి ఎంపికైనట్లు విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ అసెంబ్లీ వేదికగా తెలిపారు. ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వర్ రెడ్డితో సెల్ఫీలు తీసుకోవడానికి రెండు గంటల సమయం పట్టిందని తెలిపారు. సభా ఏర్పాట్లలో లోపాలు గుర్తించామని, పునరావృతం కాకుండా చూస్తామని చెప్పారు. ఇకపై ప్రతి సంవత్సరం డీఎస్సీ నిర్వహిస్తామని మంత్రి తెలిపారు.

# కాశినాయన మండలంలోని ప్రజల సమస్యలు పట్టించుకునే వారే లేరా






**బద్వేల్ సెప్టెంబర్ 26 (ప్రజా జ్యోతి న్యూస్)** కడప జిల్లా కాశినాయన మండలంలో ప్రధాన రహదారులు అధ్వాన్నంగా తయారయ్యాయి. రోడ్లు బాగుచేసేవారు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.జ్యోతి క్షేత్రం కు వెళ్లే ప్రధాన రహదారిలో ఓబుళాపురం-మిద్దెల వరకు ఎక్కడ చూసినా పెద్ద పెద్ద గోతులు ఏర్పడ్డాయి. అదేవిధంగా ఓబుళాపురం-వరికుంట్ల వరకు రోడ్డుకు ఇరువైపులా కంపచెట్లు బలపడి రోడ్డును పూర్తిగా కప్పివేసే విధంగా తయారయ్యాయి ఎదురుగా వచ్చే వాహనాలు కనపడక ఎప్పుడు ఎలాంటి ప్రమాదం జరుగుతుందో అని ప్రజలు బిక్కు బిక్కు మంటూ ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని ప్రయాణించాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఆ రహదారి వెంబడి పెద్ద పెద్ద వాహనాలు వచ్చినప్పుడు మోటారు సైకిల్, ఆటో లాంటి చిన్న చిన్న వాహనాలు ప్రక్కకు తొలిగే వీలులేక కంపచెట్ల లోపలికి దూసుకెళ్ళాల్సిన పరిస్థితి నెలకొంది. మండలంలోని రోడ్లను బాగుచెయ్యాల్సిన ఆర్‌బి అధికారులు రోడ్లు ఎలావున్నా,ప్రజలు ఏమైపోయిన సంబంధమే లేనట్టు వ్యవహరిస్తున్నారు.ఆర్‌బి అధికారులు ఉన్నారా అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.నెల రోజుల క్రితం ఈ సమస్యపై అనేక పత్రికల్లో అనేక సార్లు ప్రజల ఇబ్బందులపై స్పందించి పాత్రికేయులు రాస్తే ఒక్క అధికారి కానీ,ఒక్క నాయకుడు కానీ స్పందించిన పాపాన పోలేదు.ఇక ప్రజాపాలకులు ప్రజల చిన్న చిన్న సమస్యలను పరిష్కరిస్తూ టీవీల్లో, పేపర్లలో, వాట్సాప్ గ్రూపుల్లో పబ్లిసిటీ చేసుకుంటున్నారు తప్ప... నియోజక వర్గంలో ప్రజలు ఎలాంటి ఇబ్బందులు పడుతున్నారని నిజాయితీగా ప్రజల కష్టాలను,సమస్యలను తెలుసుకొని వాటిని వెంటనే పరిష్కరించే నాయకులు ఒక్కరు కూడా లేరే అని ప్రజలు మాట్లాడుకుంటున్నారు.

**ఆగిపోయిన లిఫ్ట్ ఇరిగేషన్ పనులను పూర్తి చేసి చెరువుల కు నీరందించాలి.**

మండలంలో బోర్లకు నీళ్లు రాక రైతులు వర్షాధార పంటలపై ఆధారపడాల్సిన పరిస్థితి వచ్చింది. వరుణ దేవుడన్న సకాలంలో వాన కురిపిస్తాడు అనుకుంటే రైతులకు ఎదురు చూపులు మిగులుతున్నాయి.మండలంలో బంగారం పండించే కొన్ని వందల ఎకరాలు భీడుభూములుగా ఉన్నాయి. గంగణపల్లె తెలుగు గంగ కాలువ వద్ద గత వైసీపీ ప్రభుత్వంలో లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా గంగణపల్లె, గొంటువారి పల్లె, వరికుంట్ల చెరువులకు నీళ్లు అందించాలని పనులు ప్రారంభించారు.గత కొన్ని నెలలుగా పూర్తి స్థాయికి వచ్చి పనులు ఆగిపోయాయి. వర్షాలు సరిగా కురవక,బోర్లకు నీళ్లు రాక,పండించిన పంటలకు గిట్టుబాటు ధర లేక రైతులు అష్టకష్టాలు పడుతున్నారు.దిక్కుతోచని స్థితిలో వ్యవసాయాన్ని వదిలేసి పట్టణాలకు వలసలు పెరుగుతున్నాయి. ఇప్పటికైనా అధికారులు, నాయకులు స్పందించి ఆగిపోయిన లిఫ్ట్ ఇరిగేషన్ పనులను పూర్తి చేసి, గంగణపల్లె, గొంటువారిపల్లె, వరికుంట్ల చెరువులకు నీళ్లు అందించి రైతుల కష్టాలను తీర్చాలని ప్రజలు కోరుకుంటున్నారు.అదేవిదంగా ఓబుళాపురం -వరికుంట్ల వరకు ఉన్న రోడ్ల దుస్థితిని గమనించి కనీసం పెద్ద పెద్ద గోతులనన్నా పూడ్చి,రోడ్డుకు ఇరువైపులా ఉన్న కంపచెట్లను తొలగించి ప్రజలకు ఎలాంటి ప్రమాదాలు జరగకుండా కాపాడాలని కాశీనాయన మండల ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

# నెల్లూరు నగరంలోని నారాయణ ఇంజినీరింగ్ కళాశాలలో జనవిజ్ఞాన వేదిక నెల్లూరు నగర కమిటీ ఆధ్వర్యంలో "డ్రగ్స్ రహిత సమాజం నిర్మిద్దాం"





**సెప్టెంబర్ 26 నెల్లూరు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి )** అనే అంశంపై అవగాహన కార్యక్రమం జనవిజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షులు . చలపతి అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బాలాజీ నగర్ . సాంబశివరావు మాట్లాడుతూ.. జనవిజ్ఞాన వేదిక సంస్థతో గత పది సంవత్సరాల క్రితమే నాకు మంచి సంబంధం ఉందని తెలిపారు. నేను మొట్టమొదటి సారి తోటపల్లి గూడూరులో పోస్టింగ్ తీసుకున్న సమయంలో అక్కడ కొన్ని గ్రామాలలోని ప్రజలు దెయ్యం ఉందని గ్రామాలు గ్రామాలు ఖాళీ చేసి వెళ్లిపోవడం జరిగింది. ఆ సమయంలో జనవిజ్ఞాన వేదిక నాయకులు మా పోలీసులతో కలిసి అక్కడ ప్రజలకు అవగాహన కల్పించామని తెలిపారు. అలాగే దేశంలో నార్కొటిక్ లాంటి మత్తు పదార్థాలు బాగా పెరిగాయని, ఈ మధ్య కాలంలో డ్రగ్స్, గంజాయి తక్కువ రేటుకు దొరుకడం వల్ల విపరీతంగా యువత బానిస అవుతున్నారని తెలియజేసారు. చిన్న చిన్న పిల్లలు కూడా గంజాయి మత్తుకు అలవాటు పడుతున్నారని, అలాంటి వారిని మేము స్టేషన్ కి తీసుకెళ్లి కౌన్సిలింగ్ లు కూడా ఇస్తున్నామని, గవర్న్ మెంట్ కూడా ఈ రకమైన మత్తు పదార్థాలు పండిస్తున్న వారిపైన కూడా దృష్టి పెట్టిడం జరిగిందని తెలిపారు. మేము పీజీ హాస్టళ్ళలో, కాలేజీల్లో కూడా చెక్ చేస్తున్నామని, ఈ డ్రగ్స్ కు అలవాటుపడి మీ ఆరోగ్యాన్ని, మంచి భవిష్యత్ ను పాడుచేసుకోవద్దని సాంబశివరావు గారు విద్యార్థులకు వివరించాడు.అలాగే గవర్నమెంట్ మెడికల్ కాలేజీ ప్రొఫేసర్ . కాలేషా బాష గారు పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా డ్రగ్స్ వాడితే ఎలాంటి రోగాలు వస్తాయే వాటి వల్ల మన ఆరోగ్యం ఎలా పాడవుతుందోనని విద్యార్థిలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జనవిజ్ఞాన వేదిక జిల్లా కార్యదర్శి . విజయ కుమార్, జేవీవీ నాయకులు ఉదయభాస్కర్, మాదాల రాము, జెవివి జిల్లా సాంస్కృతిక విభాగం కన్వీనర్ యస్. సుబ్రహ్మణ్యం, సమత విభాగం పి విజయమ్మ జెవివి నగర్ కార్యదర్శి క్రిష్ణ, అధ్యక్షులు నగర కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపరచడంలో బ్యాంకర్ల పాత్ర చాలా కీలకమని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల అన్నారు.



**సెప్టెంబర్ 26 నెల్లూరు జిల్లా ప్రతినిధి( ప్రజా జ్యోతి )** శుక్రవారం ఉదయం కలెక్టరేట్‌లోని తిక్కనప్రాంగణంలో జిల్లాస్థాయి బ్యాంకర్ల సమావేశం కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమాజంలో వివిధ వర్గాల అభ్యున్నతికి బ్యాంకర్లు సహకారం అందించాలన్నారు. రైతులకు సమయానుకూలంగా వారి అవసరాలకు రుణాలు మంజూరు చేయాలన్నారు. వ్యవసాయాన్ని సులభతరం చేసేందుకు రొటావేటర్లు, కల్టివేటర్లు, స్ప్రేయర్లు, కట్టర్స్, లెవలింగ్ బ్లేడ్స్ మొదల్కైన వ్యవసాయ యంత్ర పరికరాల కొనుగోలుకు రుణాల మంజూరులో ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ఈ పరికరాల ద్వారా రైతుకు వ్యవసాయ పనుల సులభతరంతో పాటు ఆదాయం కూడా లభిస్తుందన్నారు. జిల్లాలో వున్న 70వేల ఎకరాల సాగులో లేని భూమిని సాగులోనికి తీసుకురావడమే తన ప్రధాన లక్ష్యమన్న కలెక్టర్, ఇందుకు బ్యాంకర్లు తమ వంతు సహకారం అందించాలన్నారు. చిరువ్యాపారులకు ప్రధానమంత్రి ముద్రా యోజన రుణాలు, స్వయం సహాయక సంఘాల్లోని మహిళల ఆర్థికస్వావలంబనకు రుణాలు మంజూరు చేయాలన్నారు. విద్యారుణాలను విరివిగా మంజూరు చేసి విద్యార్థులకు చేయూతనివ్వాలన్నారు. రైతులకు సిసిఆర్ కార్డులను త్వరగా మంజూరు చేయాలన్నారు. పిఎం సూర్య ఘర్ పథకాన్ని ప్రోత్సహించేలా రుణాల ఇవ్వాలన్నారు. ఈ పథకంపై స్వయం సహాయక మహిళలకు పూర్తిగా అవగాహన కల్పించాలని డిఆర్డిఏ పీడిని ఆదేశించారు. ప్రభుత్వాలు ప్రజల అభ్యున్నతి కోసం అమలుచేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలను మరింత ముందుకు తీసుకెళ్లేందుకు బ్యాంకర్లు తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలన్నారు. తొలుత గత సమావేశంలో చర్చించిన వివిధ అంశాల పురోగతిని లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ మణిశేఖర్ కలెక్టర్‌కు వివరించారు. అనంతరం వ్యవసాయరంగంలో రైతుల యంత్రపరికరాల వినియోగం, వాటి ఉపయోగాలు, కొనుగోలు ధర మొదల్కైన వివరాలతో కూడిన ప్రజంటేషన్‌ను జిల్లా వ్యవసాయాధికారి సత్యవాణి వివరించారు. తక్కువ సమయంలోనే వ్యవసాయ యంత్ర పరికరాల వినియోగం, లాభాలపై పూర్తి సమాచారంతో ప్రజెంటేషన్ ఇచ్చిన వ్యవసాయ శాఖ అధికారిని కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు. ఈ సమావేశంలో లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ మణిశేఖర్, నాబార్డు డిడిఎం బాబు, డిఆర్‌డిఎ పీడీ నాగరాజాకుమారి, మత్స్య, పశుసంవర్థకశాఖల జెడిలు శాంతి, రమేష్‌నాయక్, ప్రభుత్వ, ప్రైవేటురంగ బ్యాంకుల ప్రతినిధులు పాల్గొన్నారు.


## ప్రజా సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం..

**జీఎస్‌టీ 2.0తో ప్రజలకు, వ్యాపారులకు మేలు ఎంపీ వేమిరెడ్డి ఆదేశాలతో ఐదవ రోజు అవగాహన కార్యక్రమం,ప్రజా సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్రంలో కూటమి ప్రభుత్వ పాలన సాగుతోందని టీడీపీ నాయకులు కేతంరెడ్డి వినోద్‌రెడ్డి అన్నారు.**



**సెప్టెంబర్ 26 నెల్లూరు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి )** జీఎస్‌టీ 2.0తో అన్నింటా రేట్లు తగ్గి సామాన్య ప్రజలకు ఊరట దక్కుతోందని చెప్పారు. నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఆదేశాల మేరకు జీఎస్‌టీ 2.0 కార్యక్రమంపై అవగాహన కార్యక్రమం ఐదో రోజు శుక్రవారం నెల్లూరు సిటీ పరిధిలోని సంతపేట నాలుగు కాళ్ల మండపం సెంటర్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక వ్యాపారులకు, ప్రజలకు, దుకాణదారులకు జీఎస్‌టీ 2.0 ద్వారా కలిగే లబ్ధిని వివరించారు. జీఎస్‌టీ తగ్గింపుతో ప్రజలు ఎంతో సంతోషంగా ఉన్నారని అన్నారు. దీనిద్వారా ప్రజల పొదుపు పెరుగుతుందని పేర్కొన్నారు. గతంలో నాలుగు స్లాబులుగా ఉన్న జీఎస్‌టీ.. నేడు 2 స్లాబులకు తీసుకురావడం గొప్ప విషయమన్నారు. కేంద్ర ప్రభుత్వం జీఎస్‌టీ 2.0 సంస్కరణల ద్వారా దాదాపు 83 రకాల వస్తువుల ధరలను తగ్గించిందన్నారు. పాల ఉత్పత్తులు, హార్డ్‌వేర్, బ్యూటీ ప్రోడక్ట్స్, నిత్యావసరాలు వంటి అన్ని రకాల వస్తువులు తగ్గడంతో పేద, మధ్య తరగతి ప్రజలు ఆనందంగా ఉన్నారన్నారు. జీఎస్‌టీ తగ్గడం వల్ల స్థానికంగా వ్యాపారాలు కూడా అభివృద్ధి చెందుతాయని వ్యాపారులు హర్షం వ్యక్తం చేస్తున్నారని చెప్పారు. ప్రధాని నరేంద్ర మోడీ, ఆర్థిక మంత్రి సీతారామన్ నిర్ణయాలను సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ వంటివారు సమర్థించి సరికొత్త చరిత్రకు శ్రీకారం చుట్టారన్నారు. గత ఎన్నికల్లో ఎంపీగా వేమిరెడ్డిని, మంత్రిగా నారాయణ ను గెలిపించిన ప్రజలకు కూటమి ప్రభుత్వం ఇచ్చిన గిఫ్ట్ జీఎస్‌టీ 2.0 అని వెల్లడించారు. మొబైల్స్, టీవీలు, ఏసీలు, కార్లు, కంప్యూటర్లు, బైక్ వంటి అన్ని వస్తువుల ధరలు తగ్గుదలతో ప్రజలకు అందుబాటులోకి వచ్చాయన్నారు. జీఎస్టీ ద్వారా వచ్చిన పన్నులను రోడ్లు, రైల్వేలు, ఇతర మౌలిక వసతులు కల్పించేందుకు కేంద్రం ఖర్చు చేస్తోందని చెప్పారు. జీఎస్‌టీ ద్వారా దాదాపు 2 లక్షల కోట్ల ప్రజా ధనం మార్కెట్‌లోకి వస్తుందని కేంద్రం అంచనా వేసిందని, దీని ద్వారా నగదు చలామనీ పెరుగుతుందని అన్నారు. కార్యక్రమంలో టీడీపీ మహిళా అధ్యక్షురాలు కప్పిర రేవతి, కనకేశ్వరావు, వినయ్, కిషోర్ సింగ్, జాన్ డేవిడ్, వాసు, కుక్క ప్రభాకర్, ఝాన్సీ, చైతన్య, ఇతర నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మిగనూరులో ఈనెల 29న 'లోక్ కళ్యాణ మేళా



**ఎమ్మిగనూరు ప్రజా జ్యోతి న్యూస్ (సెప్టెంబర్ 26):** పీఎం స్వనిధి 2.0 పథకం కింద వీధి వ్యాపారులకు 5.15,000 5.50,000 రుణాలు అందిస్తున్నట్లు ఎమ్మిగనూరు మున్సిపల్ కమిషనర్ ఎన్.గంగిరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పీఎం స్వనిధి 2.0 పథకం ను ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. దరఖాస్తులు స్వీకరించేందుకు ఈ నెల 29వ తేదీ కొత్త మున్సిపల్ కార్యాలయంలో చిన్న వ్యాపారుల అభివృద్ధికి 'లోక్ కళ్యాణ మేళా' నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. ఆసక్తిగల వారు హాజరు కావాలని పిలుపునిచ్చారు.

## రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి గారి స్ఫూర్తిని ముందుకు నడిపిస్తూ పర్యావరణ రక్షిస్తూ ఆయన జన్మదిన సందర్భంగా

**ఇక్కడ గుడ్డ సంచులను పంచి ప్లాస్టిక్ నియంత్రించాల్సిన బాధ్యతను గుర్తుచేసిన నెల్లూరు ఏఎంసీ చైర్మన్ మనుబోలు శ్రీధర్ రెడ్డి గారికి అభినందనలు**

**విజయలక్ష్మి గునుకుల**



**సెప్టెంబర్ 26 నెల్లూరు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి )**నెల్లూరు ఎఎంసి డైరెక్టర్-జనసేన వీర మహిళ ప్రజా నాయకుడు హ్యాట్రిక్ రూరల్ ఎమ్మెల్యే శ్రీధర్ రెడ్డి గారి జన్మదిన సందర్భంగా ఎఎంసీ మార్కెట్లో 2000 గుడ్డ సంచులు పంపిణీ చేసిన నెల్లూరు ఏఎంసీ చైర్మన్ మనుబోలు శ్రీధర్ రెడ్డి,కమిటీ డైరెక్టర్స్ గునుకుల విజయలక్ష్మి ,ఈగి సురేష్,లక్ష్మణ్ మరియు కమిటీ సభ్యులుకమిటీ సభ్యులు అనంతరం మార్కెట్లో అన్నదాన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల మనిషి,కార్యకర్తల శ్రేయస్సు,నియోజకవర్గ అభివృద్ధి పరమావది గా పని చేస్తున్న నిరంతర శ్రామికుడు హాట్రిక్ ఎమ్మెల్యే శ్రీ కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి గారికి జన్మదిన శుభాకాంక్షలు.వారి స్ఫూర్తిని ముందుకు నడిపిస్తూ పుట్టినరోజు ను లేనిపోని హంగామాలకు పోకుండా పర్యావరణ పరిరక్షణ కై ప్రజలకు ఉపయోగపడే గుడ్డ సంచులను మార్కెట్లో పంచి ప్లాస్టిక్ సంచుల వాడకాన్ని నిషేదించాలని గుర్తు చేస్తూ ఏఎంసి డైరెక్టర్ మనుబోలు శ్రీధర్ రెడ్డి గారు ఈరోజు గుడ్డ సంచుల్ని పంచడం అభినందనీయం. ప్రజలందరూ కూడా భావితరాల కోసం ప్లాస్టిక్ ను నిషేధించి గుడ్డ సంచులను ఉపయోగించాలని గుర్తు చేస్తూ భగవంతుని చల్లని దీవెనల తో ప్రజలకు మరింత సేవ చేసే అవకాశాన్ని ఎమ్మెల్యే శ్రీదర్ రెడ్డి గారికి కల్పించాలని కోరుకుంటున్నాను అని తెలిపారు.

## బాలకృష్ణ బేషరతుగా క్షమాపణ చెప్పాలి




**ఎమ్మిగనూరు ప్రజా జ్యోతి న్యూస్ (సెప్టెంబర్ 26):** హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ అసెంబ్లీలో చేసిన వ్యాఖ్యలపై బహిరంగ క్షమాపణ చెప్పాలని ఎమ్మిగనూరు తాలూకా మెగా ఫ్యామిలీ ఫ్యాన్స్ అధ్యక్షుడు బీసీ నాగరాజు డిమాండ్ చేశారు. శుక్రవారం వారు మాట్లాడుతూ పద్మ విభూషణ్ మెగాస్టార్ చిరంజీవిని ఉద్దేశించి వ్యంగంగా మాట్లాడిన బాలకృష్ణ తన తప్పును సరిదిద్దుకోవాలని హితవు పలికారు. గతంలోనూ మెగా కుటుంబంపై అనేకసార్లు అవమానకరంగా మాట్లాడారని గుర్తు చేశారు.

## శాంతి వర్ధనా పాఠశాల అధినేతలు సేవలు ప్రశంసనీయం.



**కాకినాడ జిల్లా కిర్లంపూడి ప్రజా జ్యోతి రిపోర్టర్ స్వామి** విభిన్న ప్రతిభావంతులకు శాంతి వర్ధనా విభిన్న ప్రతిభావంతుల పాఠశాల అధినేతలు రాయవరపు వీరబాబు, రాయవరపు సత్య అందిస్తున్న సేవలు ప్రశంసనీయమని ది కిర్లంపూడి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఉడతా అప్పారావు, ఆర్గనైజర్ కమిటీ కార్యదర్శి బత్తిన సత్యనారాయణఅన్నారు.కిర్లంపూడి గ్రామానికి చెందిన బులిపే లోవేశ్వరరావు ఆశా రత్నం దంపతుల మనవడు అశ్విత్ అభిలాష్ పుట్టినరోజు వేడుకలు పెద్దాపురం మండలం పులిమేరు గ్రామంలో ఉన్న శాంతి వర్ధనా విభిన్న ప్రతిభావంతుల పాఠశాల విద్యార్థుల మధ్య పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సీనియర్ పాత్రికేయులు, ఇండియన్ జర్నలిస్టు యూనియన్ (ఐ.జె. యు,) సభ్యులు రాకుర్తి రాంబాబు, సీనియర్ పాత్రికేయులు ది కిర్లంపూడి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఉడతా అప్పారావు,బత్తిన సత్యనారాయణ ముఖ్యఅతిధులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విభిన్న ప్రతిభావంతుల పాఠశాలలో పాఠశాల అధినేతలు విభిన్న ప్రతిభావంతులకు అందిస్తున్న సేవలు అభినందనీయమన్నారు పుట్టినరోజు వేడుకలు ఇటువంటి పాఠశాలలో నిర్వహించడం పట్ల అశ్విత్ అభిలాష తల్లిదండ్రులు బులిపే అశోక్,అపర్ణ దంపతులను వారు అభినందించారు. ఈ సందర్భంగా దైవజనులు మూరా పీటర్,సంఘ పెద్ద మూరా చంటిబాబు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బులిపే గోపి ,బులిపే కృష్ణ, సలాది నేరియ్య, బర్రే ప్రసాదు, సీకోలు దుర్గా వెంకటరమణ, సికోలు రాజు,బారుకుల పావని ఏలేటి దుర్గా భవాని, ముడత గని లక్ష్మి,, నేతల రమేష్ తదితరులు పాల్గొన్నారు

# ఏబీవీపీ ఆధ్వర్యంలో శిక్షణ తరగతులు.

**సెప్టెంబర్ 26 నెల్లూరు జిల్లా ప్రతినిధి ( ప్రజా జ్యోతి )** నూతన కమిటీని ప్రకటించిన విభాగ్ సంఘటన కార్యదర్శి సాయి సత్యనారాయణ .నూతన నగర అధ్యక్ష కార్యదర్శులుగా గోపి , జస్వంత్. అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఆధ్వర్యంలో నాయుడుపేట పట్టణంలో జూనియర్ కళాశాలలో శిక్షణ తరగతులు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తిరుపతి విభాగ్ సంఘటన కార్యదర్శి సాయి సత్యనారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా తిరుపతి విభాగ్ సంఘటన కార్యదర్శి సాయి సత్యనారాయణ మాట్లాడుతూ క్షణం క్షణం మా కణం కణం భరతమాతకే సమర్పణమంటూ రొమ్ము విరిచి గర్జన చేస్తూ నిరంతరం భరతమాత రక్షణ కోసం భారత్ మాతాకీ జై వందేమాతరం నినాదాలతో విద్యార్థుల మరియు విద్యారంగ సమస్యల పరిష్కారం కొరకు కృషి చేస్తూ జ్ఞానం శీలం ఏకత ప్రత్యేకతలుగా కలిగి ఎంతోమంది సాధారణ విద్యార్థులను సేవా సంఘర్షణ సంస్కారవంతమైన నాయకత్వ లక్షణాలు కలిగిన నాయకులుగా తీర్చుదిద్దిన ఏకైక విద్యార్థి సంఘం అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ జాతీయ పునరు వైభవం కోసం స్థాపించబడిన విద్యార్థి సంస్థ. సుదీర్ఘ కాలం పాటు విదేశీయుల పాలనలో మగ్గి అనేకమంది జాతీయ విప్లవ వీరుల త్యాగాలతో, బానిస సంకెళ్లు తెంచుకొని భారతావని స్వేచ్ఛా వాయువులు పీల్చుకుంటూ, దేశ విభజన అనే గాయాలతో రక్తమోడుతూ, భారతదేశ సాధించుకున్న స్వాతంత్రాన్ని నిలబెట్టుకుంటుందా లేక మరోసారి పరాయి పాలనలోకి జారుకుంటుందా అనే సందేహాలతో బ్రిటిష్ చదువులతో విదేశీ భావజాలాన్ని పునుగుపుచ్చుకున్న మెకాలే మానసిక పుత్రులైన దేశ రాజకీయ నాయకత్వం అభ్యుదయ భావజాలం పేరుతో అవినీతికి పాల్పడడమే గొప్ప గుణం అనుకునే ఉద్యోగ గణం ఈ దేశ ప్రజాస్వామ్యాన్ని పరిణతి చెందించగలుగుతారా అని అనుమానాలు రేకెత్తుతున్న సమయంలో వ్యక్తి నిర్మాణం ద్వారా జాతీయ పునర్నిర్మాణం జరగాలనే లక్ష్యంతో దేశ భక్తులైన దేశం కోసం పరితపించే విద్యార్థులను తయారు చేయడం కోసం మన దేశం ప్రపంచానికి అందించిన జ్ఞానాన్ని భూమికగా చేసుకొని ఇది ప్రస్తుత కాలంలో కూడా కొనసాగాలని జ్ఞానం శీలం ఏకత లు ప్రత్యేకతలుగా కలిగి అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ 1949 జులై 9న ఢిల్లీ యూనివర్సిటీలో 5 గురు విద్యార్థులతో ప్రారంభమైంది. ఇంతింతై వటుడింతై అన్నట్లు ఈరోజు



దేశంలోని అన్ని జిల్లాల్లోనూ అన్ని విశ్వవిద్యాలయాల్లోనూ ప్రవేశించి దేశంలోనే కాదు ప్రపంచంలోనే అతిపెద్ద స్టూడెంట్ ఆర్గనైజేషన్ గా పిలవబడుతుంది.

**ఎమర్జెన్సీ కి వ్యతిరేకంగా**

ఎమర్జెన్సీకి వ్యతిరేకంగా నిరసనలు తెలిపి విద్యార్థి వీపులపై లాఠీలు విరిగిన వేలాదిమంది కార్యకర్తలు జైలు పాలైన వెనకడుగు వేయకుండా ఉద్యమించింది.

**చలో కాశ్మీర్**

ఆనాడు పాకిస్తాన్ ఉగ్రవాదులు కాశ్మీర్ కు వచ్చే దమ్ము భారతీయులకు ఉందా అని విసిరిన చాలే స్వీకరించిన కార్యకర్తలు 10000 మందికి పైగా సొంత డబ్బులతో టికెట్లు కొనుక్కొని ప్రాణాలు పోతాయని తెలిసి తుపాకి గుళ్ళకు భయపడకుండా జమ్మూ కాశ్మీర్ లోని శ్రీనగర్ వెళ్లి లాల్ చౌకపై జాతీయ జెండాను ఎగరవేసిన ఘటన చారిత్రాత్మకం. స్వామి వివేకానంద సుభాష్ చంద్రబోస్ భగత్ సింగ్ ఝాన్సీ లక్ష్మీబాయి అల్లూరి సీతారామరాజు, చంద్రశేఖర్ ఆజాద్, అంబేద్కర్ లాంటి జాతీయ నాయకుల యొక్క జయంతి వర్ధంతిలను నిర్వహించడం ద్వారా నేటి విద్యార్థులలో వారి స్ఫూర్తిని రగిలిస్తూ వారి త్యాగాలను నిరంతరం స్మరించుకుంటుంది. నేటి విద్యార్థి నేటి పౌరుడే అంటూ ఎన్నో సేవా కార్యక్రమాల్లో వేలాది మంది విద్యార్థులను కలుపుకొని రక్తదాన శిబిరాలు,మొక్కలు నాటే కార్యక్రమాలు స్వచ్ఛభారత్ వంటివి నిర్వహిస్తుంది. సూర్యచంద్రులు ఉన్నంతవరకు సుందర్ కాశ్మీర్ మనదే మనదే అంటూ నినదించిన ఏబీవీపీ స్లోగన్ 370 ఆర్టికల్ ను రద్దు చేయాలి విదేశీ విద్యా విధానం వద్దు, జాతీయ విద్యా విధానం కావాలి అనే డిమాండ్లు ప్రజల ముందు ఉంచడం కోసం గోడలపై రాసిన రాతలు ఇటీవలే మన కళ్ళ ముందు సాకారం అవుతున్నాయి. వీటితోపాటు విద్యారంగంలో జరుగుతున్న అవినీతి విశ్వవిద్యాలయంలో జరిగిన పేపర్ లీకేజీలు దేశంలో నాలుగు సార్లు జరిగిన ఎంసెట్ పేపర్ లీకేజీ వ్యవహారాలను బయటకు తీసుకువచ్చి ప్రతిభకు పట్టం కట్టడం కోసం ఏబీవీపీ పని చేసింది. గురించి ఒక్క మాటలో చెప్పాలంటే నిరంతరం దేశం గురించి ఆలోచించే దేశభక్తి కలిగిన మంచి పౌరులను తయారుచేసి దేశానికి అందించే మ్యాన్ మేకింగ్ మిషన్ అని అన్నారు. అనంతరం నూతన కమిటీని ప్రకటించారు. నూతన నగర కార్యదర్శిగా జస్వంత్ ను ఎన్నుకున్నారు ఈ కార్యక్రమంలో బాగ్ కన్వీనర్ తడుకు చందు ఎస్ ఎఫ్ డి కన్వీనర్ హరి నారాయణ నరేంద్ర సాయి సాయి విద్యార్థులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి పార్టీ తీసుకునే ఏ నిర్ణయం కైనా కట్టబడి ఉంటా

బిజెపి పార్టీ నాకు తల్లి లాంటిది తల్లి బిడ్డను ఎవరు విడదీయలేరు ఒక కార్యకర్తగా మేము పనిచేస్తాం:మంజుల వెంకటేష్

**గుంతకల్లు సెప్టెంబర్ 26 (ప్రజా జ్యోతి):** బిజెపి పార్టీ నాకు తల్లి లాంటిదని తల్లి బిడ్డను ఎవరు విడదీయలేరని బిజెపి పార్టీ తీసుకునే ఏ నిర్ణయానికైనా నేను కట్టను బడి ఉంటానని మంజుల వెంకటేష్ శుక్రవారం తాను ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో తెలిపారు. ఈ సందర్భంగా మంజుల వెంకటేష్ మాట్లాడుతూ 2004 డిసెంబర్ లో బజరంగ్దళ్తో నా ప్రజా జీవితం ప్రారంభమైందని బజరంగ్దళ్ లో నగర స్థాయి నుంచి రాష్ట్ర కన్వీనర్ గా పనిచేయడం జరిగింది. అదే పరిమాణ క్రమంలో జాతీయవాదము హిందుత్వం ఎజెండాగా భారతీయ జనతా పార్టీ లో 2020 లో యువమోర్చా అనంతపురం జిల్లా ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు తీసుకోవడం జరిగింది. అనేక పోరాటాలు, కేసులు, జైలు జీవితం ఇవన్నీ కూడా ప్రజా సమస్యల పట్ల చిత్తశుద్ధితో పనిచేయడం జరిగింది. అయితే గురువారం రోజున భారతీయ జనతా పార్టీ అనంతపురం జిల్లా అధ్యక్షులు పెద్దలు కొనకండ్ల రాజేష్ మంజుల వెంకటేష్ మిత్ర బృందానికి భారతీయ జనతా పార్టీకి ఇటువంటి సంబంధం లేదని ఒక ప్రకటన విడుదల చేయడం జరిగింది. అయితే ఈ సందర్భంగా పెద్దలు జిల్లా అధ్యక్షులకు ఒక ప్రశ్న డైరెక్ట్ గా అడుగుతున్నా పార్టీకి ఒక ప్రొసీజర్ ఉంటుంది ఏదైనా సంఘటన జరిగిన తర్వాత ఒక ఫోకస్ నోటీసు ఇవ్వాలి లేదా వివరణ అడగాలి అలా కాకుండా ఏకపక్షంగా నిర్ణయం తీసుకోవడం చాలా బాధాకరమైన విషయం అయితే నేను ఈ సందర్భంగా ఒక విజ్ఞప్తి చేస్తున్న భారతీయ జనతా పార్టీ తీసుకునే ఏ నిర్ణయానికి అయినా మేము కట్టుబడి ఉంటానని పార్టీ నిర్ణయమే నా సిరోధార్యము అని నేను పార్టీ నిర్ణయానికి స్వాగతిస్తున్నాను,



ఎందుకంటే బిజెపి పార్టీ నాకు తల్లి లాంటిది తల్లి బిడ్డను దూరం చేయడం ఎవరు వల్ల సాధ్యం కాదు, అయితే నా మీద ఒక ప్రయోగం చేసి ఒక బీసీ వర్గం బిడ్డగా నా ప్రయా ణాన్ని కొనసాగించే విషయం లో కొంతమంది ఓర్వలేక ఈ నిర్ణయాన్ని పట్టుబట్టి ఏకపక్షంగా చేయడం చాలా బాధాకరం అయితే ఎటువంటి పరిస్థితుల్లోనూ నేను బాధపడ టం గాని, కుంగిపోవడం గాని జరగదు, వికసిప్ భారత్ 2047 ప్రధాని నరేంద్ర మోడీ కలలుగన్న వికసిత్ భారత్ కోసం మరింత ఉత్సాహంతో బిజెపి నాయకుడుగా కాకపోయినా ఒక కార్యకర్తగా మా చివరి ఊపిరి ఉన్నంత వరకు బిజెపికి పని చేస్తామని, బిజెపి కార్యకర్తగా నన్ను ఎవరు తీసి వెయ్యలేరు, ఇది వాస్తవం. మంజుల వెంకటేష్ కి బాగా జరిగిందని కొంతమంది రాక్షస ఆనందం పొందుతూ ఉండవచ్చు, కొంతమంది పార్టీ నుండి సస్పెండ్ చేశారు అని మంజుల వెంకటేష్ పని ఏమి ఉండదని అనుకోవచ్చు ఇంకా ఉత్సాహంతో ప్రజల్లోకి వెళ్లి పనిచేస్తామని, హిందుత్వం అనేది నా ఊపిరి హిందుత్వం కోసం ఈ గొంతు ప్రశ్నిస్తూనే ఉంటుంది. ఇందులో ఎవరికీ ఎటువంటి సందేశం ఉండాల్సిన అవసరం లేదు. హిందుత్వం కోసం నేటి నుంచి ప్రజల ముందుకెళ్లేందుకు సిద్ధంగా ఉన్నాము బిజెపి క్రమశిక్షణ గల పార్టీ ఏది చెప్పినా కూడా దాన్ని శిరీష వయిస్తామని,బిజెపి పార్టీ ఏది చేసినా దానికి మేము స్వీకరిస్తామని ఈ విషయాన్ని పెద్దల దృష్టికి తీసుకువెళతా మని,బిజెపి, బజరంగ్ దళ్ కి మేము చేసిన సేవలలో మాకు వెన్నంటి ఉన్న పెద్దలకు, నాయకులకు, కార్యకర్తలకు నా హృదయ పూర్వకంగా తెలుపుతున్నామన్నారు.ఈ సమావేశంలో మంజుల వెంకటేష్, మొండ్ల కేశవ,ఏపీ చక్ర పాణి,రవీంద్ర, మహేష్, సాయి, నవీన్, వంశీ తదితరులు పాల్గొన్నారు.

# అటల్ పెన్షన్ యోజనపై విశ్వ భారతి స్కూల్లో అవగాహన సదస్సు.

పోదూరు విశ్వ భారతి ఇంగ్లీష్ మీడియం స్కూల్ నందు సదస్సు నిర్వహణ.


**పోదూరు సెప్టెంబర్ 26 ప్రజాజ్యోతి ప్రతినిధి :** నేటి రోజుల్లో ప్రతి ఒక్కరూ తమ వృద్ధాప్యంలో ఆర్థిక భద్రత కోసం ఎదురుచూస్తుంటారు.కూలీలు, చిన్న ఉద్యోగులు, స్వయం ఉపాధి చేసుకునే వారు, భవిష్యత్తులో స్థిరమైన ఆదాయం ఎలా వస్తుందా అని ఆందోళన చెందుతుంటారు.ఇలాంటి వారి కోసం కేంద్ర ప్రభుత్వం 2015లో ప్రవేశపెట్టిన అటల్ పెన్షన్ యోజన ఒక అద్భుతమైన పథకం అని ఇండియన్ బ్యాంక్ పోదూరు బ్రాంచ్ ఆధ్వర్యంలో విశ్వ భారతి ఇంగ్లీష్ మీడియం స్కూల్లో గురువారం జరిగిన అవగాహన సమావేశంలో బ్యాంకు శాఖ అధికారులు వివరించారు.పోదూరు గ్రామంలోని విశ్వభారతి ఇంగ్లీష్ మీడియం స్కూల్ లో నిర్వహించిన ఈ అవగాహన సదస్సులో పోదూరు,సిద్ధాంతం స్కూల్ ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు. ఇండియన్ బ్యాంక్ పోదూరు శాఖ ఫీల్డ్ ఆఫీసర్ కరజాల తులసి ఈ పథకం యొక్క ఉద్దేశ్యం, అర్హతలు, భవిష్యత్తులో లభించే లాభాలను సులభంగా అర్థమయ్యే రీతిలో వివరించారు.18 నుండి 40 సంవత్సరాల వయస్సు గల ప్రతి ఒక్కరూ ఈ పథకంలో చేరవచ్చు.చేరిన తర్వాత లబ్ధిదారు చెల్లించే ప్రీమియం ఆధారంగా, వారికి నెలవారీగా రూ.1,000 నుండి రూ.5,000 వరకు పెన్షన్ 60 సంవత్సరాలు పూర్తి అయిన తర్వాత ప్రారంభమవుతుంది.అటల్ పెన్షన్ యోజన కేవలం లబ్ధిదారులకే కాకుండా వారి కుటుంబానికి కూడా భరోసా కల్పిస్తుంది.లబ్ధిదారు మరణించిన సందర్భంలో కుటుంబ సభ్యులకు గరిష్టంగా రూ.8.75 లక్షల వరకు మూల ధనం ఆర్థిక సాయం గా లభిస్తుందని తెలిపారు.ఇది సాధారణ ప్రజల కోసం ఒక గొప్ప



ఆర్థిక భద్రత అని వారు పేర్కొన్నారు.ఈ సందర్భంగా బ్రాంచ్ మేనేజర్ బొంతు దుర్గారావు మాట్లాడుతూ "ఈ పథకం సాధారణ ప్రజలకు నిజమైన వరం. భవిష్యత్తులో పింఛన్ పొందడానికి ఎలాంటి భరోసా లేని వారు తప్పకుండా ఇందులో చేరాలి. ప్రభుత్వం అందిస్తున్న ఈ సదవకాశాన్ని ప్రతి ఒక్కరూ ఉపయోగించు కోవాలని మనవి చేస్తున్నాము"అని అన్నారు.కాగాసదస్సులో పాల్గొన్న స్కూల్ సిబ్బంది ఈ పథకం గురించి తెలుసుకున్న తర్వాత సంతృప్తి వ్యక్తం చేస్తూ దరఖాస్తు చేసుకోవడానికి ముందుకొచ్చారు.స్కూల్ ప్రిన్సిపల్ నేలపాటి జెనిష మాట్లాడుతూ తమ సిబ్బందికి ఆర్థిక అక్షరాస్యత కేంద్ర ప్రభుత్వ సామాజిక భద్రతా పథకాలపై అవగాహన కల్పించినందుకు బ్యాంకు మేనేజర్ ను,సిబ్బంది కి అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో స్కూల్ డైరెక్టర్ రిమ్మలపాటి దుర్గా ప్రసాద్, స్కూల్ ఉపాధ్యాయ సిబ్బంది, జగన్నాథపురం బీసీ దొంగ పాండురంగ , మీసాల పుల్లారావు మరియు తదితరులు పాల్గొన్నారు.

## ప్రధానమంత్రి స్వానిధి 2.0 పథకాన్ని సద్వినియోగం చేసుకోండి:

దేశాయ్ గురురాజారావు



**నందవరం ప్రజా జ్యోతి న్యూస్ (సెప్టెంబర్ 26):** కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రధానమంత్రి స్వానిధి 2.0 పథకాన్ని చిన్న వ్యాపారస్తులు, నందవరం మండలం ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని దేశాయ్ గురురాజరావు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ పథకం ద్వారా 15 వేల రూపాయల నుండి 50 వేల రూపాయల వరకు కేవలం 50 పైసలు వడ్డీతో ఎటువంటి గ్యారెంటీ లేకుండా రుణాలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అలాగే ఎవరైనా చిరు వ్యాపారులు ఈ పథకం గురించి అవగాహన పెంచుకోవాలని సద్వీగం చేసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమం లో మాజీ సర్పంచ్ రామన్న గౌడ్, కల్లెల శివ, తోట పాండు, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం ఆదేశాల మేరకు 4వ వార్డులో విద్యుత్ స్తంభాలు ఏర్పాటు



**గుంతకల్లు సెప్టెంబర్ 26 (ప్రజా జ్యోతి):** ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం ఆదేశాల మేరకు గుంతకల్లు ఇన్చార్జి గుమ్మనూరు నారాయణ స్వామి పట్టణంలోని నాలుగో వార్డులో శుభోదయం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. శుభోదయం కార్యక్రమంలో భాగంగా నాలుగవ వార్డు నందు గుమ్మనూరు నారాయణ స్వామి పర్యటించినప్పుడు కరెంట్ స్తంభాలు సమస్య గురించి కాలనీవాసులు ఇబ్బంది గా ఉన్నదని తెలియజేసినారు.ఆనాడు కాలనీ వాసులకు చెప్పిన విధంగా శుక్రవారం కొత్త కరెంటు స్తంభాలను నాలుగో వార్డులోని శ్రీలంక కాలనీ నందు కరెంటు స్తంభాలను ఏర్పాటు చేసి సమస్య పరిష్కారం చేయడం జరిగినది.నాలుగవ వార్డు శ్రీలంక కాలనీ నందు కొత్త కరెంటు స్తంభాలు ఏర్పాటు చేసి కరెంటు సమస్య పరిష్కరించిన నందు కు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం కి మరియు ఆయన సోదరుడు గుమ్మనూరు నారాయణస్వామి కి మరియు డి వన్. ఏడి నాగేంద్ర కి, మరియు కరెంటు డిఈ కి, కరెంటు ఏఈ కి, లైన్ మాన్ రామాంజనేయులు కి కాలనీవాసులు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాలుగో వార్డ్ టిడిపి ఇన్చార్జి రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## స్వస్తి నారీ సశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమం..



**ప్రజా జ్యోతి రిపోర్టర్ మధు పామిడి...** పామిడిపట్టణంలోని వాసవి కన్యకా పరమేశ్వరి కల్యాణ మండపంలో శుక్రవారం "స్వస్తి నారి సశక్తి పరివార్ అభియాన్ "ద్వారా వైద్యశిబిరం నిర్వహించారు. పామిడి ప్రభుత్వ ఆసుపత్రి వైద్యాధికారి శివ కార్తీక్ రెడ్డి ఆధ్వర్యంలో మహిళలు, గర్భిణీ స్త్రీలు, పిల్లలను పరిశీలించి వైద్య సేవలు అందించారు.చర్మ, శారీరక, స్త్రీల,వ్యాధిపిల్లల,నిపుణులు పరీక్షించారు. బీపీ, షుగర్, సంక్రమిత వ్యాధులపై పరీక్షలు, జరిపారు.ఆరోగ్యాకరమైన మహిళలు, బలమైనమందులు సలహాలు ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పామిడి ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు ఇల్లూరు ఉపేంద్ర,జిల్లా ఆర్య వైశ్య సంఘం ఉపాధ్యక్షులు కె.నారాయణమూర్తి బీజేపీ మండలం అధ్యక్షులు కార్యదర్శి అంజినాయక్, కుమారస్వామి,వైద్యసిబ్బంది ఆర్యవైష్ణవ కుటుంబాలు పాల్గొన్నారు.

## మహనీయుల ఆశయాల సాధన కోసం నూతన ఉపాధ్యాయులు కృషి చేయాలి.

కొత్త టీచర్లకు శుభాకాంక్షలు.డా. సందే మాధవరావు



**గుంతకల్లు సెప్టెంబర్ 26 (ప్రజా జ్యోతి):**సమాజము విద్య వలన అభివృద్ధి చెందుతున్న దని ఎన్నో సంవత్సరాల క్రితం విద్య యొక్క ప్రయోజనాలు తెలుపుతూ మహనీయులు జ్యోతిబా ఫూలే, సావిత్రి భాయి ఫూలే " సమాజాన్ని ప్రభావితం చేసేది విద్య "అని ఆనాడే గుర్తించి సమాజాన్ని అధ్యయనము వైపు నడిపించి సామాజిక స్పృహతో అట్టడు గున ఉన్న వర్గాల అభ్యున్నతికి కృషిచేశారు.వారి ఆశయ సాధన స్ఫూర్తితో మాన్య ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు, మానవ వనరులు (విద్యా) శాఖామాత్యులు నారా లోకేష్ బాబు అతి తక్కువ సమయంలో డీఎస్సీ -2025 నిర్వహించి,ఉత్తర్వులు నేరుగా ఇవ్వడము ఉపాధ్యాయుల పట్ల గౌరవానికి నిదర్శనం.ఈ సందర్భంగా మహనీయుల ఆశయాలు,లక్ష్యాలు దృష్టిలో ఉంచుకొని విద్యార్థుల సమగ్ర వికాసానికి తోడ్పడే విధంగా... సమాజం పవిత్రమైన అత్యున్న త స్థాయిని కల్పించే వృత్తి రీత్యా ఉపాధ్యాయులుగా సమాజానికి సేవచేస్తూ, అభివృద్ధి లో నడిపించడానికి గొప్ప అవకాశం నూతనంగా ఎంపికైన ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులకు కలిగింది.ఈ అవకాశము వినియోగించు కునే దిశగా అడుగులు వేయా లని నేటి ఉపాధ్యాయుల బృందం ముందుకు రావాలి అని కోరుతూ వారికి మహనీయుల సంస్మరణ సేవా సమితి అధ్యక్షుడు డా. సందే మాధవ రావు శుభాకాంక్షలు తెలియచేశారు.నేటి కూటమి ప్రభుత్వం అసాధ్యమనుకున్న పని ఏడాది లోగా పూర్తి చేసి ఎటువంటి వివాదాలు లేకుం డా నియామకాలు జరపడం అభినందనీయం అని తెలిపారు.

## విధి నిర్వాహణలో అలసత్వం వహిస్తే ఉపేక్షించేది లేదు

- గ్రామ సచివాలయాలను సందర్శించిన ఎంపిడిఓ వాసుదేవ రావు
- పలు రికార్డుల పరిశీలన



**పొందూరు , ప్రజా జ్యోతి న్యూస్ :** విధి నిర్వాహణలో అలసత్వం వహిస్తే ఉపేక్షించేది లేదని ఎంపిడిఓ ఎస్ వాసుదేవ రావు సచివాలయం సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. పొందూరు మండలం రాపాక 2 , తోలాపి ,ధర్మపురం గ్రామ సచివాల యాలను ఆయన శనివారం నాడు సందర్శించారు. ఈ సందర్భంగా పలు రికార్డులను పరిశీలించారు. ఆనంతరం ఆయన మాట్లాడుతూ సిబ్బంది సకాలంలో విధులకు హాజరు కావాలని ,ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండాలని సూచించారు. విధి నిర్వాహణలో నిర్లక్ష్యం వహించరాదని ,అలసత్వం వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలపై ఎప్పటికప్పుడు లబ్దిదారులకు అవగాహన కల్పించాలన్నారు. సచివాలయాల సేవలు ప్రజల అవసరాల దృష్టా ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# (ఎం.ఎస్.ఎం.ఈ) పాలసి లోపాలను సవరించాలి.






అసెంబ్లీలో మాట్లాడిన ఎమ్మెల్యే వసంత!

**జి.కొండూరు:(సెప్టెంబర్ 25,ప్రజా జ్యోతి రిపోర్టర్ బి.నాగేశ్వరరావు):** ఎన్టీఆర్ జిల్లా మైలవరం నియోజకవర్గం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణ ప్రసాద్ శుక్రవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అసెంబ్లీలో ఏపీ ఎం.ఎస్.ఎం.ఈ ఎంటర్ ప్రెన్యూర్ డెవలప్మెంట్ పాలసీ పై ఉపాధి అవకాశాలు, పరిశ్రమల గురించిన లఘు చర్చలో..... ఎమ్మెల్యే వసంత మాట్లాడారు.ఈ సందర్భంగానే ఆయన మాట్లాడుతూ....వన్ ఎంటర్ ప్రెన్యూర్ వన్ పాలసీ, జీవో నెంబరు 69లో కొన్ని లోపాలు ఉన్నాయని,ఎం.ఎస్.ఎం.ఈ లు రాష్ట్ర ప్రభుత్వం తీసుకునే టెండర్లలో లోకల్ ప్రొక్యూర్ మెంట్ కింద 25 శాతం పర్చేజ్ ప్రిఫరెన్స్ ఇస్తున్నారన్నారు.కానీ దీనివల్ల వారికి ఉపయోగం ఏమి లేదని, ఎందుకంటే పెద్ద సంస్థలు టెండర్లలో పాల్గొన్నప్పుడు ఎం.ఎస్.ఎం.ఈలు పోటీ పడగలిగే పరిస్థితి ఉండదన్నార.అలాగే కేంద్ర ప్రభుత్వ సూచనల మేరకు 25 శాతం ప్రొక్యూర్ మెంట్ స్థానిక ఎం.ఎస్.ఎం.ఈలకు ఇవ్వాలని, అలాగే ఎల్ ఒకటి ఎవరైతే ఉన్నారో....వారికంటే ప్రైస్ లో 15 శాతం లోకల్ గా ఉన్న ఎం.ఎస్.ఎం.ఈలకు తగ్గించి ఇవ్వాలన్నారు.ఎం.ఎస్.ఎం.ఈలకు స్థానికంగా ఉన్న వారికి ప్రైస్ కూడా ప్రాధాన్యత ఇచ్చి, రిబేటు ఇవ్వాలని, దీనివల్ల స్థానికంగా పరిశ్రమలు పెరిగి ఉపాధి అవకాశాలు పెరుగుతాయన్నారు అలాగే స్థానికులకు పరిశ్రమల్లో 75% ఉద్యోగాలు ఇవ్వాలని, 25 శాతం బయట రాష్ట్రాల వారిని తీసుకోవాలని గత జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ప్రత్యేకంగా జీవో ఇచ్చిందన్నారు. స్థానికంగా కార్మికుల లభ్యత ఉంటే బయట నుంచి ఉద్యోగులను తెచ్చుకోవాలని ఏ యాజమాన్యం కోరుకోదని,కేవలం పరిశ్రమల యాజమా న్యాలను చెప్పు చేతుల్లో పెట్టుకొని, బ్లాక్ మెయిల్ చేసేందుకు అప్పట్లో జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం ఉద్దేశ్య పూర్వకంగా ఈ జీవో ఇచ్చిందన్నారు. అలాగే ఈ నిబంధన కింద గత ప్రభుత్వం హయంలో కూడా ఎక్కడ ఒక కేసు కూడా నమోదు కాలేదని,దీనివల్ల అధికారులు పరిశ్రమలపై బ్లాక్ మెయిల్ చేసేందుకు అవకాశం ఉందని,దయచేసి ఈ నిబంధన తొలగించాలని ఎమ్మెల్యే వసంత కోరారు.నూతన ఇండస్ట్రియల్ పాలసీలో గైడెన్స్ లో స్పష్టత లేని కారణంగా జిల్లా స్థాయిలో నిర్వహించాల్సిన సమావేశాలు నిలిచి పోయాయన్నారు. ఎస్.ఎల్. సిలు కూడా సమావేశాలు జరగడం లేదని, వీటన్నింటినీ సరిదిద్దుకోవాలన్నారు.అలాగే 20 లక్షల ఉద్యోగాలు ఇవ్వాలని ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొందని,ఇదే కర్తవ్య దీక్షతో ఏపీ ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు.ఈ లక్ష్యాలు సాధించాలంటే స్థానికంగా ఉన్నటువంటి ఎం.ఎస్.ఎం.ఈలను ప్రోత్సహించాలి. వీరికి కేంద్ర ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం 25 శాతం ప్రాధాన్యత ఇచ్చి, రేటులో కూడా ఎల్ ఒకటి కంటే 15 శాతం తగ్గించి ఇవ్వాలన్నారు.తద్వారా నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు మెరుగు పరచాలని ఎమ్మెల్యే వసంత అసెంబ్లీలో మాట్లాడారు.

# కంచి కామాక్షి ఆలయంలో నెలకొన్న ఆధ్యాత్మికత







- అంగరంగ వైభవంగా శ్రీచక్ర సామూహిక కుంకుమార్చన
- 108 మహిళలతో 108 శ్రీ చక్రాలకు ప్రత్యేక కుంకుమ పూజలు
- ఐదవ రోజు మహాలక్ష్మీ అవతారంలో భక్తులకు దర్శనం
- అధిక సంఖ్యలో పాల్గొన్న భక్తులు
- ఓం శ్రీ మాత్రే నమః అంటూ మారుమ్రోగిన ఆలయ ప్రాంగణం

**పొందూరు , ప్రజాజ్యోతి న్యూస్ :** దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా పొందూరు మండల కేంద్రంలో అగ్రహారం వీధిలో వెలసియున్న కంచి కామాక్షి ఆలయంలో శ్రీచక్ర సామూహిక కుంకుమార్చన కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది. ఐదవ రోజు అమ్మవారు మహాలక్ష్మీ అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. శ్రీ కంచి కామాక్షి విశ్వ బ్రాహ్మణ సేవా సంఘం, ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమం పురోహితులు కూన పులి రామకృష్ణ వేద మంత్రోర్చనలతో కన్నుల పండువగా జరిగింది. 108 శ్రీ చక్రాలకు 108 మహిళలచే సామూహిక కుంకుమార్చన కార్యక్రమాన్ని నిర్వహించారు. దీంతో ఆ ప్రాంగణం అంతా ఓం శ్రీ మాత్రే నమః, ఓం మహాలక్ష్మీ దేవియే నమః అనే నామ స్మరణలతో మారుమ్రోగింది. భక్తుల సౌకర్యార్థం ఆలయ కమిటీ సభ్యులు అన్ని ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా కంచి కామాక్షి ఆలయ కమిటీ చైర్మన్ సింహాద్రి ధనుంజయ రావు, అధ్యక్షులు కొండపల్లి సూర్యనారాయణ మాట్లాడుతూ శ్రీ చక్రం అనేది సృష్టిలోని శక్తిని సూచిస్తుందని ,ఈ పూజ నిర్వహించడం ద్వారా సకల శుభాలు ,సకల సంపదలలు కలుగుతాయన్నారు. ప్రత్యేకించి స్త్రీలకు బలాన్ని ,సౌభాగ్యాన్ని ఇస్తుందని పేర్కొన్నారు..ఈ శ్రీ చక్రం వివిధ దేవతల శక్తి స్వరూపంగా విశ్వసించ బడుతుందన్నారు.గత 39 సంవత్సరాలుగా కంచి కామక్షి ఆలయంలో దేవి శరన్నవ రాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో విశ్వ బ్రాహ్మణ సేవా సంఘం సభ్యులు , ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

# సాంఘిక సంక్షేమ హాస్టల్ విద్యార్థుల నైపుణ్యాభివృద్ధిపై దృష్టి సారించాలి



**బాపట్ల సెప్టెంబర్ 26 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** శుక్రవారం స్థానిక కలెక్టరేట్ మినీ వీక్షణ సమావేశ మందిరంలో సాంఘిక సంక్షేమ, విద్యాశాఖ, వైద్య ఆరోగ్య శాఖ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, హాస్టల్స్‌లో విద్యార్థులకు ఆర్ట్ ఆఫ్ లివింగ్ శిక్షణ ఇవ్వాలని, గురుకుల పాఠశాలల్లో పోటీ పరీక్షలకు సన్నద్ధం అయ్యే విధంగా శిక్షణ తరగతులు నిర్వహించాలని తెలిపారు. గిరిజన సంక్షేమ హాస్టల్స్‌లో జర్మన్ లాంగ్వేజ్ కోచింగ్ సెంటర్లను ఏర్పాటు చేయాలని సూచించారు.ప్రధానమంత్రి ఆదర్శ గ్రామాల కింద కేటాయించిన నిధులను వినియోగించాలని, జిల్లాలోని అన్ని మండలాల హాస్టల్స్‌లో మరమ్మత్తు పనులను వేగవంతం చేయాలని చెప్పారు. ప్రతి హాస్టల్‌కి ఒక నోడల్ అధికారిని ఏర్పాటు చేయాలన్నారు, విద్యార్థులందరికీ క్రమం తప్పకుండా స్కాలర్షిప్ అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. హాస్టల్స్‌లోని టాయిలెట్లలో ఎల్లప్పుడూ నీరు అందుబాటులో ఉండేలా ఆర్డబ్ల్యూఎస్ అధికారులను ఆదేశించారు.జిల్లాలో తల్లికి వందనం పథకం లబ్ధిదారుల సమస్యలను తక్షణమే పరిష్కరించి వారి బ్యాంక్ ఖాతాల్లో నిధులు జమ అయ్యేలా చూడాలని, జిల్లాలో 100 పర్సెంట్ లబ్ధిదారులకు చెల్లింపులు జరగాలని కలెక్టర్ తెలిపారు.వర్షాకాలంలో నీటి కలుష్యం కారణంగా వ్యాధులు రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని వైద్య అధికారులను ఆదేశించారు. పీహెచ్‌సీ కేంద్రాలలో యాంటీబయాటిక్ మందులు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు, ల్యాబ్ టెస్టింగ్ కిట్లు సరిపడా అందుబాటులో ఉంచాలని సూచించారు. ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు ఇంటింటికి వెళ్లి సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించాలని, వైద్యులు చురుకుగా పనిచేయాలని ఆదేశించారు.డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులు గతంలో నమోదైన ప్రాంతాలను నిరంతరం పరిశీలించి తగు చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులను కోరారు. ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ప్రచార పత్రాలను తయారు చేసి పంపిణీ చేయాలని కలెక్టర్ తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి రాజ్ దేబోరా, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ విజయమ్మ, ఆర్డబ్ల్యూఎస్ ఎస్సీ అనంతరాజు, బాపట్ల ఎంఈఓ ప్రసాదరావు, ఈడబ్ల్యుఐడీసీ అధికారి భాస్కర్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## రహదారుల నిర్మాణం తోనే గ్రామాల అభివృద్ధి

- కూటమి పాలనలో మారుతున్న గ్రామాల రూపురేఖలు
- ప్రజా అవసరాలను తీర్చే దిశగా కూటమి పాలన
- టిడిపి జిల్లా తెలుగు యువత ప్రధాన కార్యదర్శి బలగ శంకర భాస్కర రావు, మండల తెలుగు యువత అద్యక్షులు కండాపు శ్రీనివాస రావు



**పొందూరు , ప్రజా జ్యోతి న్యూస్ :** రహదారుల నిర్మాణం తోనే గ్రామాల అభివృద్ధి సాధ్యమని టిడిపి జిల్లా తెలుగు యువత ప్రధాన కార్యదర్శి బలగ శంకర భాస్కర రావు, మండల తెలుగు యువత అద్యక్షులు కండాపు శ్రీనివాస రావు అన్నారు. పొందూరు మండలం రాపాక పంచాయతీ ఇల్లయ్య గారి పేట గ్రామంలో రామాలయం నుండి రాంబాబు బడ్డీ కొట్టు వరకు రూ.14 లక్షల తో , రచ్చబండ నుండి ఇల్లయ్య గారి పేట కల్లాలు వరకు రూ. 12 లక్షల నిధులతో సీసీ రోడ్లు , కాలువల నిర్మాణాల కొరకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ ప్రజల సౌకర్యార్థం ప్రజలు పడుతున్న ఇబ్బందులు దృష్టిలో పెట్టుకుని రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేయడం జరిగిందన్నారు. కూటమి ప్రభుత్వం చేపట్టాక గ్రామాల అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ వహించిందన్నారు. అధ్వానంగా ఉన్న గ్రామాలను సర్వాంగ సుందరంగా మారుస్తున్న ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. అధికారం చేపట్టగానే ఇచ్చిన మాట ప్రకారం పెంచిన ఫించన్లు అందించిన ఏకైక ప్రభుత్వం కూటమి ప్రభుత్వమే అని కొనియాడారు. ఒక్కొక్క హామీలను నెరవేరుస్తూ ప్రజల మన్నలను పొందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు చిన్నం నాయుడు , సిమ్మినాయుడు ,వార్డు మెంబర్లు కోటి , గొల్లయ్య ,చింత మహేష్ ,కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు

## ఏపీ స్పోర్ట్స్ 86వ బోర్డు మీటింగ్ లో పాల్గొన్న... శాప్ డైరెక్టర్లు, శాప్ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి



**పోలవరం ప్రజా జ్యోతి న్యూస్ సెప్టెంబర్ 26** ఏపీ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ అనిమిని రవి నాయుడు ఆధ్వర్యంలో 86వ బోర్డు మీటింగ్ లో శాప్ డైరెక్టర్లు పాల్గొన్నారు. ఈ బోర్డు మీటింగ్లో క్రీడాకారులకు ఉపయోగపడే విధంగా కొన్ని ఆమోదాలు చేయడం జరిగింది. అలాగే స్పోర్ట్స్ క్యాలెండర్లు గురించి సమీక్ష చేయడం జరిగింది మరియు క్రీడా వికాస కేంద్రాలు మరియు ప్లేయింగ్ గ్రౌండ్స్ గురించి చర్చించుకోవడం జరిగింది.

## భారత్ జట్టు నాలుగు కాంస్య పథకాలు కైవసం

శాప్ చైర్మన్ రవి నాయుడు మరియు శాప్ డైరెక్టర్ జగదీశ్వరి హర్షం వ్యక్తం



**పోలవరం ప్రజా జ్యోతి న్యూస్ సెప్టెంబర్ 26** కొరియాలో ఈనెల 13 నుంచి 23 వరకు జరిగిన 9 వ ఏసియన్ సాఫ్ట్ టెన్నిస్ ఛాంపియన్ షిప్ లో భారత్ జట్టు నాలుగు కాంస్య పథకాలు కైవసం చేసుకోవడం జరిగినది. దీనిగాను శాప్ చైర్మన్ అనిమిని. రవి నాయుడు, మరియు శాప్ డైరెక్టర్లు హర్షం వ్యక్తం చేశారు, విజయవాడకు చెందిన ఎన్. అనూష, భారత సాఫ్ట్ టెన్నిస్ జట్టుకు ప్రాతినిధ్యం వహించి మిక్స్డ్ విభాగంలో కాంస్య పథకం సాధించిన సందర్భంగా శాప్ చైర్మన్ ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. అలాగే శాప్ డైరెక్టర్ కొవ్వాసు. జగదీశ్వరి, కూడా అభినందనలు తెలియజేశారు.

## రాజ రాజేశ్వరి అమ్మ వారిని దర్శించుకున్న టిడిపి యువ నాయకులు కొంకుల రవి



**బద్వేల్ సెప్టెంబర్ 26 (ప్రజా జ్యోతి న్యూస్)** గోపవరం మండలం మడకలవారిపల్లె సుదర్శన ఆశ్రమం నందు శ్రీ శ్రీ శ్రీరామానుజాఆచార్యుల వారి దివ్య ఆశీసులతో దసరా శరన్నవరాత్రి మహోత్సవం సందర్భంగా 5 వ రోజులో భాగంగా శ్రీ రాజ రాజేశ్వరి దేవి అమ్మవారు శ్రీ మహాలక్ష్మి దేవి అవతారం లో శిశ్య కోటి భక్తులఅందరికి అంగరంగ వైభవంగా దర్శనమిచ్చారు. టిడిపి యువ నాయకులు కొంకుల రవితో పాటు పలువురు భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో అర్చకులు, శ్రీ మాన్ వెంకట ప్రసాదాచార్యులు వెంకటేశ్వరాచార్యులు భారీగా భక్తులు పాల్గొన్నారు.

## వైకుంఠ సమాధాన దీన్నే పాటి శివప్రతాప్ రెడ్డి

**ఆహ్వానితులు కొడుకు దీన్నేపాటి గజేంద్ర రెడ్డి**




**లక్కిరెడ్డిపల్లి సెప్టెంబర్ 26 ( ప్రజా జ్యోతి)** లక్కిరెడ్డిపల్లి మండలలో దిన్నేపాడు గ్రామం లో పర్వత రెడ్డి గారి పల్లి నివాసం ఉంటున్న స్థానిక నాయకులు దిన్నేపాటి గజేంద్ర రెడ్డి తండ్రి వైకుంఠ సమాధాన మన ప్రియతమ నేత శివ ప్రతాపరెడ్డి జననం 01:01:1960 మరణం 17:09:2025 స్వర్గస్తులు అయినారు. 27:09:2025 వ తేదీన శనివారం మధ్యాహ్నం 12 . గంటల కు (పెద్దకర్మ) పర్వత రెడ్డి గారి పల్లి నందు గల స్వగ్రామం నందు జరుగును. అందరూ ఆహ్వానితులే


# సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ కార్యక్రమం ద్వారా జీఎస్టీ తగ్గింపు వల్ల చేకూరే లబ్ధిపై ప్రజలలో అవగాహన పెంచాలి

జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్



**రాయచోటి, సెప్టెంబర్ 26 (ప్రజా జ్యోతి జిల్లా రిపోర్టర్ రాణా ప్రతాప్)** సూపర్ జిఎస్టి సూపర్ సేవింగ్స్ కార్యక్రమం ద్వారా జీఎస్టీ తగ్గింపు వల్ల చేకూరి లబ్ధిపై ప్రజల్లో అవగాహన పెంచాలని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఉదయం అమరావతి లోని సచివాలయం నుండి రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి విజయానంద్ సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్, ప్రజల నుండి అభిప్రాయాల సేకరణ, ప్రధానమంత్రి కుసుం పథకంలో భాగంగా భూసేకరణ, రాబోయే రోజుల్లో రాష్ట్రంలో వర్షపాతం, తదితర అంశాలపై అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమీక్ష సమావేశానికి రాయచోటి కలెక్టరేట్ నుండి జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్, జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి విజయానంద్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం జూలై 2017 లో జీఎస్టీ అమలులోకి తీసుకొచ్చిన తర్వాత సెప్టెంబర్ 22, 2025 నుండి జీఎస్టీ స్లాబులను కేవలం రెండు స్లాబులకు తగ్గించిందని, దీనివల్ల రాష్ట్ర ప్రభుత్వానికి 8 వేల కోట్ల రూపాయల ఆదాయం తగ్గుతుందని అయితే ఈ నగదు ప్రజల చేతుల్లోకి వెళుతుందన్నారు. జిఎస్టి సంస్కరణలు 2.0 కార్యక్రమానికి విస్తృత ప్రచారం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ కార్యక్రమాన్ని ఈనెల 25 నుండి అక్టోబర్ 19 వరకు నిర్వహిస్తోందన్నారు. ఈ కార్యక్రమం ద్వారా స్వదేశీ ఉత్పత్తులను ప్రజలు కొనుగోలు చేసేలా అవకాశం కలుగుతుందన్నారు. ఈ కార్యక్రమం నాలుగు వారాలు నిర్వహించబడుతుందని ఒక్కొక్క వారంలో వివిధ అంశాలను ప్రజలకు చేరువయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు అక్టోబర్ 19న కమ్యూనిటీ దీపావళి జరుపుకునేలా చర్యలు చేపట్టాలన్నారు. జిల్లా స్థాయి నుంచి గ్రామస్థాయి వరకు ప్రజలకు చేరువయ్యేలా వివిధ కార్యక్రమాలను చేయాలన్నారు. ప్రధానమంత్రి కుసుం కార్యక్రమం పై సమీక్షిస్తూ జిల్లాలలో ఈ కార్యక్రమానికి సంబంధించి భూసేకరణ లో పెండింగ్ పనులను వెంటనే పూర్తి చేయాలన్నారు. రాబోయే కొన్ని రోజులపాటు రాష్ట్రంలో వర్షపాతంపై సమీక్షిస్తూ జిల్లా కలెక్టర్ లందరూ వర్షపాతం ఎక్కువగా నమోదయ్య చోట్ల ప్రజలకు ఇబ్బంది కలుగకుండా ప్రో యాక్టివ్ గా చర్యలు చేపట్టాలని ఉండాలన్నారు. ప్రజల నుండి అభిప్రాయ సేకరణ పై సమీక్షిస్తూ మహిళలపై నేరాలు జరగకుండా చూడాలని, పోలీసు సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండాలని, మాదకద్రవ్యాల వాడకాన్ని సమూలంగా నిర్మూలించాలని, అన్న క్యాంటీన్లను సమర్థవంతంగా నిర్వహించాలని, మునిసిపల్ సేవలు ప్రజలందరికీ చేరువయ్యేలా చర్యలు చేపట్టాలని సూచించారు. అనంతరం జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ మాట్లాడుతూ జిల్లాలోని ప్రజలందరికీ జీఎస్టీ రేట్ల తగ్గింపు వల్ల ప్రజలకు చేకూరే లబ్ధిపై ఈనెల 25 నుండి అక్టోబర్ 19 వరకు వివిధ కార్యక్రమాలు చేపట్టాలని, ప్రజల సంతృప్తి స్థాయిని పెంచేలా మున్సిపల్ సేవలు, పోలీసు సేవలు జరగాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్, డిఆర్ఓ మధుసూదనరావు, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# వైఎస్ఆర్ సీపీ కార్యకర్తలతో మమేకమైన శ్రీకాంత్ రెడ్డి, దేవనాధ రెడ్డి,గోవర్ధన్ రెడ్డి





**చిన్నమండెం సెప్టెంబర్ 26 (ప్రజా జ్యోతి జిల్లా రిపోర్టర్ రాణా ప్రతాప్)** చిన్నమండెం బెస్తపల్లె చినర్సుపల్లె లలో ప్రజలు, వైఎస్ఆర్ సీపీ కార్యకర్తలతో శుక్రవారం వైఎస్ఆర్ సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి, కార్యదర్శి దేవనాథ రెడ్డి,మండల కన్వీనర్ గోవర్ధన్ రెడ్డి లు మమేకమయ్యారు. ప్రజలను పేరుపేరునా ఆప్యాయంగా పలుకరించారు. ప్రజల కష్ట,నష్టాలపై చర్చించారు. సమిష్టి కృషితో వైఎస్ఆర్ సీపీని బలోపేతం చేసుకుందామని వారు సూచించారు. ఈ కార్యక్రమంలోవైఎస్ఆర్ సిపి నాయకులు బాబు రెడ్డి, తిమ్మారెడ్డి, జెసిఎస్ మండల కన్వీనర్ చుక్కా అంజనప్ప, మండల ఉపాధ్యక్షుడు ఏజాఎస్ అలీ ఖాన్, కో ఆప్షన్ గౌస్ సాబ్, ఎంపీటీసీలు రమేష్, రెడ్డెప్ప, రమణయ్య, సర్పంచులు లోకేశ్వర్ రెడ్డి, అఫోజ్ ,నజీర్అహమ్మద్ రామ్మూర్తి, సుధాకర్, నాయకులు నాగశేషా రెడ్డి,రెడేప్ప రెడ్డి, జహీర్ ఖాన్, బురాన్ ఖాన్, శిబికతుల్లా ఖాన్,అజరూ ,సజ్జాద్, రామాంజులు రెడ్డి, శివారెడ్డి, శివా, గురుదేవా, రమణ, సీతా పతి రెడ్డి,ఖాజా ఖాన్, సుదర్శన్ బాబు, వేణు గోపాల్ నాయుడు, సురేంద్ర రెడ్డి, మురళి,పవన్, వెంకటేశ్వర్లు, గురయ్య, రమణయ్య, వెంకటనారాయణ, రాజు, రమణయ్య, వెంకటరాయుడు, ఆంజనేయులు (అంజి), రాఘవ,వెంకటరమణ, రమణయ్య, విష్ణు, ధనంజి, సుధాకర, వెంకట రెడ్డి, శ్రీనాథ్, కదిరిప్ప, వెంకటయ్య, రెడ్డయ్య తదితరులు పాల్గొన్నారు.

# పట్టణం పరిశుభ్రంగా ఉండాలంటే పారిశుద్ధ్య లకార్మికులు ఆరోగ్యవంతులై కలిగి ఉండాలి

స్వచ్ఛతహి సేవా కార్యక్రమంలో మున్సిపల్ కార్యాలయం వద్ద ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించిన డాక్టర్ మండిపల్లి లక్ష్మీప్రసాద్ రెడ్డి






**రాయచోటి సెప్టెంబర్ 26 (ప్రజా జ్యోతి జిల్లా రిపోర్టర్ రాణా ప్రతాప్)** పట్టణ పరిశుభ్రత కోసం పారిశుధ్య కార్మికుల కృషి ఎంతో కీలకమని అటువంటి కార్మికులు ఆరోగ్య వంతులుగా కలిగి ఉండాలని సూచించారు మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సోదరులు డాక్టర్ మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి.అన్నమయ్య జిల్లా రాయచోటి పట్టణం మున్సిపల్ కార్యాలయం వద్ద స్వచ్ఛత హి సేవా కార్యక్రమంలో భాగంగా మున్సిపల్ కమిషనర్ రవి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని డాక్టర్ మండిపల్లి లక్ష్మీప్రసాద్ రెడ్డి ప్రారంభించారు.విడతలవారీగా వైద్య శిబిరాలు నిర్వహించడం కార్మికులకు ఎంతగానో ఉపయోగకరంగా ఉంటాయని ఇటువంటి వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని కార్మికులను కోరారు.ఇటీవలే రాయచోటి లో కురిసిన బారి వర్షాలకు పట్టణంలో నెలకొన్న డ్రైనేజీ లు యధా స్థాయికి తీసుకురావడంలో మున్సిపల్ కార్మికుల కృషిని వారు ప్రశంసించారు.కార్మికుల మెరుగైన వైద్యం కోసం తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని లక్ష్మీప్రసాద్ తెలిపారు.ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ సభ్యులు మున్సిపల్ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కాలినడకన వెళ్లే భవాని భక్తులకు ఆతిథ్యంతో కుక్కరాజు సోటో సేవలు




**అన్నవరం సెప్టెంబర్ 26 ప్రజా జ్యోతి రిపోర్టర్ బీఎస్సీ ప్రసాద్** ఆకలితో ఉన్నవారికి ఆకలి తీర్చడం పూర్వజన్మ సుకృతం అనే నానుడిని నిజం చేస్తూ, కాకినాడ జిల్లా కత్తిపూడి గ్రామానికి చెందిన జిల్లా మైనార్టీ సెల్ వైస్ ప్రెసిడెంట్ షేక్ మహబూబ్ సుభాని (సోటో) కుక్కరాజు గత ఎనిమిదేళ్లుగా విశేషమైన సేవా కార్యక్రమాలు కొనసాగిస్తున్నారు.ప్రతి సంవత్సరం భవానీ యాత్రకు కాలినడకన వెళ్తున్న భక్తులకు ఆయన ఉదయం అల్పాహారం, మందులు, విశ్రాంతి తీసుకునే సౌకర్యాలు కల్పిస్తున్నారు. శారీరక ఇబ్బందులు ఎదుర్కొనే యాత్రికులు ఆయన ఏర్పాటు చేసిన విశ్రాంతి శిబిరంలో తలదాచుకుని సేదతీరుతున్నారు. ఈ సంవత్సరం మాత్రమే సుమారు 250 మంది భక్తులు ఆయన సేవలను పొందారు. జాతీయ రహదారి పక్కనే ఉన్న కత్తిపూడి గ్రామం మీదుగా ప్రతిరోజూ అనేక భక్తులు వెళ్తుండటంతో, భవాని యాత్రికులే కాకుండా శ్రీకాకుళం, ఇచ్ఛాపురం, టెక్కలి, విజయనగరం, విశాఖపట్నం, అనకాపల్లి వంటి సుదూర ప్రాంతాల భక్తులందరికీ ఆయన ఆతిథ్యం అందిస్తున్నారు.భక్తుల సేవ చేసే అవకాశం భగవంతుడు ఇచ్చిన వరం అని మహబూబ్ సుభాని (సోటో) సంతోషం వ్యక్తం చేశారు. భవాని యాత్రికులు కూడా ప్రతి సంవత్సరం తమకు ఆయనే మొదటి గుర్తుగా ఉంటారని, ఇక్కడ ఆతిథ్యం పొందుతామని ఆనందం వ్యక్తం చేశారు.అందుకే కత్తిపూడి గ్రామం మీదుగా వెళ్ళే యాత్రికులకు సోటో కుక్కరాజు ఆతిథ్యం అనేది ప్రత్యేక గుర్తింపుగా మారింది

## స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ



**ఎమ్మిగనూరు ప్రజా జ్యోతి న్యూస్ (సెప్టెంబర్ 26):** ఎమ్మెల్యే డాక్టర్ బీవీ. జయనాగేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు పట్టణంలోని స్థానిక 33వ రేషన్ షాప్ పరిధిలో ఉన్న కార్డు దారులకు స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేసిన తహసీల్దార్ శేషఫణి, పట్టణ టీడీపీ అధ్యక్షుడు మాచాని మహేష్.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మిగనూరు మండలం, పట్టణ పరిధిలో 49,851 స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేసినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో డీలర్ల సంఘం అధ్యక్షులు సోమల గూడూరు బాషా, కౌన్సిలర్ వహిద్, వార్డు ఇంచార్జి దాదా సాహెబ్, జిలాని బాషా, నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

## సోషల్ మీడియా దుర్వినియోగం చేస్తే కఠిన చర్యలు తప్పవు

ఎస్పీ ఉమామహేశ్వర్




**బాపట్ల సెప్టెంబర్ 26 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** సోషల్ మీడియా వేదికగా అసభ్యకరమైన, వ్యక్తిత్వహననానికి పాల్పడే, కుల-మతాల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టే పోస్టులు పెట్టిన వారిపై పోలీసులు కఠిన చర్యలు తీసుకుంటారని జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్ ఐపీఎస్ స్పష్టం చేశారు. మార్టూరు మండలం ద్రోణాదుల గ్రామానికి చెందిన వి. భాగ్యరావు (35) అనే వ్యక్తి, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కుటుంబ సభ్యులను దూషిస్తూ సోషల్ మీడియాలో పెట్టిన పోస్టుపై స్థానికంగా గద్దె అశోక్ ఫిర్యాదు చేయడంతో మార్టూరు పోలీసులు కేసు నమోదు చేశారు. అనంతరం ముద్దాయిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించగా, ఉపయోగించిన మొబైల్ ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నారు. సోషల్ మీడియా వేదికలపై పోలీస్ శాఖ నిఘా కొనసాగుతోందని ఎస్పీ తెలిపారు. మహిళలను కించపరిచే వ్యాఖ్యలు చేయడం, విద్వేషాలు రెచ్చగొట్టడం వంటివి చేసినా, కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. సోషల్ మీడియాలో వాస్తవాలు తెలుసుకోకుండా పోస్టులు పెట్టరాదని, సమాజానికి మేలు కలిగించే విధంగా మాత్రమే సోషల్ మీడియా వేదికను వినియోగించుకోవాలని ఎస్పీ ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బాపట్ల డిఎస్పి వీరాంజనేయులు మార్టూరు సీఐ శేషగిరిరావు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు

- అమ్మవారికి పట్టు వస్త్రాలు , శతమానం , సారీ , 108 నైవేద్యాలు సమర్పించిన భక్తులు
- అధిక సంఖ్యలో పాల్గొన్న భక్తులు





**ఆమదాలవలస , ప్రజాజ్యోతి న్యూస్:** ఆమదాలవలస మున్సిపాలిటీ పరిధిలో అక్కివలస మెట్టెక్కి వలస గ్రామ దేవత గా వెలసివున్న శ్రీ చెవిటి అమ్మ తల్లి ఆలయం యందు నవరాత్రుల ఉత్సవం సందర్భంగా మెట్టెక్కి వలస గ్రామంలో దేవి నవరాత్రి ఉత్సవాలు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా ఐదవ రోజు సందర్భంగా అమ్మవారికి పట్టు వస్త్రాలు, శతమానం ,సారీ మొదలగు 108 నైవేద్యాల్ని సమర్పించారు. అనంతరం ఆలయ అర్చకులు వేద పండితులు చంటి మాస్టర్ వేద మంత్రోర్చనలతో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ దేవత ఉత్సవ విగ్రహాన్ని ఘనంగా ఊరేగించారు.

## మామిడికి క్రాప్ ఇన్సూరెన్స్ కట్టిన రైతులకు నష్టపరిహారం అందివ్వాలి



**రాయచోటి సెప్టెంబర్ 26 (ప్రజా జ్యోతి జిల్లా రిపోర్టర్ రాణా ప్రతాప్)** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అన్నమయ్య జిల్లాలో మామిడి పంట ఎక్కువగా సాగులో ఉందని గత నాలుగేళ్లుగా పంట దిగుబడి, గిట్టుబాటు ధర లేక చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నమయ్య జిల్లా డిసిసి అధ్యక్షుడు గాజుల భాస్కర్,ఎపి కిసాన్ కాంగ్రెస్ అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు దుగ్గనపల్లి సురేంద్రారెడ్డి శుక్రవారం కాంగ్రెస్ రాష్ట్ర కార్యాలయం ఆంధ్రరత్న భవన్ లో ఏఐసిసి రాష్ట్ర అధ్యక్షురాలు షర్మిలను కలసి వినతిపత్రం అందచేశారు. మామిడి పంట దెబ్బతిని సుమారు నాలుగు నెలలు గడుస్తున్న క్రాప్ ఇన్సూరెన్స్ వస్తుందనే నమ్మకం లేదని తెలిపారు. జిల్లాలో అధికంగా టమోటా, బొప్పాయి సాగులో ఉందని సరైన ధరలు లేక దళారుల చేతిలో నిత్యం రైతులు మోసపోతూనే ఉన్నారన్నారు. జిల్లాలో ప్రతి నియోజక వర్గానికి ఒక కోల్డ్ స్టోరేజ్ ఏర్పాటు చేసి ఆదుకోవాలని కోరారు.అనంతరం రాష్ట్ర కాంగ్రెస్ కార్యాలయం వద్ద చేపట్టిన కూటమి పగ -రైతన్న దగా నిరసనలో పాల్గొనడం జరిగింది.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షుడు కామన ప్రభాకర్, రాష్ట్ర వైస్ చైర్మన్ సింగం రామకృష్ణారెడ్డి,కాంగ్రెస్ నాయకులు చెన్నకృష్ణ, నరేష్, గిరి, నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# గుడి శిథిలం మాన్యం స్వాహా

**సుందుపల్లెమ్మకు కూటమి ప్రభుత్వంలో**
**అయినా న్యాయం జరిగేనా**



**సుండుపల్లి సెప్టెంబర్ 26 (ప్రజా జ్యోతి)** అన్నమయ్య జిల్లా సుండుపల్లి మండలం లో సనాతన ధర్మంలో గ్రామ దేవతలకి ప్రత్యేక స్థానం ఉంది. ప్రతి గ్రామానికి రక్షగా గ్రామదేవతలు కాపు కాస్తారని భక్తుల అపార నమ్మకం. అయితే అన్నమయ్య జిల్లా టి. సుండుపల్లె మండలంలో గ్రామ దేవతగా ఒక వెలుగు వెలిగి ఎందరికో కోరిన కోర్కెలు తీర్చిన మహాతల్లిగా అనేకమంది ఇలవేల్పుగా ఉన్న సుండుపల్లెమ్మ దీన గాధ వింటే గుండె తరుక్కుపోవాల్సిందే. సుండుపల్లె గ్రామం పేరు కూడా సుండుపల్లెమ్మ అమ్మవారి పేరు మీదనే వచ్చిందని ఒక నమ్మకం. ఆ అమ్మవారిని ఇలావేల్పుగా కొలిచే వారు నేటికీ అనేకమంది ఉన్నారు. ఐతే కాలక్రమంలో ముష్కరులు కొందరు అతి శక్తి కలిగిన సుండుపల్లెమ్మ అమ్మవారి విగ్రహాన్ని చోరీ చెయ్యడంతో ఆ ఆలయం ప్రాభవం కోల్పోయింది అనుకుంటున్నారు. ఐతే ఇది అంతా గతం. ప్రాభవం కోల్పోయిన సుండుపల్లెమ్మ అమ్మవారికి సుండుపల్లె గ్రామ సర్వే నెంబర్ 2127 లో 4 ఎకరాల పై చిలుకు భూమి మాన్యంగా ఉంది. అది కోట్ల విలువ చేసే భూమి అవ్వడంతో అది మాత్రం ఎందుకు వదలాలి అని కొందరు ఆక్రమణదారులు అనుకున్నారో ఏమో? అనుకున్నదే తడువుగా స్థలాన్ని చదును చేసే ప్రక్రియ మొదలెట్టేశారు. ఐతే ఇంత జరుగుతున్నా రెవెన్యూ శాఖ, మరియు ఎండో మెంట్ అధికారుల తీరు మాత్రం మా కళ్ళకు కనపడదు మాకేమి వినపడదు అన్న చందంగా ఉన్నారు. మండల కేంద్రానికి కూతవేటు దూరంలో ఉన్న కోట్ల విలువ చేసే దేవుడి సొత్తును ఖాబ్జాకు గురి చేస్తున్నా ఆపమన్న పాపానా ఎవరూ పోలేదన్న విమర్శ స్పష్టంగా ఉంది. సామాన్య మనుషులకు వారి ఆస్తులకే కాదు దేవుళ్ళ భూములను కూడా వదలని అక్రమార్కులకు కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ స్థాయి వ్యక్తులు స్పందించి సుండుపల్లెమ్మ ఆలయాన్ని పునరుద్ధరణ చేసేలా, అమ్మవారి మాన్యాన్ని కాపాడే విధంగా చర్యలు తీసుకుంటారని సుండుపల్లెమ్మ భక్తులు, హిందూ ధార్మిక స్థలాల పరిరక్షణ సమితి సభ్యులు కోరుతున్నారు.

# జీఎస్టీ తగ్గింపుతో ప్రజలకు భారీ మేలు





**రాజంపేటలో పలు దుకాణదారులతో ముచ్చటించిన రాజంపేట టిడిపి ఇన్చార్జ్**
**ప్రజల మేలుకోసమే జీఎస్టీ తగ్గింపు**

**రాజంపేట సెప్టెంబర్ 26 ప్రజా జ్యోతి జిల్లా రిపోర్టర్ రాణా ప్రతాప్** నిరంతరం ప్రజల కోసమే కూటమి ప్రభుత్వం నిత్యవసర ధరలతో పాటు మోటార్ వాహనాలు, వివిధ ఎలక్ట్రానిక్ ఇంకా మరెన్నో వస్తువులు తగ్గింపు ప్రజాభిప్రాయ సేకరణ చేసిన రాజంపేట టిడిపి ఇంచార్జ్ చమర్తి జగన్మోహన్ రాజు హర్షం వ్యక్తం చేస్తున్న వినియోగదారులు రాజంపేట ఆర్ఎస్ రోడ్డు నందు పలు షాపులను సందర్శించిన చమర్తి.భవిష్యత్తులో మరింత మెరుగ్గా ప్రజలకు మేలు చేస్తామని కూటమి ప్రభుత్వానికి మద్దతుగా నిలవాలని ప్రజలకు పిలుపునిచ్చిన చమర్తి ఈ కార్యక్రమంలో ఆయన వెంట రాజంపేట టిడిపి మండల అధ్యక్షులు, మున్సిపల్ కౌన్సిలర్లు,క్లస్టర్ ఇన్చార్జిలు, తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, యూనిట్ ఇన్చార్జులు, బూత్ ఇన్చార్జీలు, యువకులు పాల్గొన్నారు.

## చంద్రన్న పాలనలో ప్రతి చెరువు నిండు కుండే

**పాలం చెరువు, దేవదాసి చెరువు కు జల హారతి ఇచ్చిన రాజంపేట టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి**
**చిత్తశుద్ధి ఉంటే అన్ని ప్రాంతాలు అభివృద్ధి చెందుతాయి**
**వీరబల్లిలో భూములు దోచుకోవడం పై ఉన్న శ్రద్ధ చెరువులకు కాలువలు నిర్మించడం వైసిపి నాయకులకు లేకపోయింది**





**వీరబల్లి సెప్టెంబర్ 26 (ప్రజా జ్యోతి జిల్లా రిపోర్టర్ రాణా ప్రతాప్)** నేడు కూటమిపాలనలో అన్ని చెరువులు నింపుతున్న ఘనత మాదేచెరువులు కాలువలు పూడ్చి రియల్ ఎస్టేట్ చేసే మీరెక్కడ? చెరువులకు కాలువలు తయారుచేసి నీరుస్తున్న మేమేక్కడ వీరబల్లి మండలంలో ప్రతి చెరువును అభివృద్ధి చేసి ప్రతి ఎకరానికి నీరు ఇస్తాం ప్రతి చెరువును, కుంటలకు నీరు ఇచ్చే బాధ్యత మాదే చంద్రన్న వస్తే కరువన్నారు నిండిన చెరువుల మీకు కనిపించడం లేదా రాజకీయం కోసం, అక్రమార్చన కోసం చెరువులను ఆదాయ మార్గాలుగా వైసీపీ నాయకులు ఎంచుకున్నారు.కూటమి ప్రభుత్వంలో చెరువులను రైతుల కల్పవృక్షంగా మారూస్తున్నాం.మంచి ప్రభుత్వానికి దేవుడు కూడా సహకరిస్తారు వైసీపీ నాయకుల స్వార్థం కోసం రాజంపేట ప్రజల ఆశా కిరణం అన్నమయ్య డ్యామ్ ను కూడా పొట్టన పెట్టుకున్నారు.మన ప్రభుత్వం, మనకూటమి, మన రైతన్న నినాదంతో ముందుకు వెళు_తున్నాం నియోజకవర్గంలోని అన్ని చెరువుల కాలువలు పూడిక తీసి అన్ని చెరువులకు జలకళ తీసుకొస్తా రాజంపేట టీడీపీ ఇంచార్జ్ శ్రీ చమర్తి జగన్మోహన్ రాజు గారు.ఈ కార్యక్రమంలో వీరబల్లి మండల టిడిపి అధ్యక్షుడు, దేవదాసి చెరువు నీటి సంఘం చైర్మన్ వై చర్మన్ కమిటీ మెంబర్లు, తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు జనసేన మరియు బిజెపి నాయకులు పాల్గొనడం జరిగినది.

## హైడ్రో పవర్ ప్రాజెక్ట్ నిర్మాణాలకు వ్యతిరేకంగా వైయస్సార్ పార్టీ అనంతగిరి లో భారీ ర్యాలీ

**స్వచ్ఛందంగా పాల్గొన్న గిరిజన ప్రజానీకం.**



**అనంతగిరి మండలం. సెప్టెంబర్ 26.ప్రజా జ్యోతి న్యూస్.రిపోర్టర్ శంకర్.** గిరిజన ప్రాంత మండలాల పరిధి గిరిజన గ్రామాలలో హైడ్రోపవర్ ప్రాజెక్ట్ నిర్మాణాల కోసం నవయుగ. అదాని కంపెనీలకు కేంద్ర. రాష్ట్ర ప్రభుత్వాలు అనుమతులు మంజూరు చేసిన నేపథ్యంలో ఒక్కసారి మన్యం ప్రజలు ఉలిక్కిపడ్డారు. అల్లూరి సీతారామరాజు జిల్లా. అనంతగిరి మండలం అనంతగిరి మండల కేంద్రంలో శుక్రవారం నాడు అనంతగిరి.అరకు వైయస్సార్ పార్టీ నాయకులు ప్రజలు ఏకమై హైడ్రో పవర్ ప్రాజెక్టులు నిర్మాణాలు. అనుమతులకు వ్యతిరేకంగా భారీ ర్యాలీ కార్యక్రమం చేపట్టారు.కార్యక్రమం ప్రభుత్వ జూనియర్ కళాశాలనుండిమొదలుకొని ఎమ్మార్వో కార్యాల కార్యాలయంవరకు కొనసాగింది ప్రాజెక్టుకు వ్యతిరేకంగా నాయకులు అనేక నినాదాలు చేశారు. అరకు నియోజకవర్గం వైయస్సార్ పార్టీ ఎమ్మెల్యేరేగమత్స్యలింగం ముఖ్యఅతిథిగా పాల్గొని సారధ్యం వహించారు. అనంతరం స్థానిక ఎమ్మార్వో కు వినతి పత్రం అందజేసి ప్రాజెక్ట్ అనుమతులు తక్షణమే రద్దు చేయాలని పార్టీ నాయకులుడిమాండ్ చేసి నినాదాలు చేశారు. సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ హైడ్రో పవర్ ప్రాజెక్టుల వల్ల గిరిజనులకు ఒరిగేదేమీ లేదని ప్రాజెక్టులు ఏర్పాటు చేస్తే గిరిజనులు ప్రాణాలు కోల్పోయే పరిస్థితి వస్తుందని ఎమ్మెల్యే సూచించారు ఇప్పటికే అల్లూరి జిల్లా మన్య ప్రాంతం గందరగోళంగామారిందని గిరిజనుల అభిప్రాయాలను దృష్టిలో పెట్టుకుని కేంద్ర.రాష్ట్ర ప్రభుత్వాలు వైఖరిని మార్చుకోవాలని లేనిపక్షంలో ప్రజా వ్యతిరేకతతో పాటు ప్రజా పోరాటం వైయస్సార్ పార్టీ చేస్తుందని ఎమ్మెల్యే అన్నారు. ప్రభుత్వాలు జారీ చేసిన 51. 13. జీవోలను వెంటనే కూటమి ప్రభుత్వం రద్దు చేయాలని ఎమ్మెల్యే డిమాండ్ చేశారు. గిరిజనులు భూములను కోల్పోయే పరిస్థితి ఏర్పడితే తీవ్రమైన ప్రతిఘటన ఏర్పడుతుందని హెచ్చరించారు. వైయస్సార్ పార్టీ అనంతగిరి మండల శాఖ అధ్యక్షుడుకోర్ర సూరి ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే హైమావతి. శెట్టినిలవేణి. సర్పంచుల ఫారం అధ్యక్షుడు పాగిఅప్పారావు . యువజన విభాగం రాష్ట్రఉపాధ్యక్షుడు రేగంచాణిక్య. మాజీ జెడ్పిటిసి దూరుగంగన్న దొర. రేగబోయిన స్వామి శెట్టి ఆనంద్ తదితరులుపాల్గొన్నారు.

## నెల్లిపూడి గ్రామంలో చిన్నారి జన్మదిన వేడుకలో పాల్గొన్న మురళిరాజు




**అన్నవరం సెప్టెంబర్ 26 ప్రజా జ్యోతి రిపోర్టర్ బి ఎస్ వి ప్రసాద్ కాకినాడ జిల్లా, ప్రత్తిపాడు నియోజకవర్గం:** శంఖవరం మండలం నెల్లిపూడి గ్రామంలో మాది కుటుంబ సభ్యులు నిర్వహించిన జన్మదిన వేడుకలో ప్రత్తిపాడు నియోజకవర్గ వైయస్సార్ సిపి నాయకులు, నరసాపురం పార్లమెంట్ పరిశీలకులు, ఎంఎంఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ముదునూరి మురళీకృష్ణం రాజు పాల్గొన్నారు.మాది సామ్యూల్ రాజు కుమారుడు మాది అబ్బాస్ కుమార్తె జన్మదిన వేడుకలో పాల్గొన్న మురళిరాజు చిన్నారిని ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో శంఖవరం మండల కన్వీనర్, నెల్లిపూడి గ్రామ సర్పంచ్ నరాల శ్రీనివాసరావు , ప్రత్తిపాడు నియోజకవర్గ వైసిపి యూత్ విభాగం అధ్యక్షులు, వజ్రకూటం గ్రామ సర్పంచ్ సకురు గుర్రాజు , కోలా తాతబాబు, బొల్లు నాగేశ్వరరావు, మాది కుటుంబ సభ్యులు, ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## గాయత్రి అలాంకరంలో శ్రీ ఉమాదేవి అమ్మవారు



**రాయచోటి సెప్టెంబర్ 26 (ప్రజా జ్యోతి జిల్లా రిపోర్టర్ రాణా ప్రతాప్)** రాయచోటి పట్టణం శివాలయం చెక్ పోస్ట్ నందు వెలిసిన శ్రీ ఉమామహేశ్వర స్వామి ఆలయం నందు దసరా నవరాత్రులు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి.దసరా నవరాత్రుల్లో భాగంగా అమ్మవారు ఐదవ రోజు శ్రీ గాయత్రీ దేవి రూపంలో దర్శనమిస్తున్నారు.ఈ ఆలాంకరంలో అమ్మవారు శంఖం, చక్రం, గద, అంకుశం ధరించి ఉంటుంది. ఆదిశంకరాచార్యుల వారు ఆరాధించిన గాయత్రీ దేవిని భక్తి శ్రద్ధలతో ఆరాధిస్తే ఉపాసనాబుద్ధి తేజోవంతం అవుతుందని పండితులు చెబుతారు.అలాగే దసరా పండుగ వేళ అమ్మవారిని ఈ రూపంలో పూజిస్తే సకల ఉపద్రవాలు పటాపంచలవుతాయని భక్తుల నమ్మకం.అమ్మవారి ఈ అలంకారం జ్ఞానం, ప్రజ్ఞ, సృష్టి శక్తులకు ప్రతీకగా భావిస్తారు. ఈ గాయత్రీ దేవి పంచ ముఖాలతో, పది కళ్లతో, భూమి, ఆకాశం, సృష్టిని సూచించే రంగుల కిరీటంతో.. ముక్తా, హేమ, నీల, విద్రుమ, ధవళ వర్ణాలతో అందంగా ప్రకాశిస్తూ భక్తులకు దర్శనమిస్తుంది. ముఖ్యంగా ఈ అమ్మవారి ఈ రూపం జ్ఞానాన్ని ప్రసాదించే శక్తిని సూచిస్తుందని అర్చకులు నటరాజ స్వామి పేర్కొన్నారు.అమ్మవారిని దర్శించుకున్న భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు ప్రతిభా జూనియర్ కళాశాల కరస్పాండెంట్,ఆలయ పర్యవేక్షకులు ఆరామాటి శివగంగి రెడ్డి.

## ఈస్ట్ బాపట్ల గ్రామంలో స్వస్థ్ నారీ స్వశక్త్ పరివార్ వైద్య శిబిరం

**పాల్గొన్న ఎంపీడీవో రామకృష్ణ**



**బాపట్ల సెప్టెంబర్ 26 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** ఈస్ట్ బాపట్ల గ్రామ పంచాయతీ పరిధిలోని నందిరాజు తోటలో స్వస్థ్ నారీ స్వశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా వైద్య శిబిరం శుక్రవారం నిర్వహించారు. అప్పికట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ షేక్ ఉస్మాన్ గని ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ శిబిరంలో మహిళలు, గ్రామస్తులు వైద్య పరీక్షలు చేయించుకున్నారు.ఈ సందర్భంగా బాపట్ల ఎంపిడిఓ జి. రామకృష్ణ శిబిరాన్ని సందర్శించారు. స్థానికంగా పారిశుద్ధ్య కార్యక్రమాల్లో ముందుండే క్లాప్ మిత్రులకు వైద్య సిబ్బంది చేసిన ఆరోగ్య పరీక్షలను ఆయన పరిశీలించారు. శుభ్రతా కార్యక్రమాల్లో పనిచేసే క్లాప్ మిత్రులు ఆరోగ్యంగా ఉండడం చాలా ముఖ్యం అని, ఈ తరహా వైద్య శిబిరాలు వారికీ పెద్ద సహకారం అవుతాయని ఎంపిడిఓ పేర్కొన్నారు.పారిశుద్ధ్యం, వ్యక్తిగత ఆరోగ్యంపై గ్రామస్తులు మరింత జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన సూచించారు. ప్రభుత్వ పథకాలు, వైద్య సేవలను అందరికి చేరవేయడమే ఈ శిబిరాల ఉద్దేశమని చెప్పారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి పల్నాటి శ్రీరాములు, వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది, గ్రామ సచివాలయం ఉద్యోగులు పాల్గొన్నారు. స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో శిబిరానికి హాజరై పరీక్షలు చేయించుకోవడంతో కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.

## స్వస్త్ నారీ సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమం



**బద్వేల్ సెప్టెంబర్ 26 (ప్రజా జ్యోతి న్యూస్)** బద్వేల్ మున్సిపాలిటీ పరిధిలోని పట్టణ ఆరోగ్య కేంద్రం కోటవీధి బాలికల ఉన్నత పాఠశాల నందు స్వస్తి నారి స శక్తిపరివార్ అభయాన్ ప్రోగ్రాము నిర్వహించారు ఈ కార్యక్రమమును స్థానిక మున్సిపల్ కమిషనర్ నరసింహ రెడ్డి పర్యవేక్షించారు ఈ కార్యక్రమంలో మాతా శిశు సంరక్షణ, క్యాన్సర్ స్క్రీనింగ్ మరియు అభ ఐడియాలు పోషకాహారం స్టాలు జాతీయ కీటక జనని వ్యాధి ప్రోగ్రామ్, జాతీయ కార్యక్రమంలో సంబంధించినటువంటి టీవీ ముక్తభారత్ మొదలగు స్టాల్స్ నేర్పరిచి ప్రజలకు అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో నిపుణులైన డాక్టర్లు గర్భిణీ స్త్రీల నిపుణులు, చిన్నపిల్లలు, దంత సంరక్షణ వ్యాధి నిపుణులు మరియు మొదలగు వారితో వైద్య సేవలు అందించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ జె.వినయ్ కుమార్, డాక్టర్ సౌమ్య, డాక్టర్ వెంకట సుమన్, శివలత స్త్రీ వ్యాధి నిపుణులు, మరియు దంత వైద్య నిపుణులు బద్వేల్ సబ్ యూనిట్ ఆఫీసర్, నరసింహారెడ్డి, సుబ్బరాయుడు డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ బి. వెంగయ్య 104 ఏరియా కోఆర్డినేటర్ హరి మరియు వారి సిబ్బంది హెల్త్ అసిస్టెంట్ శ్రీరాములయ్య, వెంకటసుబ్బయ్య ఏఎన్ఎంస్ ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# 8వ విడత "మొబైల్ రికవరీ మేళా"

**610 మొబైల్ ఫోన్లు, ల్యాప్‌టాప్, ట్యాబ్ తిరిగి బాధితుల చెంతకు**

**వివరాలు వెల్లడించిన జిల్లా ఎస్పీ శ్రీ ధీరజ్ కునుబిల్లి ఐపీఎస్**

అన్నమయ్య జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయం శుక్రవారం జనంతో రద్దీగా కనిపించింది. కారణం తమ కోల్పోయిన మొబైల్ ఫోన్ల కోసం ఎదురుచూస్తున్న బాధితులకు ఆశాజ్యోతి నింపిన 8వ విడత మొబైల్ ఫోన్ రికవరీ మేళా.మొబైల్ ఫోన్ కోల్పోతే ఆ క్షణం మనసు కలత చెందుతుంది. "తిరిగి దొరకదేమో" అన్న నిరాశ వెంటాడుతుంది. కానీ అన్నమయ్య జిల్లాలో మాత్రం పోలీసులు ఆ నిరాశను ఆశగా మార్చుతున్నారు






**రాయచోటి సెప్టెంబర్ 26 (ప్రజా జ్యోతి జిల్లా రిపోర్టర్ రాణా ప్రతాప్)** అన్నమయ్య జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో జిల్లా ఎస్పీ శ్రీ ధీరజ్ కునుబిల్లి ఐపీఎస్ గారి ఆధ్వర్యంలో 8వ విడత "మొబైల్ రికవరీ మేళా" ఘనంగా జరిగింది.జూలై సెప్టెంబర్ 2025 మధ్యకాలంలో పోయిన 610 మొబైల్ ఫోన్లు, ఒక ల్యాప్‌టాప్, ఒక ట్యాబ్ ను సైబర్ క్రైమ్ సోషల్ మీడియా, టెక్నికల్ అనాలసిస్ వింగ్, మొబైల్ రికవరీ ప్రత్యేక బృందం సిబ్బంది రికవరీ చేశారు. వాటిని ఈ రోజు బాధితులకు అందించారు. రికవరీ చేసిన వస్తువుల విలువ సుమారు ?1.50 కోట్లు.ఇప్పటి వరకు రికవరీ చేసిన వివరాలు8 విడతలలో మొత్తం: 2237 మొబైల్ ఫోన్లుఅంచనా విలువ: ?4.66 కోట్లు.. పోయిన మొబైల్ ఫోన్లను బాధితులకు తిరిగి అందజేసి పోలీస్ విశ్వాసాన్ని మరింత బలపరిచిన అన్నమయ్య జిల్లా పోలీసులు. ఎక్కువగా మొబైల్ ఫోన్లు పోయిన ప్రాంతాలు రాయచోటి 119 (83 రికవరీ) మదనపల్లి 116 (77 రికవరీ) పుల్లంపేట 92 (52 రికవరీ) కోడూరు 67 (53 రికవరీ) జిల్లాలు, రాష్ట్రాల వారీగా రికవరీ జిల్లాలుజి కడప, తిరుపతి, అనంతపురం, చిత్తూరు, కర్నూలు, విజయవాడ, గుంటూరు రాష్ట్రాలు: తమిళనాడు, కర్ణాటక, తెలంగాణ, మహారాష్ట్ర, బీహార్, కేరళ, ఉత్తరప్రదేశ్ రికవరీ అయిన డివైజ్ మోడల్స్ (149), (141), (158), (34), (20), (94), (1), (13), (1), (1) మొబైల్ ఫోన్ల రికవరీలో కృషి చేసిన, రిజర్వ్ ఇన్స్పెక్టర్ టి.జాన్ జోసెఫ్, సీఐ ఎస్ మహమ్మద్ ఆలీ, టెక్నికల్ అనాలసిస్ మరియూ సైబర్ క్రైమ్ సోషల్ మీడియా సిబ్బందిని, మొబైల్ ఫోన్లు రికవరీ చేసిన బృందాన్ని ఎస్పీ గారు ప్రత్యేకంగా అభినందించి ప్రశంసా పత్రాలు అందజేసి ప్రోత్సహించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ శ్రీ ధీరజ్ కునుబిల్లి ఐపీఎస్ గారు మాట్లాడుతూ.. ప్రజలు తమ ఫోన్లు పోయిన వెంటనే 8688830012 లేదా వెబ్‌సైట్ ద్వారా సులభంగా ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు. ఇప్పుడు అందజేస్తున్న మొబైల్ ఫోన్ల లో కొంతమంది ఫోన్ల డేటా కూడా సురక్షితంగా అందజేస్తున్నాం అన్నారు. "ప్రజల సహకారంతోనే ఇలాంటి విజయాలు సాధ్యం అవుతాయి. ఫోన్ పోయినా, పోలీసులపై నమ్మకంతో వెంటనే ఫిర్యాదు చేయండి."అపరిచితుల దగ్గర నుండి మొబైల్ ఫోన్లు కొనవద్దని. బిల్లు, మొబైల్ బాక్స్, గుర్తింపు పత్రాలు ఉన్నప్పుడే కొనుగోలు చేయాలని. లేనిపక్షంలో నష్టం చట్టపరమైన ఇబ్బందులు తలెత్తవచ్చున్నారు. మొబైల్ పోగొట్టుకున్న వెంటనే సిమ్ బ్లాక్, పాస్వర్డ్ బ్యాంకింగ్ యాప్ డిసేబుల్, వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని ప్రజలకు సూచించారు. ఫిర్యాదు చేయడానికి ఎటువంటి రుసుము చెల్లించనవసరం లేదని. తక్షణమే ఫిర్యాదు చేయడం ద్వారా రికవరీ అవకాశాలు మరింత పెరుగుతాయని ప్రజలు ఈ విషయాన్ని గమనించాలని పేర్కొన్నారు. మీరు సైబర్ నేరానికి గురైనట్లయితే, తక్షణమే ఈ క్రింది చర్యలు తీసుకోండి: – జిల్లా ఎస్పీ నేషనల్ సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ నంబర్ అయిన 1930 కు లేదా సైబర్ క్రైమ్ పోర్టల్ లో వెంటనే ఫిర్యాదు చేయండి. ఎంత త్వరగా ఫిర్యాదు చేస్తే, మీ డబ్బును తిరిగి పొందడానికి అంత ఎక్కువ అవకాశం ఉంటుంది. లేదా సమీపంలోని పోలీస్ స్టేషన్ లేదా సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్‌ను సంప్రదించి, జరిగిన మోసం గురించి వివరంగా చెప్పండి. సైబర్ నేరాల నుండి మిమ్మల్ని మీరు కాపాడుకోవడానికి అవగాహన ఒక్కటే అతి పెద్ద ఆయుధం. మనందరి సహకారంతో సైబర్ నేరాలను అరికట్టడానికి కృషి చేద్దాం అని పిలుపునిచ్చారు. బాధితుల ప్రశంసలు ఆనంద భాష్పాలు తాము కోల్పోయిన ఫోన్లు తిరిగి పొందిన బాధితులు ఆనందంతో మురిసిపోయారు. ఎస్పీ గారికి, పోలీసులకు, సేవా భావాన్ని ప్రశంసిస్తూ కృతజ్ఞతలు తెలిపారు. మొబైల్ ఫోన్లు పోగొట్టుకున్న బాధితుల ఆనంద భాష్పాలు "మొబైల్ పోయిందని ఆశలు వదిలేసుకున్నాం కానీ ఈరోజు తిరిగి మా చేతిలోకి రావడంతో మళ్లీ పండుగలా అనిపిస్తోంది" అని ఒక బాధితుడు కళ్లలో ఆనంద భాష్పాలు రాల్చాడు.ఒక వృద్ధుడు మాట్లాడుతూ "నాకు బంధువులు ఇచ్చిన మొబైల్ పోయింది.దానిలో మా కుటుంబ ఫోటోలు ఉన్నాయి. అది తిరిగి దొరకదనుకున్నాను. ఈరోజు పోలీసుల వల్ల దొరికింది. చాలా ఆనందంగా ఉంది" అని కృతజ్ఞతలు చెప్పారు.

## మహోన్నత వ్యక్తి పండిత్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ



**గుంతకల్లు సెప్టెంబర్ 26 (ప్రజా జ్యోతి):** సమాజంలో చిట్ట చివరి వ్యక్తి కూడా స్వాతంత్ర ఫలాలు అందాలని, అందుకోసం నిరంతరం పరితపించిన మహోన్నత వ్యక్తి దీన్ దయాళ్ ఉపాధ్యాయ అని బిజెపి స్టేట్ కౌన్సిల్ మెంబర్ గుర్రం సూర్యనారాయణ అన్నారు. పండిత్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ 109వ జయంతిని పురస్కరించుకొని గుంతకల్లు మండలంలోని దోనముక్కల గ్రామంలో మెరప్పల్లి. జయరాం ఆధ్వర్యంలో నిర్వహించిన పండిత్ దీన్ దయాళ్ జయంతి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గుర్రం సూర్యనారాయణ హాజరయ్యారు. ఈ సందర్భంగా దీన్ దయాళ్ ఉపాధ్యాయ కు ఘనంగా నివాళులర్పించారు. అంత్యోదయ చిట్టచివరి వ్యక్తి వరకు అన్ని వర్గాలకు అందేలా పోరాడాలని కోరిన వారు పండిత్ దీన దయాళ్ ఉపాధ్యాయ అని ఆయన అడుగుజాడల్లో నడుస్తూ అంత్యోదయ సిద్ధాంతాన్ని ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తుంద న్నారు. ప్రతి ఒక్క కార్యకర్త వారిని ఆదర్శంగా తీసుకొని పార్టీ అభివృద్ధికి పాటుపడా లని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ ప్రధాన కార్యదర్శి దాసరి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు నష్టపరిహారం అందించాలని మంత్రికివినతి పత్రం సమర్పించిన ఎమ్మెల్యే ముప్పిడి



**తాళ్లపూడి, సెప్టెంబర్26, ప్రజాజ్యోతి న్యూస్** కొవ్వూరు నియోజక వర్గం పెద్దేవం గ్రామంలో థైలేరియాసిస్ వ్యాధి కారణంగా గేదెలు వరుసగా మృతి చెందుతున్న విషయం విధితమే. నష్టపోయిన రైతులను ఆదుకోవాల నే ఉద్దేశంతో వ్యవసాయ మరియు పశుసంవర్ధక శాఖ మంత్రి అచ్చెన్నా యుడుని కలిసి చనిపోయిన గేదెల రైతులకు నష్ట పరిహారం అందించా లని శుక్రవారం వినతి పత్రం అందజే సిన కొవ్వూరు నియోజకవర్గ ఎమ్మె ల్యే ముప్పిడి. వెంకటేశ్వరరావు పా డి మీద ఆధారపడి చిన్న సన్న కారు రైతులు చాలామంది ఉన్నారని, లక్షల రూపాయల విలువైన పశువు లు కళ్ల ముందే విగత జీవులుగా మారిపోతుండటంతో రైతులు తీవ్ర ఆవే దనకు గురవుతున్నారని ముప్పిడి తెలియజేశారు. సమస్య పై తక్షణ చర్యలు తీసుకుని పేద రైతులను ఆదుకుని, మృతి చెందిన పాడి పశువులకు నష్టపరి హారం అందించాలని మంత్రిని కోరారు. అదే విధంగా పాడి గేదెలకు, ఇతర పశువులకు సంబంధించి ప్రతి ఒక్క రైతు ఇన్సూరెన్స్ తప్పనిసరిగా చేయించుకోవాలని తెలిపామన్నా రు. ఎమ్మెల్యే వెంట టిడిపి యువ నేత అల్లూరి.విక్రమాదిత్య ఉన్నారు

# ఇచ్చిన మాట నిలబెట్టుకున్న ఏకైక సీఎం వైఎస్ జగన్

**రాష్ట్ర విద్యార్థి విభాగం ప్రధాన కార్యదర్శి దేవసాని ఆదిత్య రెడ్డి**

**బద్వేల్ సెప్టెంబర్ 26 (ప్రజా జ్యోతి న్యూస్)** ఎవరైనా సరే తమ నియోజకవర్గంలోని సమస్యలను అసెంబ్లీలో ప్రస్తావించి వాటి పరిష్కారానికి కృషి చేస్తారు. కానీ హిందూపురం ఎమ్మెల్యే బాలకృష్ణ మాత్రం ఈ ప్రాంత సమస్యలను విస్మరించి కేవలం మా నాయకుడు వైఎస్ జగన్ గారిని దూషించడమే పనిగా పెట్టుకున్నారని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బద్వేలు నియోజకవర్గం యువ నాయకుడు మరియు రాష్ట్ర విద్యార్థి విభాగం ప్రధాన కార్యదర్శి దేవసాని ఆదిత్య రెడ్డి మండిపడ్డారు. ఆయన పత్రికా ప్రకటనలో మాట్లాడుతూ బాలకృష్ణకు పిచ్చి ముదిరిందని అందుకే అసెంబ్లీలో జగన్ గారిని అసభ్యంగా దూషిస్తూ పిచ్చిచేష్టలు చేస్తున్నారన్నారు. సైకో అంటూ పదేపదే అంటున్న ఆయన సైకోఇజం గురించి రాష్ట్రంలో ఎవరినడిగినా చెబుతారన్నారు. తన ఇంట్లో జరిగిన కాల్పుల కేసు నుంచి బయటపడటానికి తనకే మతిస్థిమితం లేదని సర్టిఫికేట్ తెచ్చుకున్న విషయం అందరికీ తెలుసన్నారు ఆనాడు ఆ సైకోఇజం వల్లే కాల్పులు జరిగాయా లేదా అని ఆయన సమాధానం చెప్పాలని ప్రశ్నించారు. ప్రజలకు ఇచ్చిన మాట నిలబెట్టుకున్న ఏకైక సీఎం వైఎస్ జగన్ గారేనని ఆయనను మీరు ఎంత దూషించినా చిరునవ్వుతోనే సమాధానం చెబుతారన్నారు. రాష్ట్రమంతా గుండెల్లో పెట్టుకుని చూసుకునే నాయకుడిని చులకనగా మాట్లాడితే ప్రజలే బుద్ధి చెబుతారన్నారు. హిందూపురంలో అనేక సమస్యలతో ప్రజలు సతమతం అవుతున్నారన్నారు. సంక్షేమ పథకాలు అందక ఇబ్బందులు పడుతున్నారన్నా రు కానీ అసెంబ్లీలో వాటి గురించి మాట్లాడకుండా మైక్ దొరక్కానే జగన్ గారిని దూషించడానికే బాలకృష్ణ సమయాన్ని వెచ్చించారన్నారు ఆయన పిచ్చి వాగుడు చూసి జనమే చీదరించుకుంటారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బాలకృష్ణకు మతిస్థిమితం లేదని తానే డాక్టర్ల వద్ద నుంచి సర్టిఫికేట్ తెచ్చుకున్న వ్యక్తి. అలాంటి వారు అసెంబ్లీలో జగన్ గారిపై తప్పుడు ఆరోపణలు చేయడం దారుణమని అంతేకాకుండా చిరంజీవి గారిని కూడా అవమానించడం అత్యంత తప్పని నిజానికి జగన్ గారు ఎప్పుడూ నటులను అవమానించ లేదన్నారు. చిరంజీవి గారు కలిసేందుకు వచ్చినప్పుడు సాదరంగా ఆహ్వానించి భోజనం చేశారు. వాస్తవాలను వక్రీకరించి బాలకృష్ణ మాట్లాడడం ప్రజలు తేలిగ్గా చూడరన్నారు. దగ్గరికి వచ్చిన అభిమానులను కొట్టడం, ఫోన్లో తిట్టడం లాంటి సంస్కృతి బాలకృష్ణదేనని




అందరికీ తెలుసని ఆయన పిచ్చి ఇప్పుడు పీక్స్‌కు చేరిందని ఇకనైనా నోటిని అదుపులో ఉంచుకోవాలని లేని పక్షంలో జరిగే తీవ్ర పరిణామాలకు ఆయనే బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు.

## ఉపాధి హామీ సిబ్బందితో సమీక్షా సమావేశం



**పొందూరు , ప్రజాజ్యోతి న్యూస్:** ఇటీవల మండల నూతన ఎంపిడిఓ గా విధులు చేపట్టిన ఎస్ వాసుదేవ రావు జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం సిబ్బందితో , ఎన్.ఆర్.జి.ఈ.ఎస్ ఏ.పి.ఓ పైల శ్రీనివాస రావు , ఆర్.ఎం.బి జె.ఈ పీ.టి రాజు లతో పొందూరు మండల కేంద్రంలో తన ఛాంబర్ వద్ద సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలో జరుగుతున్న ఎన్.ఆర్.జి.ఈ.ఎస్ పనులు గురించి ఆరా తీశారు. పెండింగ్ లో ఉన్న పనులను త్వరగతిన చేపట్టి సకాలంలో పూర్తి చేయాలని ఆదేశాలను జారీ చేశారు. ఫీల్డ్ అసిస్టెంట్లు వేతనదారులకు రావాల్సిన బకాయిల పట్ల శ్రద్ధ వహించాలన్నారు. అదేవిధంగా పెండింగ్ లో ఉన్న బిల్లులు వివరాలను అడిగి తెలుసుకున్నారు.

# ప్రజల భవిష్యత్తుకు భరోసా అటల్ పెన్షన్ యోజనపై అవగాహన సదస్సు.





**అటల్ పెన్షన్ యోజన ఒక అద్భుతమైన పథకం. అందరూ సద్వినియోగం చేసుకోవాలి.**

**ఇండియన్ బ్యాంక్ మేనేజర్ దుర్గారావు.**

**పోదూరు,సెప్టెంబర్ 26,ప్రజాజ్యోతి న్యూస్ (రిపోర్టర్ కేకే ఆర్ వెంకట్ ).** అటల్ పెన్షన్ యోజన ఒక అద్భుతమైన పథకం అని అందరూ సద్వినియోగం చేసుకోవాలని ఇండియన్ బ్యాంక్ మేనేజర్ బొంతు దుర్గారావు అన్నారు. పశ్చిమగోదావరి జిల్లా పోడూరు మండలం పోడూరు విశ్వ భారతి ఇంగ్లీష్ మీడియం స్కూల్ నందు సదస్సు అటల్ పెన్షన్ యోజన పథకం పై శుక్రవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతూ నేటి రోజుల్లో ప్రతి ఒక్కరూ తమ వృద్ధాప్యంలో ఆర్థిక భద్రత కోసం ఎదురుచూస్తుంటారని కూలీలు, చిన్న ఉద్యోగులు, స్వయం ఉపాధి చేసుకునే వారు, భవిష్యత్తులో స్థిరమైన ఆదాయం ఎలా వస్తుందా అని ఆందోళన చెందుతుంటారని ఇలాంటి వారి కోసం కేంద్ర ప్రభుత్వం 2015లో ప్రవేశపెట్టిన అటల్ పెన్షన్ యోజన ఒక అద్భుతమైన పథకం అని ఇండియన్ బ్యాంక్ పోదూరు బ్రాంచ్ ఆధ్వర్యంలో జరిగిన అవగాహన సమావేశంలో ఆయన వివరించారు వివరించారు. పోదూరు గ్రామంలోని విశ్వభారతి ఇంగ్లీష్ మీడియం స్కూల్ లో నిర్వహించిన ఈ అవగాహన సదస్సులో పోదూరు మరియు సిద్ధాంతం స్కూల్ ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు. ఇండియన్ బ్యాంక్ పోదూరు శాఖ ఫీల్డ్ ఆఫీసర్ కరజాల తులసి ఈ పథకం యొక్క ఉద్దేశ్యం, అర్హతలు, భవిష్యత్తులో లభించే లాభాలను సులభంగా అర్థమయ్యే రీతిలో వివరించారు.18 నుండి 40 సంవత్సరాల వయస్సు గల ప్రతి ఒక్కరూ ఈ పథకంలో చేరవచ్చునని చేరిన తర్వాత లబ్ధిదారు చెల్లించే ప్రీమియం ఆధారంగా, వారికి నెలవారీగా రూ.1,000 నుండి రూ.5,000 వరకు పెన్షన్ 60 సంవత్సరాలు పూర్తి అయిన తర్వాత ప్రారంభమవుతుందన్నారు .అటల్ పెన్షన్ యోజన కేవలం లబ్ధిదారులకే కాకుండా వారి కుటుంబానికి కూడా భరోసా కల్పిస్తుంది. లబ్ధిదారు మరణించిన సందర్భంలో కుటుంబ సభ్యులకు గరిష్టంగా రూ.8.75 లక్షల వరకు మూల ధనం ఆర్థిక సాయం గా లభిస్తుందని తెలిపారు. ఇది సాధారణ ప్రజల కోసం ఒక గొప్ప ఆర్థిక భద్రత అని ఆయన పేర్కొన్నారు. ఈ పథకం సాధారణ ప్రజలకు నిజమైన వరం అని భవిష్యత్తులో పింఛన్ పొందడానికి ఎలాంటి భరోసా లేని వారు తప్పకుండా ఇందులో చేరాలన్నారు . ప్రభుత్వం అందిస్తున్న ఈ సదవకాశాన్ని ప్రతి ఒక్కరూ ఉపయోగించుకోవాలని ఆయన కోరారు.సదస్సులో పాల్గొన్న స్కూల్ సిబ్బంది ఈ పథకం గురించి తెలుసుకున్న తర్వాత సంతృప్తి వ్యక్తం చేస్తూ దరఖాస్తు చేసుకోవడానికి ముందుకొచ్చారన్నారు. స్కూల్ ప్రిన్సిపల్ నేలపాటి జెనిష మాట్లాడుతూ తమ సిబ్బందికి ఆర్థిక అక్షరాస్యత మరియు కేంద్ర ప్రభుత్వ సామాజిక భద్రతా పథకాలపై అవగాహన కల్పించినందుకు బ్యాంకు మేనేజర్ ను మరియు సిబ్బంది కి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్కూల్ డైరెక్టర్ రిమ్మలపాటి దుర్గా ప్రసాద్, స్కూల్ ఉపాధ్యాయ సిబ్బంది, జగన్నాధపురం బీసీ దొంగ పాండురంగ , మీసాల పుల్లారావు మరియు తదితరులు పాల్గొన్నారు.

## డిజిటల్ అరెస్ట్ పేరుతో కోటి రూపాయల మోసం వారంలోనే ముద్దాయిల అరెస్టు

**సైబర్ నేర ఛేదనలో బాపట్ల జిల్లా పోలీసుల సత్తా**




చీరాల పట్టణానికి చెందిన ఒక విశ్రాంత వైద్యుడి వద్ద "డిజిటల్ అరెస్ట్ పేరుతో ఒక కోటి పది లక్షల రూపాయలను దోచుకున్న సైబర్ నేరస్థులను బాపట్ల జిల్లా పోలీసులు కేవలం వారం రోజుల్లోనే అరెస్టు చేసి సంచలనం సృష్టించారు.జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్ ఐపీఎస్ తక్షణమే స్పందించి ప్రత్యేక బృందాలను రంగంలోకి దింపగా, ముద్దాయిల బ్యాంకు ఖాతాలోని రూ.55 లక్షల పెండింగ్ లావాదేవీలను గుర్తించారు. వీరివద్ద నుండి .2.5 లక్షల నగదు, రెండు మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. కర్ణాటకకు చెందిన ఇద్దరు ముద్దాయిల అరెస్టు జరిగింది.బ్యాంకు లావాదేవీ విశ్లేషణ, కాల్ డీటెయిల్ రికార్డులు, టవర్ డంప్ డేటా, వీడియో ఫుటేజ్, ఓసింట్ ప్రొఫైలింగ్ ఆధారంగా ముద్దాయిలను గుర్తించి పట్టుకోవడంలో పోలీసులు విజయం సాధించారు. ఈ ఆపరేషన్‌లో ఐటి కోర్ బృందం, చీరాల పట్టణ పోలీసు సిబ్బంది కీలక పాత్ర పోషించారు.ఎన్సిఆర్బి పోర్టల్ పరిశీలనలో ఈ ఇద్దరు నిందితులు ఇప్పటివరకు ఎనిమిది రాష్ట్రాల్లో దాదాపు.14 కోట్ల రూపాయల సైబర్ మోసాలకు పాల్పడ్డట్లు తేలింది. ఈ కేసు ఛేదనతో దేశవ్యాప్తంగా సైబర్ నేరాలపై కఠిన చర్యలు తీసుకునే మార్గం సుగమమవుతుందని ఎస్పీ అన్నారు.జనాలను ఉద్దేశించి జిల్లా ఎస్పీ డిజిటల్ అరెస్ట్ అన్నది చట్టంలో ఎక్కడా లేదని అపరిచితుల మాటలకు మోసపోవద్దు. ఎవరికైనా సైబర్ మోసం జరిగితే వెంటనే 1930 కు కాల్ చేయండి. మీకు సహాయం చేసేందుకు బాపట్ల జిల్లా సైబర్ బృందం ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంది అని సూచించారు.కేసు చేదనలో విశేష కృషి చేసిన అధికారులను, సిబ్బందిని జిల్లా ఎస్పీ అభినందించారు. రాబోయే రోజుల్లో ప్రజల్లో సైబర్ అవగాహన పెంపొందించేందుకు ప్రత్యేక ప్రచార కార్యక్రమాలు చేపడతామని కూడా ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో చీరాల డిఎస్పి మోయిన్,బాపట్ల ఐటి కోర్ సిఐ నాయబ్ రసూల్, ఆర్.ఐ శ్రీకాంత్, చీరాల 1 టౌన్ సీఐ తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వ భూముల్లోని కొబ్బరి చెట్లు పేదలకు పంచాలి.

**పోదూరు, సెప్టెంబర్ 26,ప్రజాజ్యోతి న్యూస్(రిపోర్టర్ కేకే ఆర్ వెంకట్ ).** ప్రభుత్వ పోరంబోకు, మురుగు మరియు పంట కాల్వల గట్లు వెంబడి ఉన్న కొబ్బరి చెట్లు ఫల సాయం పేదలకు స్వాధీనం చేయాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బాతిరెడ్డి జార్జ్ అన్నారు. శుక్రవారం పెనుగొండ గ్రామపంచాయతీ వద్ద షేక్ పాదుషా అధ్యక్షతన జరిగిన మహాసభలో మాట్లాడుతూ వ్యవసాయ కార్మికులైన నిరుపేదలు 360 రోజులు పనులు లేక అనేక ఇబ్బందులు పడుతున్నారని, వారి జీవనోపాధి కోసం ప్రభుత్వ భూముల్లో ఉన్న కొబ్బరి చెట్లను వారికి స్వాధీనం చేయడానికి కృషి చేయాలని డిమాండ్ చేశారు. కొంతమంది గ్రామ పెద్దల స్వాధీనంలో కొబ్బరి ఫల సాయాన్ని ఏళ్ల తరబడి అనుభవిస్తున్నారని చెప్పారు. అలాగే ప్రభుత్వ బంజరు భూములు, అసలు మినహా భూమి పేదలకు పంపిణీ చేయడం ద్వారా వారి ఆర్థిక స్థితిగతులు మెరుగుపడతాయని తెలిపారు. ఉపాధి పనుల్లో కార్మికులకు 200 రోజులు పనులు చెప్పాలని 600 రూపాయలు కూలి చెల్లించాలని డిమాండ్ చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఉపాది చట్టాన్ని నీరుగారుస్తూ పేదలకు పనులు చూపించడంలో నిర్లక్ష్యంగా ఉన్నాయన్నారు.



మహాసభలో మండల కార్యదర్శి షేక్ పాదుషా గత మూడు సంవత్సరాల కార్యక్రమాలు నివేదిక ప్రవేశపెట్టారు. సభ్యులు చర్చించిన అనంతరం నూతన కమిటీని ఎన్నుకున్నారు. మండల అధ్యక్షులుగా పూతినీడి పద్మ, ఉపాధ్యక్షులుగా మామిడి శెట్టి ఏడుకొండలు, కార్యదర్శిగా కుడుపూడి ప్రసాదు, సహాయ కార్యదర్శిగా షేక్ పాదుషా, కమిటీ సభ్యులుగా కె వి సత్యనారాయణ, కే నరసింహమూర్తి, కే నారాయణ ఏడుగురితో పెనుగొండ మండల కమిటీని సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నికయింది. కార్యక్రమంలో సిఐటియు నాయకులు ఎస్ వెంకటేశ్వరరావు, మహిళా సంఘం నాయకురాలు జక్కం శెట్టి వెంకటలక్ష్మి, మాదాసు నాగేశ్వరరావు, శీలం ఏసు తదితరులు పాల్గొన్నారు.

## అక్షరాంధ్ర కార్యక్రమం పై అవగాహన సదస్సు.







**పోదూరు, సెప్టెంబర్ 26,ప్రజాజ్యోతి న్యూస్(రిపోర్టర్ కేకే ఆర్ వెంకట్ ).** పశ్చిమగోదావరి జి పోదూరు మండలం, పోదూరు మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం మండల పరిషత్ అధ్యక్షులురాలు సబ్బితి సుమంగళి అధ్యక్షతన ఎన్ఆర్ఇజి ఎస్ సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో అక్షరాంధ్ర కార్యక్రమం పై అలాగే గ్రామాలలో ఏర్పాటు చేసినటువంటి అక్షరాంధ్ర కేంద్రాలు పై మరియు పుస్తకాల పంపిణీ కార్యక్రమం పై అదేవిధముగా అక్టోబర్ 2 వ తేదీ నుండి ప్రారంభమగు ఉల్లాస (అక్షరాంధ్ర) కార్యక్రమం పై ఎంపీపీ సబ్బితి సుమంగళి, ఎంపీడీఓ లు ఫీల్డ్ అసిస్టెంట్ లకు అవగాహన కల్పించారు.అనంతరం ఫీల్డ్ అసిస్టెంట్ లు మరియు వాలంటీర్లకు పుస్తకాలు పంపిణి చేశారు. ఈకార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి ఎం. శ్రీనివాసులు రెడ్డి, డిప్యూటీ ఎంపీడీఓ కె.ఎం వైభవతి,మండల అదనపు అధికారి కోట బాబూరావు, ఎంఈఓ , తెదేపా మండల అధ్యక్షులు రమేష్ రాజు , వాలంటరి టీచర్లు పాల్గొన్నారు.

## వాసవి మాత అమ్మవారిని దర్శించుకున్న మున్సిపల్ కమిషనర్ దంపతులు



**బద్వేల్ సెప్టెంబర్ 26 (ప్రజా జ్యోతి న్యూస్)** దసరా ఉత్సవాలలో భాగంగా శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారిని దర్శించుకున్న మున్సిపల్ కమిషనర్ వాకమళ్ళ వెంకట నరసింహారెడ్డి వారి సతీమణి నీరజా కు ఆర్యవైశ్య వర్తక సంఘం అధ్యక్షులు కొండపల్లి చిన్న సుబ్బారావు, సెక్రెటరీ ఉరిమి శ్రీనివాసులు తో పాటు పలువురు కమిటీ సభ్యులు అమ్మవారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించి శాలువాతో సత్కరించి అమ్మవారి తీర్థ ప్రసాదాలు అందజేశారు, అలాగే శ్రీ కోదండ రామస్వామి దేవాలయంలో స్వామివారిని దర్శించుకున్న కమిషనర్ వెంకట నరసింహారెడ్డి సతీమణి నిరజా కుటుంబ సభ్యులకు ఆలయ కమిటీ అధ్యక్షులు పేర్ల జనార్దన్ రావు, సెక్రెటరీ బచ్చు నాగేశ్వరరావు పలువురు కమిటీ సభ్యులు స్వామివారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందజేశారు, ఈ కార్యక్రమంలో పలువురు కమిటీ సభ్యులు పాల్గొన్నారు, అనంతరం మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి మాట్లాడుతూ బద్వేల్ ప్రాంత ప్రజలకు వాసవి మాత ఆశీస్సులతో అందరూ సుభిక్షంగా ఉండాలని పలువురికి దసరా శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఇసుక ర్యాంపుల వద్ద క్రమశిక్ష ణ పాటించాలి






### ఆర్డీవో రాణి సుస్మిత

**తాళ్లపూడి ,సెప్టెంబర్26, ప్రజాజ్యోతి న్యూస్** కొవ్వూరు రెవెన్యూ డివిజనల్ కార్యాలయంలో ఆర్డీవో రాణి సుస్మిత అధ్యక్షతన ఇసుక ర్యాంపుల నిర్వాహకులు, స్టాక్ పాయింట్ నిర్వాహకులు, బో ట్స్‌మెన్ అసోసియేషన్ సభ్య లతో, అనంతరం ఖరీఫ్ ధా న్యం సేకరణ పై సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆర్డీవో రాణి సుస్మిత మాట్లాడు తూ ఇసుక రవాణాలో క్రమశిక్ష ణ తప్పనిసరిగా పాటించాలని స్పష్టం చేశారు. ప్రతి ర్యాంప్ వద్ద లారీలకు టోకెన్‌లు ఇచ్చి క్యూ లైన్‌లో గరిష్ఠంగా 5 నుండి 10 వాహనాలకే అనుమతి ఇ వ్వాలని, మిగతా వాహనాల ను పార్కింగ్ ప్రదేశాల్లో నిలిపి ఉంచాలని సూచించారు.ప్రతి లారీకి తప్పనిసరిగా టార్పలిన్ కప్పి ఉండాలని, ఉల్లంఘించిన పక్షంలో లారీ యజమానులు, ర్యాంప్ నిర్వాహకులపై పెనాల్టీ లు విధించబడతాయని హెచ్చ రించారు. రోడ్లపై పడిన ఇసు కను ఎప్పటికప్పుడు శుభ్రం చేయడం ర్యాంప్ నిర్వాహకుల బాధ్యత అని తెలిపారు. ప్రతి ర్యాంప్ వద్ద ఫ్లెక్సీలు పెట్టి, అం దులో స్టాక్ వివరాలు స్పష్టంగా నమోదు చేయాలని ఆదేశించా రు. అదేవిధంగా సీసీకెమెరాలు నిరంతరం రీచార్జ్ చేయడం, మెయింటెనెన్స్ చేయించడం తప్పనిసరి అన్నారు. బల్క్ బుకింగ్‌కు సంబంధించిన వివరాలను క్రమం తప్పకుండా ఆర్డీవో కార్యాలయానికి పంపా లని తెలిపారు. అలాగే, లారీ డ్రైవర్ల చేత ర్యాంప్ దగ్గర ఉన్న స్కానర్‌లో ఫీడ్‌బ్యాక్ తప్పనిసరిగా నమోదు చేయిం చాలన్నారు.ఖరీఫ్ ధాన్యం సేక రణకు అన్ని ఏర్పాట్లు పూర్తి ఆర్డీవో రాణి సుస్మిత ఖరీఫ్ 2025–26 ధాన్యం సేకరణపై మాట్లాడుతూ, కొవ్వూరు డివిజన్ సుమారు 2.43 లక్షల మెట్రిక్ టన్నుల వరి సేకరణ లక్ష్యంగా నిర్ణయించబడిందని తెలిపారు. రైతు సేవా కేంద్రాల ను ఒకే సారి ప్రారంభించి ధా న్యం సేకరణ చేపడతామని, రైతులకు ప్రభుత్వం నిర్ణయించి న కనీస మద్దతు ధరల ప్రకారం చెల్లింపులు జరిగేలా అన్ని ఏర్పాట్లు చేయబడ్డాయని పేర్కొన్నారు ఈ సమావేశంలో జిల్లా మైన్స్ అధికారి డి. ఫణి భూషణ్ రెడ్డి, కొవ్వూరు సర్కి ల్ ఇన్స్పెక్టర్, కొవ్వూరు, నిడద వోలు, తాళ్లపూడి, పెరవలి తహసీల్దార్లు, ఎంపీడీఓలు, ఇఓఆర్డీలు, ఎస్.ఐలు, పౌర సరఫరాల అధికారులు, ఆర్ ఎస్ కే, ధాన్యం కొనుగోలు కేం ద్రాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## వైయస్సార్ సిపి రాష్ట్ర లీగల్ సెల్ ప్రెసిడెంట్ గా జల్లా సుదర్శన్ రెడ్డి



**అన్నమయ్య జిల్లా సెప్టెంబర్ 26 ప్రజా జ్యోతి జిల్లా రిపోర్టర్ రాణా ప్రతాప్** వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర లీగల్ సెల్ వర్కింగ్ ప్రెసిడెంట్ గా అన్నమయ్య జిల్లాకు చెందిన జల్లా సుదర్శన్ రెడ్డి పార్టీ కేంద్ర కార్యాలయం శుక్రవారం నియమించింది. పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ఈ నియామకాన్ని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఈ సందర్భంగా పలువురు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

# ప్రజలందరికీ కన్యకా పరమేశ్వరి ఆశీస్సులు అందాలి

**దసరా ఉత్సావాలు ప్రతి ఇంటికీ శుభాలు అందించాలి**

**రాయచోటి కన్యకా పరమేశ్వరి ఆలయంలో దసరా సందర్భంగా ప్రత్యేకపూజలు నిర్వహించిన మాజీ ఎంఎల్యేలు శ్రీకాంత్ రెడ్డి ,రమేష్ రెడ్డిలు**

**రాయచోటి సెప్టెంబర్ 26 ప్రజా జ్యోతి జిల్లా రిపోర్టర్ రాణా ప్రతాప్** దసరా ఉత్సవాలా సందర్భంగా రాయచోటి పట్టణంలోని గాంధీబజార్ లో కొలువైన కన్యకా పరమేశ్వరి ఆలయంలో శుక్రవారం రాత్రి వైఎస్ఆర్ సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి,మాజీ ఎంఎల్ఏ రమేష్ కుమార్ ర్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. బాలాత్రిపుర సుందరీ దేవీ అలంకారంలో దర్శనమిచ్చిన అమ్మవారిని వారు దర్శించుకున్నారు. ఆర్య వైశ్యులు శ్రీకాంత్ రెడ్డి,రమేష్ రెడ్డి లకు పూర్ణ కుంభ స్వాగతం పలికి వారి చేత పూజలు గావింపచేసారు. వేదపండితులు తీర్థ ప్రసాదాలు అందచేశారు. ఈసందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ.. వంద సంవత్సరాలకు పైబడి చరిత్ర కలిగిన రాయచోటి లోని వాసవీ కన్యకా పరమేశ్వరి దేవి ఆలయాన్ని అత్యంత సుందర శిల్ప కళానైపుణ్యంతో నిర్మింప చేసుకుని ప్రతి రోజూ వైభవోపేతంగా పూజలు, దసరా ఉత్సవాలను నిర్వహిస్తుండడం అభినందనీయమన్నారు. అమ్మవారి కృపతో ప్రజలందరూ చల్లంగా ఉండాలని ఆకాంక్షించారు. దసరా ఉత్సావాలు ప్రతి ఇంటికీ శుభాలు అందించాలని ఆకాంక్షించారు. నియోజక వర్గ ప్రజలకు శ్రీకాంత్ రెడ్డి దసరా శుభాకాంక్షలు తెలిపారు.రమేష్ కుమార్ రెడ్డి మాట్లాడుతూఆధ్యాత్మిక శోభ ఉట్టిపడేలా ఆలయాన్ని నిర్మించుకుని, ప్రొద్దుటూరు తరువాత దసరా ఉత్సవాలు రాయచోటిలోని కన్యకా పరమేశ్వరి ఆలయంలో జరుగుతుండడం ఆనంద దాయకంగా ఉందన్నారు. అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరికీ కలగాలని ఆయన ఆకాంక్షిస్తూ దసరా శుభాకాంక్షలు తెలిపారు. శ్రీకాంత్ రెడ్డి,రమేష్ రెడ్డి లను దుస్సాలువ తో సత్కరించిన ఆర్యవైశ్యులు దసరా పూజలకు విచ్చేసిన సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి, రమేష్ రెడ్డిలను ఘనంగా దుస్సాలువతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో మాజీ డిసిఎంఎస్ చైర్మన్ ఆవుల విష్ణువర్ధన్ రెడ్డి, మాజీ ఎంపీపీ పోలు సుబ్బారెడ్డి, ఆర్యవైశ్య సంఘ అధ్యక్షుడు పబ్బిశెట్టి సురేష్ కుమార్, కార్యదర్శి కె పి ఎల్ సత్యనారాయణ, మాజీమైనారిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి



కొలిమి హారూన్ బాష, జిల్లా అధ్యక్షుడు బేపారి మహమ్మద్ ఖాన్, వైఎస్ఆర్ సిపి జిల్లా ఉపాధ్యక్షుడు పల్లపు రమేష్, కౌన్సిలర్లు సాదక్ అలీ, సుగవాసి శ్యామ్, రియాజుర్ రెహమాన్,అన్నా సలీం,ఖలీల్,యువజన విభాగం పట్టణ అధ్యక్షుడు కొత్తపల్లె ఇంతియాజ్, కేతంరెడ్డి వాసుదేవ రెడ్డి, వాల్మీకి సంఘ అధ్యక్షుడు గువ్వల బుజ్జిబాబు, జబీఉల్లా, అశోక్,బేపారి అసద్, ఆర్యవైశ్య నాయకులు జోషి, పుష్పహాస్,రెడ్డిశంకర్, కృష్ణదేవరాయలు ఆంజనేయులు నాగేష్, నాగభూషణం, రాజేష్ సత్య రాజ్, రెడ్డప్ప, రామ మోహన్ అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశైలం మల్లన్న దేవస్థానం చైర్మన్ పోతుగుంట రమేష్ నాయుడును మర్యాదపూర్వకంగా కలిసిన రాయచోటి బిజెపి నాయకులు



**రాయచోటి సెప్టెంబర్ 26 (ప్రజా జ్యోతి జిల్లా రిపోర్టర్ రాణా ప్రతాప్)** రాయచోటి పట్టణ బిజెపి నేతలు శ్రీశైలం దేవస్థానం చైర్మన్ పోతుగుంట రమేష్ నాయుడును మర్యాద పూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు శివగంగ రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి డాక్టర్ పాలగిరి శ్రీనివాసరాజు, అసెంబ్లీ కన్వీనర్ నిర్మల్ కుమార్, రూరల్ మండల అధ్యక్షుడు వెంకటరామరాజు, సుండుపల్లి సీనియర్ నాయకులు వెంకటరాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ పోతుగుంట రమేష్ నాయుడు విద్యార్థి దశ నుంచే చురుకైన కార్యకర్తగా పార్టీ కార్యక్రమాల్లో పాల్గొని అంచెలంచెలుగా ఎదిగి, భారతీయ జనతా పార్టీలో ప్రత్యేక గుర్తింపు సంపాదించారని తెలిపారు. అష్టాదశ జ్యోతిర్లింగాలలో ఒకటైన నియమితులవడం పార్టీకి, కార్యకర్తలకు గౌరవకారణమని పేర్కొన్నారు. కష్టపడే కార్యకర్తలకు పార్టీ తగిన గౌరవం, గుర్తింపుని ఇస్తుందని అన్నారు.

## అసెంబ్లీలో బాలకృష్ణ చేసిన వ్యాఖ్యలపై మండిపడ్డ ముదునూరి మురళీకృష్ణంరాజు

**కాకినాడ జిల్లా సెప్టెంబర్ 26 ( ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్)** మాజీ ముఖ్యమంత్రి,వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైయస్ జగన్ వ్యక్తిత్వాన్ని హననం చేస్తూ అసెంబ్లీలో బాలకృష్ణ మాట్లాడిన తీరు అత్యంత దురదృష్టకరమని ప్రత్తిపాడు నియోజకవర్గ వైసీపీ నాయకుడు,ఎంఎంఆర్ చారిటబుల్ ట్రస్ట్ అధినేత, నరసాపురం పార్లమెంటు పరిశీలికుడు ముదునూరి మురళీకృష్ణంరాజు అన్నారు.ఈ సందర్భంగా ప్రత్తిపాడు మండలం ధర్మవరం గ్రామంలో ఆయన స్వగృహంలో మీడియాతో మాట్లాడుతూ ఆరోజు బాలకృష్ణ ఇంట్లో కాల్పులు జరిగినప్పుడు వైయస్ఆర్ రాజకీయంగా ఆలోచించి ఉంటే ఏం జరుగునో మర్చిపోయావా అంటూ మండిపడ్డారు.ఇటీవల అసెంబ్లీలో బాలకృష్ణ చేసిన మాజీ సీఎం జగన్మోహన్రెడ్డిని సైకో అనడంపై మురళీ కృష్ణంరాజు మీడియా సమావేశంలో తీవ్రంగా స్పందించారు.మీ ఇంటిలో జరిగిన కాల్పుల ఘటనలో బయటపడడానికి మెంటల్ సర్టిఫికెట్ తెచ్చుకున్న సంగతి జనం ఇంకా మర్చిపోలేదు సుమీ అంటూ బాలకృష్ణకు చురకలు అంటించారు.మాజీ సీఎం జగన్మోహన్రెడ్డి మమ్మల్ని ఆనాడు అమర్యాదగా చూడలేదంటూ చిరంజీవే స్వయంగా బహిరంగ లేఖ రాసారన్నారు.నిన్ను పిలిస్తే ఎన్నికల్లో చిరంజీవి లేఖలో పేర్కొన్నారు అచిరంజీవి లేఖలో పేర్కొన్నారని, మళ్లీ నువ్వు అదే విషయంపై అవ్వాకులు చవ్వాకులు మాట్లాడడం




తగదన్నారు.ఇచ్చిన హామీలు నెరవేర్చడానికి ప్రయత్నం చేయండే తప్ప పనికిమాలిన విషయాలపై దృష్టి పెట్టి ప్రజల్లో పలుచన కావద్దని హితవు పలికారు.ఈ సందర్భంగా నీకంటే పెద్ద సైకో లో లేరంటూ బాలకృష్ణ వ్యాఖ్యలకు కౌంటర్ ఇచ్చారు.

## బాలకృష్ణ జగన్‌పై చేసిన వ్యాఖ్యలకు వైసీపీ యువజన విభాగం తీవ్ర ఆగ్రహం



**బాపట్ల సెప్టెంబర్ 26 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** హిందూపురం ఎమ్మెల్యే బాలకృష్ణ అసెంబ్లీ సమావేశాల్లో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ఆర్ కాంగ్రెస్ అధినేత జగన్మోహన్ రెడ్డి పై చేసిన వ్యాఖ్యలను బాపట్ల జిల్లా యువజన విభాగ నేతలు తీవ్రంగా ఖండించారు. బాపట్ల జిల్లా యువజన విభాగ అధ్యక్షుడు కొక్కిలిగడ్డ చెంచయ్య పత్రికా సమావేశం మాట్లాడుతూ, అసెంబ్లీ సభ్యుడిగా ప్రజల సమస్యలపై చర్చించాలి కానీ, వ్యక్తిగత విమర్శలు చేయటం తగదని సూచించారు, జగన్ మోహన్ రెడ్డి ఒక నటుడు కాదని, ప్రజల గుండెల్లో ఉన్న నాయకుడు అని గుర్తు చేశారు. బాలకృష్ణ వ్యాఖ్యలతో అసభ్యమైన తీరును ప్రదర్శించడం, రాజ్యాంగ పరిరక్షణలో ముప్పు కలిగించే విధమని నిరూపించారు.ఈ కార్యక్రమంలో దొంతు రెడ్డి జై భరత్ రెడ్డి ఆట్ల ప్రసాద్ రెడ్డి కటికల యెహోషువ మల్లెల పవన్ కుమార్ నక్క వీరారెడ్డి, జె జోషి కాంత్, మౌలాలి రవిశంకర్ మురళి కృష్ణారెడ్డి రవితేజ సురేంద్ర తదితరులు పాల్గొన్నారు

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s Sai Krishna Publications, Owned by M/s Sai Krishna Publications Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at Plot No. 3, Flat No.13, Surya Saroj Apartments, HUDA Complex, Saroornagar Ranga Reddy District.(Hyd) - 500 035. Telangana. Editor : V. SRINIVAS REDDY, cell:9440231967 RNI No. APTEL/2010/36516. prajajyothiadilabad@gmail.com